# విశ్వంవాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY



DOWNLOAD APP

విశ్వంవాయిస్

DOWNLOAD

విశ్వంవాయిస్ మొబైల్ యాప్

ముఖ్య విశేషాలు:

* దేశంలోని 26 ప్రముఖ పట్టణాల వార్తా విశేషాలు
* జ్యోతిష్య సంబంధ వివరాలు మరియు షాపింగ్
* బ్రేకింగ్ న్యూస్ అలర్ట్
* వార్తలు, బిజినెస్, సినిమాలు, క్రీడలు, లైఫ్ స్టైల్,
* ఇ-మెయిల్ , ట్విట్టర్, ఫేస్ బుక్ ద్వారా షేర్ చేసుకునే సౌకర్యం

www.viswamvoice.com/download



SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT, CERCULATED AT IN WEST GODAVARI, VISAKHAPATNAM, SRIKAKULAM, VIJAYANAGARAM, VIJAYAWADA, HYDERABAD, BANGLORE, CHENNAI, DELHI, MUMBAI, TIRUPATHI, ANANTAPUR, GUNTUR, KADAPA, KHAMMAM, KARIMNAGAR, KURNOOL, NELLORE, NIZAMABAD, ONGOLE

సంపుటి : 07 | సంచిక : 211 | అమలాపురం | ఎడిటర్ : కె. సునీల్‌కుమార్ | గురువారం 21 మార్చి 2024 | పేజీలు : 12 | వెల: 2/-




# ఆపరేషన్ పిఠాపురం

## పవన్‌ను చావుదెబ్బ కొట్టేందుకు జగన్ పక్కా వ్యూహం

**పిఠాపురం, విశ్వం వాయిస్ న్యూస్ :**

ఏపీలో సార్వత్రిక ఎన్నికలు అప్పుడే మంటలు పుట్టిస్తున్నాయి. ఇప్పటికే ఆయా నియోజకవర్గాల్లో పోటీ చేసే అభ్యర్థులపై క్లారిటీ వచ్చేసింది. దీంతో నేతలు ఒకరిపై మరొకరు విమర్శలు చేసుకుంటూ సవాళ్లకు దిగుతున్నారు. ఒక వైపు టీడీపీ, జనసేన, బీజేపీ కూటమిగా ఏర్పడి వైసీపీపై యుద్ధాన్ని ప్రకటించి ఎన్నికల కదనరంగంలోకి దిగింది. ప్రభుత్వంపై పలువురు ముఖ్య నేతలు ప్రత్యక్షంగా, పరోక్షంగా మాటల దాడులకు దిగుతున్నారు. ఈ క్రమంలోనే సీఎం జగన్ పవన్ పోటీ చేస్తున్న పిఠాపురం నియోజకవర్గంపై స్పెషల్ ఫోకస్ పెట్టారు.

ఈ మేరకు ఇవాళ ఆయన ముద్రగడ పద్మనాభం, పిఠాపురం నియోజకవర్గ వైసీపీ అభ్యర్థి వంగా గీతతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా పలువురు నియోజకవర్గానికి చెందిన ముఖ్య నేతలు జగన్ సమక్షంలో పార్టీలో చేరారు. ఈ సమావేశంలో ఇక నుంచి ప్రతి క్షణం పిఠాపురం నియోజకవర్గంపై ఫోకస్ పెట్టాలని మంత్రులకు జగన్ సూచించినట్లుగా తెలుస్తోంది. మండలాల వారీగా నేతలకు బాధ్యతలు అప్పగించాలని వంగా గీత, ముద్రగడకు ఆయన సూచించారు. పకడ్బందీగా ప్రచారం నిర్వహించి ప్రతిపక్ష పార్టీకి ఎలాంటి స్కోప్ ఇవ్వకుండా విజయం సాధించేలా పక్కా ప్రణాళిక రూపొందించాలని వారికి జగన్ దిశానిర్దేశం చేశారు.






# జగన్ అందుకే చివరి అస్త్రాన్ని బయటికి తీశారు..

వివరాలు 2లో..

## ఎన్నికల నిబంధనలు ఉల్లంఘిస్తే ఎవరినీ

# వదిలిపెట్టే ప్రసక్తే లేదు : సీఈవో




**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్ :**

ఎన్నికల నిబంధనలు ఉల్లంఘిస్తే ఎంతటివారినైనా వదిలిపెట్టే ప్రసక్తే లేదని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి (సీఈవో) ముఖేశ్‌కుమార్ మీనా అన్నారు. ఇప్పటి వరకు 46 మంది వాలంటీర్లు, ఒప్పంద ఉద్యోగులను విధుల నుంచి తొలగించామన్నారు. వాలంటీర్లు ఎన్నికల విధుల్లో పాల్గొంటే తీవ్ర చర్యలు ఉంటాయని మరోమారు స్పష్టం చేశారు. ప్రధాని కార్యక్రమంలో భద్రతా లోపాలపై ఫిర్యాదు అందిందని, కేంద్రానికి పంపినట్టు చెప్పారు. భద్రతా లోపాల అంశం హోంశాఖ పరిధిలో ఉందన్నారు.

రాష్ట్రంలో 144 సెక్షన్ అమలవుతోందని, ఎలాంటి కార్యక్రమం అయినా అనుమతులు తీసుకోవాల్సిందేనని పేర్కొన్నారు. రాజకీయ పార్టీలు సువిధ యాప్ ద్వారా అనుమతులు తీసుకోవాలని తెలిపారు. ”ఇప్పటి వరకు 392 దరఖాస్తులు పరిష్కరించాం. వాలంటీర్లు, ఒప్పంద ఉద్యోగులపై ఎక్కువగా ఫిర్యాదులు వచ్చాయి. ప్రభుత్వ భవనాలపై నేతల ఫొటోలు, ప్రకటనలు తొలగించాలని ఆదేశించాం. ప్రభుత్వ ఉద్యోగులు ప్రజాప్రతినిధులతో కలిసి తిరగకూడదు. ఎప్పటికప్పుడు ఫ్లయింగ్ స్క్వాడ్ తనిఖీలు చేసి కేసులు నమోదు చేస్తుంది. సీ విజిల్ యాప్‌లో నమోదైన ఫిర్యాదులపై 100 నిమిషాల్లో చర్యలు తీసుకుంటున్నాం. సీ విజిల్ ద్వారా ఎవరైనా ఫొటో, వీడియో తీసి పంపవచ్చు. ఇప్పటి వరకు 1.99 లక్షల పోస్టర్లు, బ్యానర్లు, హోర్డింగ్‌లు తొలగించాం. 385 ఎఫ్ఐఆర్‌లు నమోదు చేశాం. 3 రోజుల్లో రూ.3.39 కోట్ల విలువైన

వివరాలు 2లో..

# మండుతున్న ఎండలు..

## ఈసారి ముందుగానే వేసవి సెలవులు!



**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్ :**

రాష్ట్రంలో ఎండలు తీవ్రమవుతున్నాయి.. స్కూల్ పిల్లలు ఎండ వేడిమి తగలకుండా ఉండేందుకు ప్రభుత్వం ఈ ఏడాది వేసవి సెలవులు కాస్త ముందుగానే ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. గతేడాది మాదిరిగానే ఈసారి కూడా ఎండలు ఎక్కువగానే ఉంటాయని వాతావరణ శాఖ హెచ్చరించింది. %దీంతో రాష్ట్రంలో ఏప్రిల్ 24 నుంచి పాఠశాలలకు వేసవి సెలవులు ప్రారంభం కానున్నట్టు తెలుస్తోంది. కానీ వేసవి సెలవులకు సంబంధించి విద్యాశాఖ నుంచి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. రాష్ట్రంలో మార్చి 18 నుంచి ఒంటి పాఠశాలలు ప్రారంభం కాగా.. ఉదయం 7.45 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు ఓదులు నిర్వహిస్తున్నారు.

# ఎన్నికల కోడ్ అమలు..

## మూడురోజుల్లో మూడు కోట్లకుపైగానే సీజ్

**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్ :**

ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన మూడు రోజుల్లోనే ఏపీ వ్యాప్తంగా నిర్వహించిన సోదాలు, తనిఖీల్లో రూ.3.39 కోట్ల నగదు, మద్యం సీజ్ చేసినట్టు ఏపీ ఎన్నికల ప్రధానాధికారి ముకేష్ కుమార్ మీనా తెలిపారు. 173 బృందాల ద్వారా సోదాలు నిర్వహిస్తున్నట్లు ముఖేష్ కుమార్ మీనా వెల్లడించారు. జనవరి ప్రారంభం నుంచి ఇప్పటి వరకు 176 కోట్ల విలువైన నగదు, నగలు, మద్యం స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. అందులో 78 కోట్ల నగదు, 41 కోట్ల విలువైన నగలు, 30 కోట్ల విలువైన మాదక ద్రవ్యాలు స్వాధీనం

వివరాలు 2లో..



## ఏప్రిల్ 15 నుంచి

# చేపల వేటపై నిషేధం..

### ఉత్తర్వులు జారీ




**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్ :**

ఏప్రిల్ 15 నుంచి జూన్ 15 వరకు చేపల వేటను నిలిపివేయనున్నారు. ఈ మేరకు కేంద్ర మత్స్యశాఖ నోటిఫికేషన్ విడుదల చేసింది. చేప పిల్లలు పెరిగే సమయం కాబట్టి ప్రతి సంవత్సరం ఏప్రిల్-జూన్ మధ్య 61 రోజులు చేపల వేట నిషేదిస్తారు. దీంతో ఏపీతో పాటు అన్ని కోస్తా రాష్ట్రాల్లో చేపల వేట నిషేదాన్ని అమలు చేయబోతున్నారు. మత్స్యశాఖ జెడి విజయకృష్ణ మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయాలని అన్నారు.

## ద్రోణి ఎఫెక్ట్.. ఉరుములు, మెరుపులతో

# ఏపీలో వర్షాలు..



**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్ :**


ఝార్ఖండ్ పరిసర ప్రాంతాలపై ఉపరితల ఆవర్తనం కొనసాగుతోంది. ఒడిస్సామీదుగా ఉత్తర కోస్తా వరకు ద్రోణీ ఆవరించి ఉంది. వీటి ప్రభావంతో కోస్తాంధ్రాలోని పలు ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు పడతాయని విశాఖలోని వాతావరణశాఖ అధికారులు హెచ్చరించారు. కొన్ని చోట్ల పిడుగులు పడే అవకాశం ఉందని, ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఉత్తర కోస్తా జిల్లాల్లోని ఇప్పటికే వర్షాలు కురుస్తున్నాయి. కాగా, శ్రీకాకుళం, విజయనగరం విశాఖ, అల్లూరి, మన్యం పార్వతీపురం జిల్లాలతో పాటు ఉభయ గోదావరి జిల్లాల్లోనూ ఓ మోస్తారు వర్షాలు పడతాయన్నారు.

అదే విధంగా దక్షిణ కోస్తాలో తేలికపాటి వర్షం పడుతుందన్నారు. నిన్నటి నుంచి ఈ ఉదయం వరకు ఉత్తరాంధ్ర జిల్లాలోని కొన్నిచోట్ల భారీ వర్షాలు కూడా నమోదయ్యాయి. విజయనగరం జిల్లా గరివిడిలో 13 సెంటీమీటర్లు,, అల్లూరి జిల్లాలో 7 సెంటీమీటర్ల వర్షపాతం రికార్డ్ అయింది. మిగిలిన కొన్ని ప్రాంతాల్లో నాలుగు

వివరాలు 2లో..

## ఏపీలో ఎన్డీఏ కూటమికి

# లోక్‌సత్తా మద్దతు



**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్ :**

ఏపీలో ఎన్డీఏ కూటమికి లోక్‌సత్తా నేత జయప్రకాష్ నారాయణ మద్దతు ప్రకటించారు. ఎన్డీఏ కూటమి వల్ల రాష్ట్రానికి మేలు జరుగుతుందని ఆయన తెలిపారు. అరాచకపాలనకు చరమగీతం పాడాలని, అభివృద్ధి, సంక్షేమానికి పాటు పడేవారికే తాను మద్దతిస్తున్నానని వెల్లడించారు. ఇలా మద్దతు ప్రకటించినందుకు తనపైనా కులం ముద్ర వేసి తిట్టే వాళ్లు ఉంటారని చెప్పారు. అయినా రాష్ట్ర భవిష్యత్ కోసమే నిజాయితీగా మద్దతు ప్రకటిస్తున్నానని జయప్రకాష్ నారాయణ తెలిపారు.

ఏపీ కంటే ఒడిశా నయమని.. అక్కడ రూ.26 వేల కోట్ల ఆదాయం ఉందని జయ ప్రకాష్ నారాయణ తెలిపారు. అవసరమనుకుంటేనే ప్రభుత్వం అప్పులు చేస్తోందని, ఆర్భాటాలకు పోదని ఆయన వ్యాఖ్యానించారు. కానీ ఏపీలో అలాంటి పరిస్థితి లేదన్నారు. రాజకీయాలు దిగజారిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారంలో ఉన్న వ్యక్తులు నియంతల్లా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. మద్దతు దారులకు పూలబాటలు వేస్తూ... వ్యతిరేకులకు ముళ్ల బాటలు పరుస్తున్నారని జయప్రకాష్ నారాయణ ఆగ్రహం వ్యక్తం చేశారు.

## ఎన్నికల నిబంధనలు ఉల్లంఘిస్తే ఎవరినీ వదిలిపెట్టే ప్రసక్తే లేదు : సీఈవో

(మొదటిపేజీ తరువాయి)

నగదు, మద్యం స్వాధీనం చేసుకున్నాం. ప్రస్తుతం తనిఖీల్లో 173 బృందాలు పాల్గొంటున్నాయి. పవన్ కల్యాణ్ గాజు గ్లాసు చూపించిన అంశంపై నిషేధం లేదు. ఎవరైనా రాజకీయ ప్రకటనలు చేసుకోవచ్చు. పూర్తిగా పరిశీలించి అంశం ఆధారంగా నిర్ణయం ఉంటుంది. రాజకీయ హింస జరగకుండా చూడాలన్నదే మా లక్ష్యం. హింస రహిత, రీపోలింగ్ లేని ఎన్నికలే లక్ష్యంగా పనిచేస్తున్నాం. గిద్దలూరు, ఆళ్లగడ్డలో రాజకీయ హత్యలు జరిగాయి. ప్రకాశం, నంద్యాల, పల్నాడు ఎస్పీలతో మాట్లాడుతాం. ఎస్పీల వివరణతో పాటు నివేదిక చూశాక చర్యలు తీసుకుంటాం. డీఎస్సీ వాయిదా వేయాలని వెయ్యికి పైగా ఫిర్యాదులు వచ్చాయి. డీఎస్సీ నియామకంపై ఎన్నికల కమిషన్‌కు పంపిస్తున్నాం. ఈసీ నుంచి అనుమతి వస్తేనే డీఎస్సీ పరీక్ష జరుగుతుంది" అని సీఈవో స్పష్టం చేశారు.

## ఎన్నికల కోడ్ అమలు..

### మూడురోజుల్లో మూడు కోట్లకుపైగానే సీజ్

(మొదటిపేజీ తరువాయి)

చేసుకున్నారు. %ఇక ఈ మూడు రోజుల్లో 46 మంది వాలంటీర్లు, కాంట్రాక్టు ఉద్యోగులను విధుల నుంచి తొలగించినట్టు వెల్లడించారు. బుధవారం విలేకర్ల సమావేశం ఏర్పాటు చేసిన ముకేష్ కుమార్ మీనా ఈ వివరాలు వెల్లడించారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్న సమయంలో నిబంధనలు ఉల్లంఘిస్తే ఎంతటివారైనా వదిలేది లేదని.. వాలంటీర్లు ఎన్నికల విధుల్లో పాల్గొంటే తీవ్రచర్యలు ఉంటాయని హెచ్చరించారు.

## ద్రోణి ఎఫెక్ట్.. ఉరుములు, మెరుపులతో ఏపీలో వర్షాలు..

(మొదటిపేజీ తరువాయి)

నుంచి ఐదు సెంటీమీటర్ల వర్షం కురిసినట్టు విశాఖలోని తుపాను హెచ్చరికల కేంద్రం డైరెక్టర్ సునంద తెలిపారు. ఇదిలా ఉంటే విశాఖ, అనకాపల్లి, పాడేరు ఏజెన్సీలోనూ లో ఉదయం నుంచి వర్షం పడుతోంది. చాలా చోట్ల ఆకాశం మేఘావృతమై జల్లులు పడుతున్నాయి. పొలాల్లో పనిచేసే రైతులు, వ్యవసాయ కులీలు, పశు-గొర్రెల కాపరులు పలు జాగ్రత్తలు తీసుకోవాలని.. చెట్లు, టవర్స్, పోల్స్ కింద ఉండరాదన్నారు. పొలాలు, మైదానాలు మరియు ఇతర బహిరంగ ప్రదేశాల్లో ఉండకుండా.. సురక్షితమైన ప్రదేశాలను ఆశ్రయించాలని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ సూచనలు జారీ చేసింది.

## రాజకీయ పార్టీలు, పోటీలలో నిలిచే అభ్యర్థులు సువిధా పోర్టల్ అనుమతులు పొందాలి

**కలెక్టరేట్ సువిధా , నామినేషన్లను కొరకు హెల్ప్ డెస్క్ ఏర్పాటు**


**గోడలపై ఎటువంటి ఎన్నికల ప్రచార రాతలు రాయకూడదు**

**ఎన్నికల ప్రవర్తన నియమావళి అత్యంత కీలకం**

**రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం**

**పెద్ద పెద్ద హెూర్డింగ్స్ ఏర్పాటు చెయ్యరాదు... అంటువంటి సందర్భంలో స్థానిక సంస్థ ల చట్టం మేరకు అనుమతులు తప్పనిసరి**

**కలెక్టర్ / జిల్లా ఎన్నికల అధికారి డా కె. మాధవీలత**




**రాజమహేంద్రవరం విశ్వం వాయిస్ న్యూస్ :** ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగేందుకు రాజకీయ పార్టీలు పూర్తి స్థాయిలో అనుమతులను అనుసరించి ప్రచారం చేపట్టాలని, అదే విధంగా ఎలక్ట్రానిక్ మీడియాలో ఇచ్చే ప్రచారము కోసం అనుమతులు తప్పనిసరి అని కలక్టర్/ జిల్లా ఎన్నికల అధికారి డా కె.. మాధవీలత పేర్కొన్నారు. బుధవారం ఉదయం కలెక్టరేట్ సమావేశ మందిరంలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో డీ ఆర్వో జీ. నరసింహులు, రాజమండ్రీ పార్లమెంటు ఏ ఆర్వో ఆర్. కృష్ణ నాయక్ తో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాధవీలత మాట్లాడుతూ, ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసిన దృష్ట్యా ఫారం 7 , 8 స్వీకరించడం నిలుపుదల చేశామని, నామినేషన్లు స్వీకరించే చివరి రోజు వరకు అనగా 25.4.24 వరకు ఫారం 6 ను స్వీకరిస్తామని స్పష్టం చేశారు. జిల్లాలో ఎన్నికల ప్రక్రియ నోటిఫికేషన్ ఏప్రియల్ 18 న జారీ చెయ్యడం జరుగుతుందనీ, 25 వరకు నామినేషన్లను స్వీకరించనున్నా మన్నారు. ఏప్రియల్ 26 న నామినేషన్లను స్క్రూటినీ, నామినేషన్ల ఉపసంహరణ గడువు ఏప్రిల్ 29 తో ముగుస్తుందని తెలియ చేశారు. మే 13 న ఎన్నికలు, జూన్ 4 న కౌంటింగ్ నిర్వహించి, జూన్ 6 వ తేదీతో ఎన్నికలను పూర్తి చేసే తేదీ గా తెలియ చేశారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి అత్యంత కీలకం, ఎం సీ ఎం సి అమలు చేయడం కోసం జాతీయ, రాష్ట్ర గుర్తింపు పొందిన 7 పార్టీల ప్రతినిధులతో జిల్లా స్థాయి లో స్క్రీనింగ్ కమిటీ ఏర్పాటు చేశామని తెలిపారు. రాజమండ్రీ పార్లమెంట్ సహాయ రిటర్నింగ్ అధికారి ఆర్. కృష్ణా నాయక్ ఓటరు జాబితా, పెండింగు ఫారం లు, ఎమ్ సీ ఎమ్ సి నియమాలకు చెందినా డాక్యుమెంట్ల ను అందచేశారు అనంతరము సువిధ యాప్ పనితీరు, అనుమతుల కోసం దరఖాస్తు చేసుకునే ప్రక్రియ పై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. %బతీశ్రీ : ంబఎఅనష్టు.వఎఅ.స్త్రశీజ.అఅ% పోర్టల్ లో ఎన్నికల కమిషన్ కు రాజకీయ పార్టీలు, ఎన్నికల్లో పోటీచేసి అభ్యర్థి వివిధ అనుమతుల కోసం ఈ సి ఐ "సువిధ" యాప్ రూపొందించడం జరిగిందని సంభందిత అనుమతులు కోసం ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని , అనంతరం సంతకం చేసిన పత్రాలను సంభందిత రిటర్నింగ్ అధికారికి అందచేయాలని స్పష్టం చేశారు.

ఈ సమావేశంలోనే జిల్లా రెవిన్యూ అధికారి జి. నరసింహులు, కే ఆర్ ఆర్ సి ఎస్ డి డి ఆర్. కృష్ణ నాయక్, రాజకీయ పార్టీల ప్రతినిధులు కాంగ్రెస్ నలబాటి రమేష్ (శ్యామ్) , బిజేపి పి వి లక్ష్మీ , సీపీఐ (ఎమ్) ఏస్ ఎస్ మూర్తి , టిడిపి సిహెచ్. శ్రీనివాస రావు , బీ ఎస్పి - జీ. చిత్రసేను , ఆప్ - ఎన్. సుబ్రహ్మణ్యం , వైయస్ఆర్ సీపీ - కే. రాజశేఖర్, ఎలక్షన్స్ డిటి ఎమ్. సునీల్ కుమార్, తులసి తదితరులు పాల్గొన్నారు.

## జగన్ అందుకే చివరి అస్త్రాన్ని బయటికి తీశారు..

- రాష్ట్రాన్ని ధ్వంసం చేసిన వైసీపీని సాగనంపాలన్న చంద్రబాబు
- జగన్ ప్రజల్లో నమ్మకం కోల్పోయాడని వ్యాఖ్యలు
- అందుకే ఎన్నికల్లో అక్రమాలనే నమ్ముకున్నాడని విమర్శలు
- వైసీపీ కుట్రలను అడ్డుకోవడంలో ప్రజలు భాగస్వాములవ్వాలని పిలుపు
- కొత్త ఓట్ల నమోదుకు ఏప్రిల్ 15 వరకు అవకాశం ఉందని వెల్లడి
- యువత సద్వినియోగం చేసుకోవాలని సూచన



**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్ :** టీడీపీ అధినేత చంద్రబాబు అధికార వైసీపీపై ధ్వజమెత్తారు. రాష్ట్రాన్ని ధ్వంసం చేసిన వైసీపీని సాగనంపాలని, వైసీపీని ఇంటికి పంపేందుకు ప్రజలు ముందడుగు వేయాలని పిలుపునిచ్చారు. జనం నమ్మకం కోల్పోయిన జగన్, ఎన్నికల్లో చివరి అస్త్రంగా అక్రమాలనే నమ్ముకున్నారని విమర్శించారు. పూర్తిస్థాయిలో జనం మద్దతు కోల్పోయిన జగన్ ఏం చేసైనా సరే గెలవాలని తీర్మానించుకున్నాడని తెలిపారు.

వైసీపీ కుట్రలను అడ్డుకోవడంలో ప్రజలు భాగస్వాములు కావాలని అన్నారు. సీ విజిల్ యాప్ ద్వారా ఫిర్యాదులతో వైసీపీ అక్రమాలకు చెక్ పెట్టాలని స్పష్టం చేశారు. 5 ఏళ్ల తన పాలనపై సీఎం జగన్ కు నమ్మకం లేదని చంద్రబాబు అన్నారు.

ఎన్నికల నిబంధనలు సమర్థవంతంగా అమలు చేసేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. డబ్బు పంపిణీ, ఓటర్లను ప్రలోభ పెట్టడం, ప్రభుత్వ ఉద్యోగులతో నిబంధనలకు విరుద్ధంగా పనులు చేయించడం, ప్రత్యర్థి పార్టీలపై తప్పుడు ప్రచారం చేయడం వంటి వివిధ కోడ్ ఉల్లంఘనలపై సీ విజిల్ అనే యాప్ ద్వారా ప్రజలే నేరుగా ఎలక్షన్ కమిషన్ కు ఫిర్యాదు చేయాలని సూచించారు.

ప్రజలు తమ దృష్టికి వచ్చిన ప్రతి తప్పును సీ విజిల్ యాప్ ద్వారా అత్యంత సులభంగా ఈసీ దృష్టికి తీసుకువెళ్లే అవకాశం ఉందని అన్నారు. తద్వారా ప్రజలు కూడా పారదర్శక ఎన్నికల నిర్వహణకు తమ వంతుగా కృషి చేసినట్లు అవుతుందన్నారు.

పౌరులు నేరుగా సీ విజిల్ యాప్ ద్వారా ఫిర్యాదు చేస్తే ఈసీ వెంటనే తగు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని... ఈ కారణంగా వెంటనే ఈ యాప్ ను ఫోన్ లో డౌన్ లోడ్ చేసుకోవాలని పిలుపునిచ్చారు. నిబంధనల అమలు విషయంలో టెక్నాలజీని ప్రజలు ఉపయోగించుకోవాలని కోరారు.

అధికార పార్టీ అక్రమాలకు అడ్డుకట్ట వేయడానికి ఇప్పటికే టీడీపీ, బీజేపీ, జనసేన పోరాటం చేస్తున్నాయని... ఈ పోరాటంలో ప్రజలు కూడా భాగస్వాములు కావాలన్నదే తమ అభిమతమని అన్నారు. ప్రజల భాగస్వామ్యం ఉంటే ఎన్నికల్లో అక్రమాలను మరింత సమర్థవంతంగా అరికట్టవచ్చని చంద్రబాబు పేర్కొన్నారు.

**యువత ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలి**

ఎన్నికల షెడ్యూల్ వచ్చిన తరువాత కూడా కొత్తగా ఓట్లు నమోదు చేసుకునే అవకాశం ఉందని... దీన్ని యువత సద్వినియోగం చేసుకోవాలని చంద్రబాబు పిలుపునిచ్చారు. జగన్ రివర్స్ పాలనలో ఎక్కువ నష్టపోయింది యువతేనని చంద్రబాబు ఆవేదన వ్యక్తం చేశారు.

ఓట్ల నమోదుకు ఏప్రిల్ 15 వరకు అవకాశం ఉందని, అర్హులైన యువత ఓట్లు నమోదు చేసుకోవాలని సూచించారు. తమ భవిష్యత్తు కోసం యువత సమర్థవంతమైన నాయకత్వాన్ని గెలిపించుకోవాలని సూచించారు. ఆన్ లైన్ ద్వారా సులభంగా ఓటు హక్కు పొందే అవకాశం ఉందని యువతకు సూచించారు.

రాక్షస పాలన అంతంలో ప్రతి ఓటూ, ప్రతి సీటూ కీలకమని అన్నారు. యువత తమ ఆకాంక్షలను నెరవేర్చుకునేందుకు ఓటు నమోదు చేసుకుని మంచి చేసే ప్రభుత్వాన్ని ఎన్నుకోవాలని కోరారు. ఈ మేరకు చంద్రబాబు నేడు పత్రికా ప్రకటన విడుదల చేశారు.

## ఘనంగా జనసేన పార్టీ ఇంచార్జ్ బండారు శ్రీనివాస్ జన్మదిన వేడుకలు

### కొత్తపేట,రావులపాలెం, ఆత్రేయపురం,ఆలమూరు మండలాలలో జన్మదిన వేడుకలు



**కొత్తపేట మార్చి 20. విశ్వం వాయిస్ న్యూస్.** కొత్తపేట నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ బండారు శ్రీనివాస్ జన్మదిన వేడుకలు జన సైనికుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. బండారు శ్రీనివాస్ జన్మదిన వేడుకలకు ఆయన దూరంగా ఉన్నప్పటికీ జన సైనికులు భారీగా ఏర్పాటు చేసి జన్మదిన వేడుకలను నిర్వహించారు. కొత్తపేట, రావులపాలెం, ఆత్రేయపురం, ఆలమూరు మండలాల్లోని పలు గ్రామాలలో కేకులు కట్ చేసి స్వీట్స్ పంపిణీ చేశారు. పలుచోట్ల ఆసుపత్రిలో రోగులకు పండ్లు రొట్టెలు అందించారు. కోనసీమ తిరుమల గా పేరుగాంచిన వాడపల్లి వెంకటేశ్వర స్వామి ఆలయంలో బండారు శ్రీనివాస్ జన్మదిన సందర్భంగా జనసైనికులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.వచ్చే సార్వత్రిక ఎన్నికలలో జనసేన తెలుగుదేశం కూటమి ఆధ్వర్యంలో రాష్ట్రంలో అధికారం చేజిక్కించుకోవాలని బండారు శ్రీనివాస్ ఉన్నత పదవుల్లో అధిష్టించాలని పూజలు చేశారు. బండారు శ్రీనివాస్ పుట్టినరోజు వేడుకలలో ఆత్రేయపురం రావులపాలెం కొత్తపేట ఆలమూరు మండలాలకు చెందిన జనసైనికులు టిడిపి నాయకులు,కార్యకర్తలు, వీరమహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వేసవిలో ఉపాధి కూలీలకు సౌకర్యాలు కల్పించాలి:



**అల్లవరం విశ్వం వాయిస్ న్యూస్ :** అల్లవరం ఎంపిడిఓ కార్యాలయంలో బుధవారం ఎంపిడిఓ బి కృష్ణ మోహన్ ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లు తో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎంపిడిఓ బి కృష్ణ మోహన్ మాట్లాడుతూ ప్రస్తుతం ఎండలు పెరుగుతున్నందున కూలీలు పని చేసే ప్రదేశాల్లో వారికి నీడ, త్రాగునీరు, ఓ ఆర్ ఎస్ ఎల్ పాకెట్స్ వంటి సౌకర్యాలు కల్పించాలని బాగా వృద్ధులు, తీవ్ర అనారోగ్యంతో ఉన్నవారిని ఎండ లో పని చేయించ రాదని ఆదేశించారు.ఈ సమావేశంలో ఎంపిడిఓ బి కృష్ణ మోహన్, ఏ పి ఓ శ్రీను బాబు టి ఎ అనిల్ ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## ఆరోగ్యకరమైన నోరు ఆరోగ్యకరమైన శరీరం: డా అడ్డాల



**కాకినాడ రూరల్, విశ్వంవాయిస్ న్యూస్:** ఆరోగ్యకరమైన శరీరం ఆరోగ్యకరమైన నోటి కుహరానికి నేరుగా అనులోమానుపాతంలో ఉన్నందున, నోటి ఆరోగ్యాన్ని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యతని రాష్ట్ర సిడిహెచ్ కన్వీనర్ డా అడ్డాల సత్యనారాయణ తెలిపారు. స్థానిక ఎపిఐఐసి కాలనీలోని పిల్లలకు , తల్లిదండ్రులకు కాకినాడ ఐడిఎ ఆధ్వర్యంలో ప్రపంచ నోటి ఆరోగ్య దినోత్సవం సంధర్భంగా దంతాల ఆరోగ్యం మరాయు సంరక్షణ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. నోటి ఆరోగ్య సంరక్షణ పైన గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కాకినాడ ఐడిఎ అధ్యక్షుడు డా కోరా నాగేంద్ర, కాకినాడ ఐడిఎ సిడిహెచ్ కన్వీనర్ డా స్వరూప్, డా సిరాజ్, నిమ్మకాయల వెంకటేశ్వర రావు, అడబాల రత్న ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## అవినీతి పాలనకు సీమ పౌరుషాన్ని చూపండి : నారా భువనేశ్వరి



**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్ :** : రాష్ట్రాన్ని అప్పుల ఆంధ్రప్రదేశ్ గా మార్చిన అవినీతి పాలకులను రాయలసీమ ప్రజలు పౌరుషంగా అడ్డుకుని, వారి చేతి నుండి రాష్ట్రాన్ని కాపాడుకోవాలని తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి పిలుపునిచ్చారు. రాయచోటి నియోజకవర్గంలో నిజం గెలవాలి పర్యటన సందర్భంగా ఈరోజు సాయంత్రం కార్యకర్తలతో భువనేశ్వరి మాట్లాడుతూ.. చంద్రబాబు పాలనలో సన్ రైజ్ ఆంధ్రప్రదేశ్ గా పేరుపొందిన ఏపీ నేడు అప్పుల ఆంధ్రప్రదేశ్ అయ్యిందన్నారు.

దేశంలో రాజధాని లేని రాష్ట్రంగా ఏపీని వైసీపీ ప్రభుత్వం నిలబెట్టింది. గతంలో ఏపీలో ఉన్న పరిశ్రమలన్నీ ప్రక్కనున్న రాష్ట్రాలకు తరలివెళ్లిపోయాయన్నారు . యువతకు ఉద్యోగావకాశాలు లేక ఇబ్బందులుపడుతుండగా టీడీపీ పాలనలో ఏపీకి పెట్టుబడులు వస్తే..నేడు ఆ కంపెనీలు ఏపీని వదిలిపారిపోతున్నాయని భువనేశ్వరి అన్నారు. రాష్ట్ర సచివాలయాన్ని సహా తాకట్టు పెట్టి, అప్పులు తెచ్చి ఆ అప్పులను మన నెత్తిమీద వేస్తున్నారని విమర్శించారు.

దేశంలోనే రాజధాని లేని ఏకైక రాష్ట్రంగా ఏపీని మార్చారు. ఇలాంటి పరిస్థితుల్లో రాష్ట్రాన్ని కాపాడుకునేందుకు రాయలసీమ కార్యకర్తలు పౌరుషంగా బయటకు రావాలని, రాష్ట్రాన్ని కాపాడుకునేందుకు నడుం బిగించాలని, ఎవరు ఎదురొచ్చినా సమర్థవంతంగా ఎదుర్కొని పోరాడాలని పిలుపు నిచ్చారు. 2024లో మన ప్రభుత్వం వచ్చిన వెంటనే యువతకు 20లక్షల ఉద్యోగ, ఉపాధి అవకాశాలు ఇవ్వడానికి చంద్రబాబు సిద్ధంగా ఉన్నారన్నారు.

నిరుద్యోగులకు నెలకు రూ.3వేలు నిరుద్యోగ భృతి, రైతులకు సంవత్సరానికి రూ.20వేలు పెట్టుబడిసాయం, 18సంవత్సరాలు నిండిన ప్రతి మహిళలకు నెలకు రూ.1,500, చదువుకునే ప్రతి విద్యార్థికి సంవత్సరానికి రూ.15వేలు, మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణ సదుపాయం అందిస్తామని చంద్రబాబు చెప్పారు. వచ్చే ఎన్నికల్లో మహిళలు కూడా తమ వంతు తెలుగుదేశంపార్టీ విజయానికి కృషి చేయాలి అని భువనేశ్వరి అన్నారు.

## పెట్రోల్ బంక్ పై విజిలెన్స్ అధికారులు దాడి..



**రాయవరం, విశ్వం వాయిస్ న్యూస్:** మండలంలోని సోమేశ్వరం గ్రామంలో ఉన్న వీర వెంకట సత్యనారాయణ సామిల్ ట్రాన్స్పోర్ట్ కంపెనీ (నయరా గతంలో ఈ ఎస్ ఎస్ ఏ ఆర్) పెట్రోల్ బంకులు విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్, లీగల్ మెట్రాలజీ రెవెన్యూ సివిల్ సప్లై అధికారులు తనిఖీలు నిర్వహించి, పెట్రోల్ డీజిల్ నిల్వలను సీజ్ చేశారు. ఈ బంక్ నయారా ఎనర్జీ లిమిటెడ్ ఫ్రాంచైజ్ తో ఒప్పందం రద్దు అనంతరం ఈ ఎస్ ఎస్ ఏ ఆర్ పేరుతో డీలర్ స్టాక్ ను విక్రయిస్తూ రద్దు విషయాన్ని జాయింట్ కలెక్టర్ తెలియాలిజేయలేదని, బంకులో ఎయిర్ మిషన్ పనిచేయటం లేదని, అగ్నిమాపక యంత్రాలు రీఫిలింగ్ చేయలేదని గుర్తించారు. నయారా ఎనర్జీ లిమిటెడ్ ఫ్రాంచైజ్ తో ఒప్పందం రద్దు అనంతరం కూడా డీలర్ స్టాక్ విక్రయించడాని, స్టాక్ రిజిస్టర్ నిర్వహించకపోవడం, తదితర లోపాలను అధికారులు గుర్తించారు. రాయవరం సివిల్ సప్లై అధికారులు 5,07,715 రూపాయల విలువ గల 3వేల 150 లీటర్ల పెట్రోల్ ను, 1686 లీటర్ల డీజిల్ను స్వాధీనం చేసుకుని బంకు యాజమాన్యంపై 6 ఏ కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ తనిఖీల్లో విజిలెన్స్ అధికారులు ముత్యాల నాయుడు ,నాగ వెంకటరాజు, విజయ్ కుమార్, సి ఎస్ డి టి ఆలీషా పాల్గొన్నారు.

## జగన్ వినాశకర పాలన నుండి రాష్ట్రాన్ని కాపాడుకుందాం

**- అత్తి సత్యనారాయణ (అనుశ్రీ)**



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** బుధవారం స్థానిక 25వ డివిజన్ నేతంజా స్కూల్ దగ్గర రాజమండ్రి నగర తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన బాబు షఉరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో జనసేన పార్టీ రాజమండ్రి సిటీ ఇంచార్జ్ అత్తి (అనుశ్రీ) సత్యనారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగన్ వినాశకర పాలన నుండి రాష్ట్రాన్ని కాపాడేందుకు టీడీపీ,జనసేన, బిజెపి ప్రభుత్వాన్ని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు , టిడిపి నాయకులు,బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## మద్యం, నగదు అక్రమ తరలింపు అడ్డుకోవాలి : ఎంపిడిఓ కృష్ణ మోహన్



**అల్లవరం విశ్వం వాయిస్ న్యూస్ :** ఎన్నికల కోడ్ అమలు లో ఉన్నందున మద్యం, నగదు వంటివి ఓటర్లను ప్రభావితం చేయడానికి తరలించడానికి చేసే అవకాశం ఉన్నందున ఫ్లయింగ్ స్క్వాడ్ లు విస్తృతంగా తనిఖీ లు చేస్తూ నిరోధించాలని, అటువంటివి కనుగొంటే సీజ్ చేయాలని ఎంపిడిఓ బి కృష్ణ మోహన్ సిబ్బందికి సూచించారు.బుధవారం సాయంత్రం అల్లవరం లో తనిఖీ లు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ బి కృష్ణ మోహన్, హెడ్ కానిస్టేబుల్ శేఖర్ బాబు , మహిళా పోలీస్ సువర్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఎడిటర్ వాయిస్

## మాటలకే శాంతి వచనాలు

ప్రపంచశాంతి కోసమే తాము తాపత్రయపడుతున్నట్లు చెప్పిన వారందరూ చరిత్రలో అశాంతికి మూలకారకులుగా రుజువైంది. ఇప్పటికీ అదే జరుగుతోందా ? పాలస్తీనా ప్రాంతాలను కబళించిన ఇజ్రాయిల్ ఇప్పుడు మొత్తం అరబ్బులనే అంతం చేసేందుకు, వారి ప్రాంతాల నుంచి వెళ్లగొట్టేందుకు జరుపుతున్న మారణకాండ మంగళవారం నాటికి 165వ రోజులో ప్రవేశించింది. గాజాలో ఇజ్రాయిల్ దాడుల్లో మరణించిన వారి సంఖ్య 32వేలకు చేరుకుంది. గాయపడిన వారు, నిలువ నీడ, సర్వస్వం కోల్పోయిన వారు, ధ్వంసమైన గృహాల సంఖ్య సరేసరి. మానవహక్కులు, మానవవాదానికి అసలు సిసలు ప్రతినిధులుగా చెప్పుకుంటున్నవారు పడక కుర్చీలకే పరిమితమయ్యారు. గతేడాది అక్టోబరు ఏడు నుంచి జరుపుతున్న ఇజ్రాయిల్ దాడులతో పాటు మధ్య ప్రాచ్యంలో అమెరికా మిలిటరీ, ఆధునిక ఆయుధాల మోహరింపు కూడా పెరిగింది. ఆసియాలో పరిస్థితి ఇదైతే ఐరోపా దేశాలకు ముప్పు పేరుతో గత ఎనిమిది దశాబ్దాలుగా తిష్టవేసిన అమెరికా ఇప్పుడు ఉక్రెయిన్ సంక్షోభం ముసుగులో ఆ దేశాలకు ముప్పును మరింత పెంచేవిధంగా ప్రయత్నించటం శాంతిని కోరుకొనే వారికి ఆందోళన కలిగిస్తోంది. నాటి జర్మనీ రెండవ ప్రపంచ యుద్ధానికి ప్రధాన కారకురాలిగా ఉంటే ఇప్పుడు అమెరికా చర్యలు మూడవ ప్రపంచ పోరుకు దారితీసేవిగా ఉన్నట్లు అనేక మంది చెబుతున్నారు.

ఆసియా ఖండంలోని సహజ సంపదలు, రాజకీయ ఆధిపత్యం మీద కన్నేసిన అమెరికా ఒక్కో దశలో ఒక్కో కారణాన్ని సాకుగా చూపి తిష్టవేస్తోంది. మధ్య ప్రాచ్యంలో పరిణామాలు దేనికి దారితీసేదీ ఎవరూ ఊహించలేని స్థితి.బాధితులకు ఆహార సరఫరా చేస్తున్నట్లు చెబుతూనే అంతకంటే ఎక్కువగా అమెరికన్లు మిలిటరీ కేంద్రీకరణకు పూనుకున్నారు. గాజా మీద దాడులకు నిరసన లేదా ప్రతీకారంగా ప్రపంచంలో ఎంతో కీలకమైన నౌకా మార్గం ఉన్న ఎర్ర సముద్రంలో ఇజ్రాయిల్ వైపు ప్రయాణించే నౌకల మీద ఇరాన్ మద్దతు ఉన్న ఎమెన్‌లోని హౌతీ దళాలు దాడులకు దిగటం, వాటి మీద అమెరికా జరుపుతున్న దాడుల గురించి తెలిసిందే. కొద్ది గంటల్లోనే గాజాలోని హమాస్ సాయుధులను అదుపు చేస్తామని ప్రగల్భాలు పలికిన ఇజ్రాయిల్ ఇప్పటి వరకు సామాన్య పౌరులు, వారిలో కూడా 70శాతం మంది పిల్లలూ, మహిళలు, వృద్ధులు, ఆసుపత్రుల్లోని రోగులనే చంపుతున్నది. ఎంతకాలం అవసరమైతే అంతకాలం తాము మధ్య ప్రాచ్యంలోనే తిష్టవేస్తామని అమెరికా మిలిటరీ అధికారులు చెబుతున్నారు. ఇక్కడి నుంచి వెళ్లిపోవటం అంత తేలిక కాదని అమెరికా మిలిటరీ కమాండర్ మిగుయెజ్ చెప్పాడు. ఆహార సరఫరా పేరుతో ఆయుధాలను పెద్ద ఎత్తున ఎర్ర సముద్ర ప్రాంతానికి చేరవేస్తున్నారు. లెబనాన్‌లోని హిజబుల్లా, హౌతీ సాయుధులను ఎదుర్కొనేందుకు మధ్య ప్రాచ్యంలోని జలాల్లోకి ఐషెన్‌హౌవర్, యుఎస్ఎస్ గెరాల్డ్ ఫోర్డ్ అనే రెండు విమాన వాహక యుద్ధ నౌకలను అమెరికా మోహరించింది. వాటికి అనుబంధంగా అనేక ఇతర మిలిటరీ నౌకలు ఉన్నాయి. నీటిలో, నేల మీద ఎలా అవసరమైతే అలా ప్రయాణించే యుద్ధ వాహనాలు, ఎఫ్-16 యుద్ధ విమానాలను పెద్ద ఎత్తున తరలించారు. గతంలో ఇరాక్‌లో మోహరించిన లక్షా 60వేలు, ఆఫ్ఘనిస్తాన్‌కు తరలించిన లక్ష మంది మిలిటరీతో పోలిస్తే ఇప్పుడు మధ్య ప్రాచ్యంలో ఉన్న తమ సేనలు తక్కువే అని అమెరికా సమర్ధించుకుంటున్నది. దీర్ఘకాలంగా మిలిటరీ స్థావరాలున్న కతార్, బహెరెన్, యుఏయిలతో పాటు జోర్డాన్, ఇరాక్, సిరియాలలో కూడా వేలాది మంది సైనికులున్నారు.

తమ మిలిటరీ, పరికరాలను సిద్ధంగా ఉంచినప్పటికీ యుద్ధం కోసం కాదని అమెరికా రక్షణశాఖ పెంటగాన్ ప్రపంచాన్ని నమ్మించేందుకు చూస్తున్నది. అక్టోబర్ ఏడవ తేదీ తరువాత ఇప్పటి వరకు హౌతీ దళాలు 170 దాడులను జరిపాయి. వాటిని నిలువరించటంలో అమెరికా ఎలాంటి పురోగతినీ సాధించలేదు. దీంతో రవాణా నౌకలు ఆఫ్రికా గుడ్‌హోప్ అగ్రం చుట్టి తిరిగి రావాల్సి వస్తోంది. దీని వల్ల సరకు రవాణా ఆలస్యం కావటమే గాక ఖర్చు కూడా పెరుగుతున్నది. దీనికి పూర్తి బాధ్యత అమెరికా, ఇజ్రాయిల్‌దే అన్నది స్పష్టం. మధ్య ప్రాచ్యంలో ఎన్నో ఏండ్లుగా 30వేలకు పైగా అమెరికా దళాలున్నాయి. ఇవిగాక తాత్కాలికం, అదనపు దళాల పేరుతో మరికొన్ని వేల మందిని, ముందే చెప్పుకున్నట్లు పెద్ద సంఖ్యలో యుద్ధ నౌకలను దించారు. ఒక్క సిరియాలో తప్ప మధ్య ప్రాచ్య, పశ్చిమాసియాలోని దేశాలన్నింటా ఏదో ఒక పేరుతో అనుమతి తీసుకొనే అమెరికా తిష్టవేసింది. కొన్ని చోట్ల ఆయాదేశాల దళాలకు శిక్షణ, ఇస్లామిక్ తీవ్రవాదులను ఎదుర్కొనే పేరుతో ఇదంతా జరిగింది. నిజానికి ఇరాన్ మద్దతు ఉన్న సాయుధ బృందాలను అరికట్టేందుకే ఇదంతా అన్నది బహిరంగ రహస్యం. జోర్డాన్‌లో ఉన్న మిలిటరీ స్థావరం సరిహద్దుల్లో ఉన్న ఇరాక్, సిరియాలపై దాడులు చేసేందుకే ఉంది. తూర్పు సిరియాలో ఇరాన్ మద్దతు ఉన్న సాయుధ దళాలున్నాయి. మధ్య ప్రాచ్యంలో తిష్టవేసిన అమెరికా దళాల గురించి చూద్దాం.

ఎర్ర సముద్రంలోకి ఫిబ్రవరిలో దించిన ఐషెన్ హౌవర్ విమాన వాహక యుద్ధ నౌకతో పాటు నియంత్రిత క్షిపణి దాడుల నౌక, ప్రత్యర్థుల క్షిపణులను అడ్డుకొనే రెండు నౌకలు, హెలికాప్టర్లు, యుద్ధ విమానాలు, ఐదువేల మంది నౌకాదళ సిబ్బంది ఉన్నారు. ఇది ఇరాన్‌కు హెచ్చరికగానే జరిగింది. అణుశక్తితో నడిచే ఓహియో తరగతి జలాంతర్గాములను కూడా సూయజ్ కాలువ ద్వారా సమీకరించారు. ఇవి ఎక్కడా ఎలాంటి హడావుడి చేయవు. ఒక్కొక్క జలాంతర్గామి 154 తోమహాక్ క్రూయిజ్ క్షిపణులను మోసుకుపోగలదు. మధ్యధరా సముద్రంలో ఉన్న ఫోర్డ్ కారియర్ అనే యుద్ధ నౌకను కూడా తరలించారు. దీనిలో ఒక విమాన వాహక యుద్ధ నౌకతో పాటు మూడు ఖండాంతర క్షిపణి రక్షణ నౌకలు కూడా ఉన్నాయి. ఎమెన్ నుంచి ప్రయోగించిన క్షిపణులను కూల్చివేసిన నౌకతో పాటు ఇతర అనేక యుద్ధ నౌకలను మధ్యధరా సముద్రం నుంచి ఎర్ర సముద్రంవైపు తరలించారు. ఇవన్నీ ఇజ్రాయిల్‌కు మద్దతుగా, దాన్ని వ్యతిరేకించే దేశాలను బెదిరించటం, అవసరమైతే దాడులకు దిగేందుకే అన్నది స్పష్టం. నౌకా దళాలు కాకుండా 45వేల మంది వివిధ దేశాల స్థావరాల్లో ఉన్నారు. వీటన్నింటిని చూసుకొనే ప్రపంచం, ఐరాస సాధారణ అసెంబ్లీ ఖండించినా, భద్రతా మండలిలో తీర్మానాలు ప్రవేశపెట్టినా, అంతర్జాతీయ కోర్టులలో కేసులు దాఖలు చేసినా ఇజ్రాయిల్ ఏ మాత్రం ఖాతరు చేయకుండా గాజాలో మారణకాండ, పశ్చిమగట్టు ప్రాంతంలో నిరంతరం దాడులు జరుపుతున్నది. అమెరికా తీరు వివాదం విస్తరించటానికే దోహదం చేస్తున్నది.

ఆసియాలో ఇలా ఉంటే ఐరోపాలో ఉక్రెయిన్ సంక్షోభాన్ని మరింత తీవ్రతరం గావించేందుకు అమెరికా పూనుకుంది. ఉక్రెయిన్‌కు 61బిలియన్ డాలర్ల ఆయుధ సరఫరాను అంగీకరించకపోతే ఆ దేశాన్ని, ఐరోపా, మొత్తం స్వేచ్ఛా ప్రపంచాన్ని ముప్పులో ఉంచినట్లేనని అధ్యక్షుడు జో బైడెన్ అమెరికా పార్లమెంట్‌ను బెదిరించాడు. 2014కు ముందు ఉన్న ఉక్రెయిన్ సరిహద్దులను పునరుద్ధరించేందుకు రష్యాను ఓడించాలన్న జో బైడెన్ కలను చూస్తుంటే గతంలో వియత్నాం, ఉత్తర కొరియా, ఆఫ్ఘనిస్తాన్, ఇరాక్ సిరియా, ఎమెన్ తదితర దేశాలలో మాదిరి ఓటములు గుర్తుకు వస్తున్నట్లు అనేక మంది చెబుతున్నారు. అమెరికా గనుక 2022 ఏప్రిల్‌లోనే టర్కీ ముందుకు తెచ్చిన శాంతి ప్రతిపాదనలను అంగీకరించి ఉంటే ఇంతదాకా వచ్చేది కాదని, శాంతికి బదులు అమెరికా, నాటో కూటమి పోరును మరింతగా ఎగదోసేందుకే ఒక సాధనంగా చేసుకుంటున్నారన్నది స్పష్టం. ఉక్రెయిన్ వ్యవహారంలో అమెరికా వినాశకర విధానాన్ని అనుసరించటానికి కారకులైన వారిలో ఒకరిగా ఆరోపిస్తూ విక్టోరియా న్యూలాండ్ అనే విదేశాంగశాఖ ఉప మంత్రిని పదవీ కాలం ఉండగా ముందుగానే తొలగించారు. అంతకు రెండు వారాల ముందు ఆమె ఒక సమావేశంలో మాట్లాడుతూ ఉక్రెయిన్ పోరు మొదటి ప్రపంచయుద్ధానికి దారితీసిన ఘర్షణ స్థాయికి దిగజారిందని, ఉక్రెయిన్‌కు ప్రతిపాదించిన 61బిలియన్ డాలర్ల ఆయుధ సాయానికి ఒక వేళ పార్లమెంటు ఆమోదం తెలపకపోతే బైడెన్ దగ్గర మరొక ప్రత్యామ్నాయం లేదని వెల్లడించారు. ఈ కారణంగానే ఆమెను తొలగించారని కొందరు చెపుతుండగా, బైడెన్ విధానాలకు నిరసనగా ఆమే రాజీనామా చేసినట్లు మరి కొందరు చెబుతున్నారు.

ఉక్రెయిన్‌పై రష్యా దాడులు 2022 ఫిబ్రవరి చివరి వారంలో ప్రారంభమైతే నెల రోజుల తరువాత అధ్యక్షుడు జెలెనెస్కీ మాట్లాడుతూ తమ లక్ష్యం శాంతి, సాధ్యమైనంత త్వరలో సాధారణ జీవన పునరుద్ధరణ అని చెప్పాడు. కానీ అమెరికా, బ్రిటన్, ఫ్రెంచి నేతలు రంగంలోకి దిగి శాంతి చర్చలు కొనసాగకుండా చేశారు. అంతే కాదు పెద్ద సంఖ్యలో నాటో దళాలను ఉక్రెయిన్‌కు పంపుతున్నట్లు ఫ్రెంచి అధ్యక్షుడు మక్రాన్ ప్రకటించాడు. దాన్ని నమ్మిన జెలెనెస్కీ వారి మాయలో పడి శాంతి ప్రక్రియ నుంచి వైదొలిగాడు. ఇప్పటి వరకు ఆయుధాలు తప్ప దళాలను నాటో పంపలేదు. సంక్షోభం ప్రారంభమైపుడు ఉక్రెయిన్ జనాలకు హెల్మెట్లు, రాత్రుళ్లు పడుకొనేందుకు బ్యాగులు పంపితే సరిపోతుందని జర్మనీ చెప్పిందని, ఇప్పుడు వారే మరిన్ని క్షిపణులు, యుద్ధ టాంకులు అవసరమంటున్నారని మక్రాన్ చెబుతున్నాడు. ప్రతి దశలోనూ ఆరు నుంచి ఎనిమిది నెలలు వెనుకబడి ఉన్నామని కూడా అన్నాడు. ఒక వేళ ఇప్పుడు నాటో దళాలు ప్రత్యక్షంగా రంగంలోకి దిగితే అది రష్యా-నాటో యుద్ధంగా మారుతుందని రష్యా హెచ్చరించింది. అవసరమైతే అణ్వాయుధాలను ప్రయోగించేందుకు కూడా వెనుకాడబోమని పుతిన్ చెబుతున్నాడు. అయితే ఇప్పటికే కొన్ని ప్రత్యేక నాటో దళాలు ఉక్రెయిన్‌లో ఉన్నట్లు పెంటగాన్ పత్రాలు వెల్లడించాయి. ఉక్రెయిన్ చేరిన వేలటన్నుల ఆయుధాలు ఎక్కడకు వెళుతున్నదీ తెలుసుకొనేందుకు కొందరు తమ మిలిటరీ అధికారులు అక్కడ ఉన్నట్లు అమెరికా జాతీయ భద్రతా మండలి ప్రతినిధి అంగీకరించాడు. ఉక్రెయిన్ సంక్షోభం తొలి రోజుల్లో రష్యా యుద్ధ పాటవం పెద్ద లెక్కలోది కాదని ఐరోపా, ఇతర దేశాల జనాలను నమ్మించిన నాటో కూటమి ఇప్పుడు రష్యాను ఒక బూచిగా చూపుతున్నది. సోవియట్ యూనియన్ ఉనికిలో ఉన్నపుడు ఐరోపాను ఉపయోగించుకున్న అమెరికా, తాజాగా అదే ఐరోపా దేశాలతో కలసి ఉక్రెయిన్ను పరిశోధనశాలల్లో గినియా పందుల మాదిరి, తరువాత మరోసారి అమెరికా ఐరోపాను సమిధగా వినియోగించుకోవచ్చని పరిశీలకులు చెబుతున్నారు. రష్యన్లు ఐరోపాను ఆక్రమించుకుంటారన్న ప్రచారం దానిలో భాగమే అన్నది స్పష్టం. అమెరికా గద్దె మీద ఎవరున్నా తమ కార్పొరేట్ల, రాజకీయ ప్రయోజనాలు, ప్రపంచాధిపత్యానికే అగ్రపీఠం వేస్తారని తెలిసిందే.



ఎడిటర్ : కె. సునీల్‌కుమార్

# హెల్త్ వాయిస్

## ఇలాచేస్తే స్కిన్ ఎలర్జీ ఎప్పటికీ మీ దరిచేరదు..



స్కిన్ ఎలర్జీ అనేది సర్వసాధారణమైన ఆరోగ్య సమస్య. వయసుతో సంబంధం లేకుండా ఈ వ్యాధి బారిన పడుతుంటారు. తీసుకునే ఆహారంలో మార్పులు, నీరు మారడం కారణం ఏదైనా మనలో చాలా మంది ఒక్కసారైనా ఈ సమస్యను ఎదుర్కొనే ఉంటాం. ఒక పొల్యుషన్, ఎండ కూడా స్కిన్ ఎలర్జీకి కారణమవుతుందని నిపుణులు చెబుతున్నారు. మరీ ముఖ్యంగా వేసవిలో ఈ సమస్య బారిన పడే వారి సంఖ్య ఎక్కువగా ఉంటుంది. సాధారణంగా చర్మంపై దురద, ఎరుపు రంగులోకి చర్మం మారడం, దద్దుర్లు లాంటి లక్షణాలు స్కిన్ ఎలర్జీలో ఎక్కువగా కనిపిస్తాయి. మొదట్లోనే ఈ సమస్యకు చికిత్స తీసుకోకపోతే ఎలర్జీ విస్తరించే ప్రమాదం ఉంటుంది. కొన్ని సందర్భాల్లో ఎలర్జీ ఒళ్లంతా పాకే ప్రమాదం ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. అయితే కొన్ని రకాల చిట్కాలు పాటించడం, తీసుకునే ఆహారంలో మార్పులు చేసుకోవడం వల్ల స్కిన్ ఎలర్జీ సమస్యకు చెక్ పెట్టవచ్చని నిపుణులు చెబుతున్నారు. ఇంతకీ ఆ చిట్కాలు ఏంటంటే.. స్కిన్ ఎలర్జీ సమస్యలు దరిచేరకుండా ఉండాలంటే తీసుకునే ఆహారంలో విటమిన్ సి, ఇ, బీటా కెరోటిన్ అధికంగా ఉండేలా చూసుకోవాలని నిపుణులు చెబుతున్నారు. పండ్లు, కూరగాయలు, వాల్‌నట్‌లు, బీట్‌రూట్ వంటి ఆహారాలలో ఈ విటమిన్లు అధికంగా ఉంటాయి. వీటిని నిత్యం ఆహారంలో భాగం చేసుకోవాలని చెబుతున్నారు. వీటితో పాటు పెరుగు, ఎండుద్రాక్ష వంటి ప్రోబయోటిక్స్ చర్మాన్ని రక్షించడంలో సహాయపడతాయి. రోజుకు కనీసం 8 గ్లాసుల గోరువెచ్చని నీటిని తాగడం వల్ల చర్మ సమస్యలు దరిచేరకుండా ఉంటాయి. స్కిన్ ఎలర్జీతో బాధపడుతేంటే జీవనశైలిలో కూడా కొన్ని రకాల మార్పులు చేసుకోవాలని నిపుణులు చెబుతున్నారు. తరచుగా మార్కెట్ లో లభించే కెమికల్ సబ్బులు లేదా క్రీముల వల్ల చర్మం ప్రమాదంలో పడుతుంది. కాబట్టి కఠినమైన సబ్బు మరియు డిటర్జెంట్ వాడకూడదు. సింథటిక్ దుస్తులను ధరించడం తగ్గించుకోవాలి. సూర్యరశ్మికి ఎక్కువసేపు ఎక్స్‌పోజ్ కాకుండా చూసుకోవాలి. మానసిక ఒత్తిడి కూడా చర్మం ఆరోగ్యంపై ప్రభావం చూపుతుంది కాబట్టి యోగా, మెడిటేషన్ వంటివి అలవాటు చేసుకోవాలి. తీసుకునే ఆహారంలో మార్పులు, జీవనశైలిలో మార్పులు చేసుకోవడం వల్ల చర్మ సమస్యలకు చెక్ పెట్టొచ్చు. నోట్: పైన తెలిపిన విషయాలు కేవలం ప్రాథమిక సమాచారం మేరకు మాత్రమే. ఆరోగ్యానికి సంబంధించి వైద్యుల సూచనలు పాటించడమే ఉత్తమం.

## మొబైల్ ఎక్కువగా వాడితే బ్రెయిన్ ట్యూమర్ వస్తుందా..

### నిపుణులు ఏం చెప్తున్నారంటే?



స్మార్ట్ ఫోన్ వాడకం అనేది రోజు రోజుకు పెరుగుతోంది. మొబైల్ లేకుండా ఎవరూ ఉండటం లేదు. ఉదయం లేచిన తర్వాత మొదలు, రాత్రి పడుకునే వరకు ఫోన్ చూస్తునే గడుపుతున్నారు.అయితే ఇలా పదే పదే ఫోన్ చూడటం వలన అనేక సమస్యలు ఎదురవుతాయి. ముఖ్యంగా ప్రస్తుతం బ్రెయిన్ ట్యూమర్ కేసులు అధికంగా పెరుగుతున్నాయి. అయితే స్మార్ట్ ఫోన్ అధికంగా చూడటం వలన బ్రెయిన్‌లో కణితిలు ఏర్పడి, బ్రెయిన్ ట్యూమర్ వచ్చే ఛాన్స్ అధికంగా ఉంది అంటున్నారు నిపుణులు.ఇంటర్నేషనల్ అసోసియేషన్ ఆఫ్ క్యాన్సర్ రిజిస్ట్రీస్ సంస్థ చెబుతున్న ప్రకారం మన దేశంలో బ్రెయిన్ ట్యూమర్ బారిన పడుతున్న వారిలో 24 వేల మంది ఏటా మరణిస్తున్నట్టు అంచనా. అలాగే ఏటా 50000 కొత్త కేసులు నమోదవుతూ వస్తున్నాయి. అయితే ఈ బ్రెయిన్ ట్యూమర్ రావడానికి అనేక కారణాలు ఉన్నా, అందులో మొబైల్ ఫోన్ కూడా ఒకటని సమాచారం. మెదడులో కణితులు ఎందుకు వస్తాయనేదానికి సరైన కారణాలు లేవు కానీ, రేడియేషన్‌కు తీవ్రంగా గురి కావడం వల్ల బ్రెయిన్ ట్యూమర్ వచ్చే అవకాశం ఉందంటున్నారు నిపుణులు. మొబైల్ ఫోన్ వినియోగం వల్ల కూడా బ్రెయిన్ ట్యూమర్ వచ్చే ప్రమాదం ఉందనే వాదన ఉంది. కేవలం ఫోన్ వల్లే బ్రెయిన్లో ట్యూమర్లు వస్తాయి అనడానికి ఇంకా సరైన ఆధారం లభించలేదు. కానీ ఫోన్ వాడకం మాత్రం మానసిక ఆరోగ్యాన్ని, శారీరక ఆరోగ్యాన్ని కూడా చెడగొడుతుందని మాత్రం అధ్యయనకర్తలు చెబుతున్నారు.

## రోజులో ఎక్కువసేపు కూర్చొనే ఉంటున్నారా..?

**ప్రస్తుత డిజిటల్ ప్రపంచంలో చాలామంది ఆటలు ఆడటమే మానేశారు. చదువుకునేవారు, ఉద్యోగాలు చేసే వారు కూడా శారీరక శ్రమకు ఎక్కువగా ప్రాధాన్యత ఇవ్వడం లేదు. రోజంతా కూర్చొనే సమయం గడిపేస్తున్నారు. ఇలాంటి పేలవమైన జీవనశైలితో శారీరక, మానసిక ఆరోగ్యం తీవ్రంగా దెబ్బతింటుంది. ప్రపంచవ్యాప్తంగా జనాభాలో సగానికి పైగా రోజూ ఆరు గంటల కంటే ఎక్కువసేపు కూర్చుంటారని అంచనా, ఇది స్వల్పకాలిక, దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలను కలిగిస్తుంది. ఎక్కువసేపు కూర్చుని పనులు చేసే వారికి 5 ప్రాణాంతకమైన అనారోగ్యాలు తలెత్తే ప్రమాదం ఉంది. అవేవో తెలుసుకుందాం.**

**శారీరక ఆరోగ్య ప్రమాదాలు**



రోజులో ఎలాంటి శారీరక శ్రమ చేయకపోతే ఊబకాయం, టైప్-2 మధుమేహం, ఎర్లీ డెత్, గుండె జబ్బుల రిస్క్ పెరుగుతాయి. మానవ శరీరం నిత్యం కదిలేలాగా నిర్మితమైంది. ఎముకలు, కండరాలు, కీళ్ళు అన్నీ కలిసి పనిచేస్తూ నడవడం, పరిగెత్తడం, దూకడం, ఈత కొట్టడం వంటి వివిధ యాక్టివిటీస్‌కి అనువుగా ఉంటాయి. రోజంతా నిలబడి లేదా చురుకుగా ఉండటం వల్ల గుండె పనితీరు, డైజెషన్ హెల్త్, మొత్తం ఎనర్జీ లెవెల్స్ మెరుగుపడతాయి. శారీరక శ్రమ ఎముకల బలాన్ని కాపాడుకోవడానికి ఎంతో అవసరం.

**మానసిక ఆరోగ్య ప్రమాదాలు**

రోజులో ఎటూ కదలకుండా కూర్చొని ఉండే వారికి మానసిక సమస్యలు వచ్చే ముప్పు కూడా ఎక్కువ. ఎక్కువసేపు కూర్చోవడం వల్ల నిరాశ, ఆందోళన పెరిగిపోతాయని అధ్యయనాలు సూచిస్తున్నాయి. సాధారణంగా శారీరకంగా చురుకుగా ఉంటే ఎన్నో మానసిక ఆరోగ్య ప్రయోజనాలు లభిస్తాయి. ముఖ్యంగా ఒత్తిడి తగ్గుతుంది, మూడ్ ఇంప్రూవ్ అవుతుంది, మెమరీ పవర్ ఇంక్రీజ్ అవుతుంది, ఆత్మవిశ్వాసం పెరుగుతుంది. చక్కగా నిద్ర పడుతుంది. అదే పేలవమైన జీవన శైలిని అవలంబిస్తే ఆ ప్రయోజనాలన్నీ అందుకోలేం.

**ప్రమాదాలు**

జస్ట్ స్టాండ్ (జీబర్ ఙ్ఖఅఎ) అనే సంస్థ కూర్చోవడం కారణంగా ఆరోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదాన్ని వర్గీకరించింది. అవేంటంటే..

తక్కువ ప్రమాదం: రోజుకు 4 గంటల కంటే తక్కువ కూర్చోవడం
ఓ మోస్తారు ప్రమాదం: రోజుకు 4-8 గంటలు కూర్చోవడం
అధిక ప్రమాదం: రోజుకు 8-11 గంటలు కూర్చోవడం
చాలా ఎక్కువ ప్రమాదం: రోజుకు 11 గంటల కంటే ఎక్కువ కూర్చోవడం

సెంటర్స్ ఫర్ డిసీజ్ కంట్రోల్ అండ్ ప్రివెన్షన్ (%జణజ%) పూర్ లైఫ్‌స్టైల్‌తో సంబంధం ఉన్న కొన్ని ఆరోగ్య ప్రమాదాలను తగ్గించుకోవడానికి వారానికి కనీసం 150 నిమిషాల మోడరేట్ ఫిజికల్ యాక్టివిటీలో పాల్గొనాలని సూచించింది.

**ఆరోగ్య సమస్యలు**

బరువు పెరగడం : రోజంతా కూర్చొని పని చేసే వారి శరీరంలో లిపోప్రొటీన్ లిపేస్ వంటి అణువుల విడుదల తగ్గుతుంది. సాధారణంగా ఈ అణువులు కొవ్వులు, చక్కెరలను ప్రాసెస్ చేస్తాయి. ఇవి తగ్గితే బరువు పెరిగే అవకాశం ఎక్కువ. ముఖ్యంగా పొత్తికడుపు చుట్టూ కొవ్వు పేరుకు పోతుంది. ఫలితంగా మెటబాలిక్ సిండ్రోమ్ ప్రమాదం పెరుగుతుంది.

మధుమేహం : ఎక్కువ కూర్చునే వారికి మధుమేహం వచ్చే ప్రమాదం 112% ఎక్కువ. తక్కువ వ్యవధిలో బెడ్ రెస్ట్ తీసుకున్నా సరే ఇన్సులిన్ రెసిస్టెన్స్ పెరగవచ్చు, ఇది మధుమేహానికి దారితీస్తుంది.

రక్తపోటు : ఆఫీసులో పని చేసేవారు ఎక్కువగా కూర్చుంటుంటారు. అయితే దీనివల్ల హైబీపీ సమస్య తెలిత్తే ప్రమాదం ఉందని పరిశోధనలు హెచ్చరిస్తున్నారు, కొందరు ఉద్యోగుల హైపర్‌టెన్షన్ స్థాయిలు 2కి (140/90 %ఎఎన్ఙ% కంటే ఎక్కువ) చేరుకున్నా ఆశ్చర్యపోనక్కర్లేదని అంటున్నారు.

క్యాన్సర్ : ఎక్కువసేపు కూర్చుంటే ఊపిరితిత్తులు, గర్భాశయం, పెద్దపేగు క్యాన్సర్లతో సహా కొన్ని క్యాన్సర్ల ప్రమాదం చాలా పెరుగుతుంది.

**మానసిక సమస్యలు**

ఎక్కువసేపు కూర్చోవడం వల్ల డిప్రెషన్, ఆందోళన వచ్చే ప్రమాదం ఉంది. ఇలాంటి సమస్యలను అధిగమించడానికి ఈరోజు ఎక్సర్‌సైజు చేయడం తక్కువసేపు కూర్చోవడం ముఖ్యం.

# బిజినెస్ వాయిస్

## అతి తక్కువ వడ్డీకే పర్సనల్ లోన్లు..

### ఈ బ్యాంకుల్లో ప్రాసెసింగ్ ఫీజు కూడా తక్కువే..




అత్యవసర పరిస్థితుల్లో ఆర్థిక వెసులుబాటును కల్పించేవి పరసల్ లోన్లు(వ్యక్తిగత రుణాలు). బయటి వ్యక్తుల వద్ద అప్పులు చేయకుండా బ్యాంకులో ఎటువంటి తనఖా లేకుండా మంజూరయ్యే లోన్లు ఇవి. ఈ రుణాలు మీ ఊహించని ఖర్చులను కవర్ చేస్తాయి. ఎటువంటి పత్రాలు కూడా అవసరం లేదు. అయితే దీనిలో వడ్డీ మాత్రం మిగిలిన రుణ రకాలతో పోల్చితే అధికంగా ఉంటాయి. ఎందుకంటే వీటిని అసురక్షిత రుణాలుగా బ్యాంకర్లు వర్గీకరిస్తారు. క్రెడిట్ కార్డు రుణాలతో పోల్చితే మాత్రం తక్కువ వడ్డీ రేట్లే ఉంటాయి. వీటిల్లో వడ్డీ రేట్లు అన్ని బ్యాంకుల్లో ఒకలా ఉండవు. అలాగే వ్యక్తులను బట్టి కూడా మారుతుంటాయి. రుణ గ్రహీతల వయస్సు, వారి క్రెడిట్ చరిత్ర, నెలవారీ ఆదాయం, ఇప్పటికే ఉన్న రుణాలు, మొత్తం ఆర్థిక పరిస్థితి, యజమాని వర్గం (ఎంఎన్సీ/ ప్రభుత్వం/ రక్షణ, మొదలైనవి)ను బట్టి మారుతుంటుంది. అదే సమంలో మీ క్రెడిట్ స్కోర్ ఎంత ఎక్కువగా ఉంటే, అంత తక్కువకు మీరు రుణాలు పొందుకునే అవకాశం ఉంటుంది. ప్రస్తుతం అందుబాటులో ఉన్న డేటా ప్రకారం(మార్చి 13, 2024 నాటికి) ఈ పర్సనల్ లోన్లపై హెచ్డీఎఫ్సీ బ్యాంక్ అతి తక్కువ వడ్డీ రేటు 10.50% అందిస్తోంది. మిగిలిన బ్యాంకులలో వడ్డీ రేట్లు ఎలా ఉన్నాయో తెలుసుకుందాం..

హెచ్‌డీఎఫ్సీ బ్యాంక్.. ఈ బ్యాంక్ అత్యల్ప వడ్డీ రేటు అందిస్తోంది. ఏడాదికి 10.50శాతం నుంచి వడ్డీ రేటు ప్రారంభమవుతుంది. 5 సంవత్సరాల కాలవ్యవధిలో రూ. 5 లక్షల రుణ మొత్తానికి ఈఎంఐ రూ. 10,747 నుంచి ప్రారంభమవుతుంది. రూ. 1 లక్షకు, ఇది రూ. 2,149 నుంచి ప్రారంభమవుతుంది. ప్రాసెసింగ్ ఫీజు రూ. 4,999గా వరకు ఉంటుంది.

టాటా క్యాపిటల్.. టాటా క్యాపిటల్ వడ్డీ రేట్లు సంవత్సరానికి 10.99% నుంచి ప్రారంభమవుతాయి. 5 సంవత్సరాలకు రూ. 5 లక్షల రుణం కోసం ఈఎంఐ రూ. 10,869 నుంచి ప్రారంభమవుతాయి. రూ. 1 లక్షకు ఈఎంఐ రూ. 2,174 నుంచి ప్రారంభవుతుంది. ప్రాసెసింగ్ రుసుము లోన్ మొత్తంలో 5.5% వరకు ఉంటుంది.

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా.. ఈ బ్యాంక్ సంవత్సరానికి 11.15% నుంచి 15.30% వరకు వడ్డీ రేట్లకు పర్సనల్ లోన్ అందిస్తుంది. రూ. 5 లక్షల రుణానికి ఈఎంఐ రూ. 10,909 నుంచి రూ. 11,974 వరకు, రూ. 1 లక్షకు రూ. 2,182 నుంచి రూ. 2,395 వరకు ఉంటుంది. ప్రాసెసింగ్ రుసుము 1.5% వరకూ ఉంటుంది, కనిష్టంగా రూ. 1,000, గరిష్టంగా రూ. 15,000 వరకూ వసూలు చేస్తారు.

ఐసీఐసీఐ బ్యాంక్.. ఈ బ్యాంక్ వడ్డీ రేట్లు సంవత్సరానికి 10.65% నుంచి ప్రారంభమవుతాయి. 5 సంవత్సరాలలో రూ. 5 లక్షల రుణ మొత్తానికి, ఈఎంఐ రూ. 10,784 నుంచి ప్రారంభమవుతాయి. అదే రూ. 1 లక్షకు, ఇది రూ. 2,157 నుంచి ప్రారంభమవుతుంది. ప్రాసెసింగ్ ఫీజు లోన్ మొత్తంలో 2.50% వరకు ఉంటుంది.

బ్యాంక్ ఆఫ్ బరోడా.. దీనిలో వడ్డీ రేట్లు సంవత్సరానికి 11.05% నుంచి 18.75% మధ్య మారుతూ ఉంటాయి. రూ.5 లక్షల రుణానికి ఈఎంఐ రూ.10,884 నుంచి రూ.12,902 వరకు, రూ.1 లక్షకు రూ.2,177 నుంచి రూ.2,580 వరకు ఉంటుంది. ప్రాసెసింగ్ ఫీజు కనిష్టంగా రూ. 1,000, గరిష్టంగా రూ. 10,000తో 2% వరకు ఉంటుంది.

యాక్సిస్ బ్యాంక్.. యాక్సిస్ బ్యాంక్ వార్షిక వడ్డీ రేట్లను 10.49% నుంచి అందిస్తుంది. 5 సంవత్సరాలలో రూ. 5 లక్షల రుణం కోసం ఈఎంఐ రూ. 10,744 నుంచి ప్రారంభమవుతాయి. రూ. 1 లక్షకు ఇది రూ. 2,149 నుంచి ప్రారంభమవుతాయి. ప్రాసెసింగ్ ఫీజు లోన్ మొత్తంలో 2% వరకు ఉంటుంది.

కోటక్ మహీంద్రా బ్యాంక్.. దీనిలో వడ్డీ రేట్లు సంవత్సరానికి 10.99% నుంచి ప్రారంభమవుతాయి. 5 సంవత్సరాలకు రూ. 5 లక్షల రుణం కోసం ఈఎంఐ రూ. 10,869 నుంచి ప్రారంభమవుతుంది. రూ. 1 లక్షకు ఇది రూ. 2,174 నుంచి ప్రారంభమవుతుంది. ప్రాసెసింగ్ ఫీజు లోన్ మొత్తంలో 3% వరకు ఉంటుంది.

బ్యాంక్ ఆఫ్ ఇండియా.. ఈ బ్యాంక్ లో సంవత్సరానికి 10.75% నుంచి 14.75% వరకు వడ్డీ రేట్లను అందిస్తుంది. రూ.5 లక్షల రుణం కోసం ఈఎంఐ రూ.10,809 నుంచి రూ.11,829 వరకు ఉంటుంది. రూ.1 లక్షకు రూ.2,162 నుంచి రూ.2,366 వరకు ఉంటుంది. ప్రాసెసింగ్ ఫీజు గరిష్టంగా రూ. 5,000 వరకూ ఉంటుంది సాధారణంగా రుణమొత్తంలో 1% తీసుకుంటారు.

కెనరా బ్యాంక్.. ఈ బ్యాంక్లో వడ్డీ రేట్లు సంవత్సరానికి 10.95% నుంచి 16.40% మధ్య మారుతూ ఉంటాయి. రూ.5 లక్షల రుణానికి ఈఎంఐ రూ.10,859 నుంచి రూ.12,266 వరకు, రూ.1 లక్షకు రూ.2,172 నుంచి రూ.2,453 వరకు ఉంటుంది. ప్రాసెసింగ్ ఫీజు 0.50%, గరిష్టంగా రూ. 2,500గా ఉంటుంది.

పంజాబ్ నేషనల్ బ్యాంక్.. ఈ బ్యాంక్ లో సంవత్సరానికి 10.40% నుంచి 17.95% వరకు వడ్డీ రేట్లు అందిస్తుంది. రూ.5 లక్షల రుణానికి ఈఎంఐ రూ.10,772 నుంచి రూ.12,683 వరకు, రూ.1 లక్షకు రూ.2,144 నుంచి రూ.2,537 వరకు ఉంటుంది. ప్రాసెసింగ్ ఫీజు రుణ మొత్తంలో 1% వరకు ఉంటుంది.

## అమెజాన్ సమ్మర్ స్పెషల్

### ఈ టోపీలతో మండే ఎండలో చల్లగా ఉండొచ్చు!



సమ్మర్ స్టార్ట్ అయ్యింది. మార్చి నెల ప్రారంభం నుంచే ఎండలు దంచికొడుతున్నాయి. దీంతో ప్రజలు బయటకు రావడానికే భయపడిపోతున్నారు. కానీ ముఖ్యమైన పనుల కోసం తప్పనిసరిగా బయటకు రావాల్సి వస్తుంది.

అంతే కాకుండా కొంత మంది,ర్యాపిడో, ఓలా , స్విగ్గీ, డెలివరీ బాయ్స్ బైక్ పై ఎక్కువగా కనిపిస్తుంటారు. ఎంత ఎండ ఉన్నా వారు వారి పనిచేసుకుంటూ కనిపిస్తారు. అయితే అలాంటి వారు ఎండ నుంచి తమను కాపాడుకోవడానికి క్యాప్స్ వాడుతుంటారు. కాగా, అలాంటి వారి కోసం ఫ్యాన్ క్యాప్స్ అందుబాటులో ఉన్నాయి. ఇక వీటిని అమెజాన్ సంస్థ చాలా తక్కువ ధరలో తన వినియోగదారులకు అందిస్తుంది. ఇక వాటికి ఎంత ధర ఉందో ఒక లుక్ వేద్దాం.

ఫేస్ కూలింగ్ క్యాప్ : ఎండ నుంచి కాపాడుకోవడానికి,ఫేస్ కూలింగ్ క్యాప్ అనేది చాలా బాగుంటుది. యూఎస్‌బీ రీఛార్జబుల్‌తో వచ్చే ఈ క్యాప్‌ను ఒక్కసారి ఫుల్ చార్జ్ చేస్తే 3 గంటలు పనిచేస్తుంది. ఇది మండుటెండల్లో కూడా చల్లటి గాలిని అందిస్తాయి. ఇక ఈ ఫ్యాన్ ధర అమెజాన్‌లో 692కి అందుబాటులో ఉంది.

పోర్టబుల్ ఫ్యాన్ : కాటన్‌తో తయారు చేసిన ఈ ఫ్యాన్ చూడటానికి స్టైలిష్ లుక్‌లో చాలా బాగుంటుంది. ఎండలో ఎక్కువ సేపు పని చేసేవారికి ఇది బెస్ట్ ఆప్షన్. ఇక ఈ ఫ్యాన్ ధర అమెజాన్‌లో రూ.899కి లభిస్తుంది.

ఎలక్ట్రిక్ ఫ్యాన్ క్యాప్ : ఈ ఫ్యాన్‌పై అమెజాన్ బంపర్ ఆఫర్ ప్రకటించింది. దీని అసలు ధర 1099కాగా, ఆఫర్‌లో భాగంగా ఇది 599కే అందుబాటులో ఉంది. మూడు లెవల్స్‌లో ఫ్యాన్ స్పీడ్‌ను అడ్జెస్ట్ చేసుకోవచ్చు. యూఎస్‌బీ కేబుల్‌తో ఛార్జింగ్ చేసుకోవచ్చు. ఇక ఇదే కాకుండా ఇంకా రకరకాల డిజైన్‌తో ఫ్యాన్ క్యాప్స్ అమెజాన్‌లో అందుబాటులో ఉన్నాయి. చిన్న పిల్లలను ఎండ వేడి నుంచి కాపాడటానికి కూడా చిల్డ్రన్ ఫ్యాన్ క్యాప్స్ అందుబాటులో ఉన్నాయి. కాగా, సమ్మర్ వేడి నుంచి బయటపడటానికి మీకు నచ్చిన ఫ్యాన్ క్యాప్‌ను కొనుగోలు చేయండి. చల్లగా ఉండండి.

# విశ్వం వాయిస్

అవినీతిపై- అక్షరసమరం...



కాకినాడ తూర్పు గోదావరి
డా బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ

గురువారం 21 మార్చి 2024

04

www.viswamvoice.com


# ఎపిక్ కార్డు తో పాటు 12 రకాల ఇతర గుర్తింపు కార్డుల ద్వారా ఓటు హక్కు వినియోగించుకోవచ్చు

## జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా



**అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్**

ఓటరు గుర్తింపు కార్డు (ఎపిక్ కార్డు) కి ప్రత్యామ్నాయంగా 12 రకాల ఇతర గుర్తింపు కార్డులను చూపించి తమ ఓటు హక్కు వినియోగించుకోవచ్చని జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి హిమాన్షు శుక్లా బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. లోక్ సభ , ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు 2024 లో ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకునేందుకు ఎపిక్ కార్డులు(ఓటరు గుర్తింపు కార్డులు) ఉన్నవారు ఆ కార్డులను పోలింగ్ కేంద్రాలకు తీసుకువచ్చి తమ ఓటు వినియోగించుకోవాలన్నారు. ఏపీ కార్డులు తీసుకు రాలేని పక్షంలో ఎన్నికల జాబితా లో పేర్లు నమోదైన ఓటర్లు 12 రకాల ఇతర గుర్తింపు కార్డులలో కూడా ఏదో ఒక కార్డు తీసుకువచ్చి ఓటు హక్కు వినియోగించుకోవచ్చని ఆయన పేర్కొన్నారు.

12 రకాల ఇతర గుర్తింపు కార్డులు, ఆధార్ కార్డు, ఎంఎన్ఆర్ ఈ జిఎ జాబు కార్డు, బ్యాంకులు లేదా పోస్ట్ ఆఫీసులు జారీ చేసిన ఫోటోతో కూడిన పాస్ పుస్తకాలు(పాస్ బుక్), కార్మిక మంత్రిత్వ శాఖ జారీ చేసిన హెల్త్ ఇన్సూరెన్స్ స్మార్ట్ కార్డు

డ్రైవింగ్ లైసెన్స్, పాన్ కార్డు, ఎన్ పి ఆర్ కింద ఆర్.జి ఇ జారీ చేసిన స్మార్ట్ కార్డు, ఇండియన్ పాస్ పోర్టు, ఫోటోతో ఉన్న పెన్షన్ డాక్యుమెంట్, కేంద్ర/రాష్ట్ర ప్రభుత్వాలు, ప్రభుత్వ రంగ సంస్థలు, పబ్లిక్ లిమిటెడ్ కంపెనీలు జారీ చేసిన ఉద్యోగ గుర్తింపు కార్డులు, ఎంపీ, ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలకు జారీ చేయబడిన అధికారిక గుర్తింపు కార్డులు, సామాజిక న్యాయం మరియు సాధికారత మంత్రిత్వ శాఖ జారీ చేసిన దివ్యాంగుల గుర్తింపు కార్డు, ఓటరు గుర్తింపు కార్డు(ఎపిక్ కార్డు) కార్డులో స్పెల్లింగ్ తప్పులు ఉన్నా ఆ ఓటరు నిజమైన ఓటరేనని నిర్ధారించుకున్న తర్వాత ఓటు వేయడానికి అనుమతి ఇస్తారన్నారు. ఓటు వేసే పోలింగ్ స్టేషన్ ఎన్నికల జాబితాలో తమ ఓటు కలిగిన ఓటర్లు.. మరొక అసెంబ్లీ నియోజకవర్గ ఎన్నికల రిజిస్ట్రేషన్ అధికారి జారీ చేసిన ఎపిక్ కార్డు ద్వారా కూడా ఓటు వేయడానికి అనుమతి ఇస్తారన్నారు. ఒకవేళ ఓటరు గుర్తింపు కార్డులో ఫోటో తప్పుగా ఉంటే మాత్రం ఇతర 12 రకాల గుర్తింపు కార్డుల లో ఏదో ఒకటి చూపి ఓటు వేయొచ్చన్నారు. ఓటర్ల జాబితాలో నమోదైన ఓవర్సీస్ ఓటర్లు ఒరిజినల్ పాస్ పోర్టు ని గుర్తింపు గా చూపించి మాత్రమే ఓటు వేయొచ్చన్నారు. ఇతర గుర్తింపు కార్డులు అనుమతించబడవన్నారు.

# భారత అంతరిక్ష పరిశోధనకు స్పార్క్ సంస్థ ఎంపిక



**ఏలేశ్వరం: మార్చి 20 :విశ్వం వాయిస్ న్యూస్...**

ఏలేశ్వరం:ఇండియన్ స్పేస్ రీసెర్చ్ ఆర్గనైజేషన్ (ఇస్రో) డిపార్ట్మెంట్ ఆఫ్ స్పేస్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా రిజిస్టర్డ్ స్పేస్ ట్యూటర్ ప్రోగ్రామ్ అనే ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రారంభించింది. స్పార్క్ ఫౌండేషన్ అంతరిక్ష విద్య భాగ్యస్వాములుగా ఎంపికయ్యారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి మొట్టమొదటి శాస్త్రీయ సాంకేతిక అంతరిక్ష సంస్థగా ఎంపికయ్యారు.అలాగే మన కాకినాడ జిల్లాకు చెందడం మరింత ఆనందకరం,అంతరిక్ష, సాంకేతిక విద్య కోసం కృషి చేస్తున్న ఏకైక సంస్థగా ఇప్పటికే చాలా రికార్డులు సాధించారు.ఇప్పటికే మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మొట్టమొదటి సైన్స్ ఇంక బెటర్ ప్రాజెక్టు స్థాపించారు.అంతరిక్ష విజ్ఞాన రంగంలో విద్యార్థులను ప్రేరేపించగల మార్గదర్శకత్వం చేయగల అంతరిక్ష విద్యావేత్తల సమూహాన్ని సృష్టించడం లక్ష్యంగా పెట్టుకుంది, సమాజంలో అంతరిక్ష విద్యలో సమర్థవంతంగా నిమగ్నం చేయడంలో వారికి సహాయపడుతుంది.యువతలోఅంతరిక్షశాస్త్రంసాంకేతికతపై ఆసక్తిని రేకెత్తించడం మా ప్రధాన లక్ష్యం.చిన్న వయస్సు నుండి గ్రామీణ,సెమీ-అర్బన్ ప్రాంతాల నుండి ప్రతిభను పెంపొందించడం మా లక్ష్యం, వారికి అవసరమైన అంతరిక్ష సాంకేతికతను అందించడం, తద్వారా వారు భారతదేశాన్ని ఆధునికత దశలో తీసుకువెళ్లడానికి కృషి చేస్తున్నారు.కాకినాడ జిల్లా ఎస్పీ ఎస్ సతీష్ కుమార్ ఐపీఎస్ చేతుల మీదుగా స్పార్క్ ఫౌండేషన్ చైర్మన్ ఎస్. సాయి సందీప్ కి చిరు సన్మానం.స్పార్క్ ఇన్నోబైట్ ప్రాజెక్టును వారి చేతుల మీదుగా ప్రారంభించారు. అలాగే ఇస్రో స్పార్క్ ఇన్నోబైట్ డైరెక్టర్ ఎస్.సాయి ప్రదీప్ కి సర్టిఫికేషన్ అందజేశారు.ఎస్పీ మాట్లాడుతూ మన జిల్లాకు మన రాష్ట్రానికి మంచి గుర్తింపు తెచ్చినందుకు అభినందనలు తెలియజేశారు ప్రతి యువత ఇటువంటి మంచి ఆధునికత మరియు సాంకేతిక దశలో వెళ్లాలని తెలియజేశారు.ఇటువంటి వారిని ఆదర్శంగా తీసుకొని సమాజానికి సహాయపడాలని స్పార్క్ బృందాన్ని మెచ్చుకున్నారు. వీటితోపాటు సైబర్ ప్రో లాక్ పోస్టర్ను ఎస్పీ చేతుల మీదుగా ఆవిష్కరించారు,ఈ కార్యక్రమంలో స్పార్క్ కోఆర్డినేటర్స్ రవి, దీపిక,నవనీత్ ,స్నిగ్ధ తదితరులు పాల్గొన్నారు.

# మోరంపూడి ఫ్లై ఓవర్ గడ్డర్ల ఏర్పాటు..

## - పనులు పర్యవేక్షించిన ఎంపీ భరత్



**రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ న్యూస్:**

రాజమండ్రి నగరంలోని మోరంపూడి జంక్షన్ వద్ద నిర్మిస్తున్న ఫ్లై ఓవర్ బ్రిడ్జి నిర్మాణ పనులు కీలక దశకు చేరుకున్నాయి. బ్రిడ్జి నిర్మాణంలో అత్యంత ప్రధాన ఘట్టం కుడి, ఎడమల వంతెనలను అనుసంధానం చేస్తూ ఏర్పాటు చేసే గడ్డర్లను బుధవారం రాత్రి అమర్చారు. భారీ వాహనాలపై గడ్డర్లను బ్రిడ్జి నిర్మాణ స్థలానికి తీసుకొచ్చి క్రేన్ల సహాయంతో గడ్డర్లను అమర్చారు. మోరంపూడి ఫ్లై ఓవర్ బ్రిడ్జి నిర్మాణ పనులను అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్న రాజమండ్రి ఎంపీ మార్గాని భరత్ రామ్ గడ్డర్ల ఏర్పాటు సమయంలో అక్కడే ఉండి పర్యవేక్షించారు. విశాఖ, విజయవాడ వైపు నుండి వచ్చే వాహనాలకు ఎటువంటి ఇబ్బందీ కలగకుండా భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసి ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా చూశారు.

# ఇంటి నుంచే వికలాంగ, వృద్ధుల ఓటింగ్ ...!

## - రీసర్వే డిప్యూటీ తాసిల్దార్ కార్తీక్



**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్ :**

పోలింగ్ కేంద్రాలకు వచ్చి ఓటు హక్కును వినియోగించుకోలేని దివ్యాంగులు, వయో వృద్ధులకు భారత ఎన్నికల సంఘం ఇంటి నుంచే ఓటింగ్ సదుపాయాన్ని కల్పించిందని శంఖవరం మండలం రీసర్వే డిప్యూటీ తాసిల్దార్ కార్తీక్ తెలిపారు.ఇంటి వద్ద నుంచే వికలాంగులు, వృద్ధులు ఓటింగ్ వేసే (హోం ఓటింగ్) విధానానికి ముందు ప్రభుత్వ శాఖాపరంగా నిర్వహించాల్సిన పూర్వ ప్రక్రియపై కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరం మండలం బిఎల్ఓలకు స్థానిక మండల ప్రజా పరిషత్తు అభివృద్ధి కార్యాలయంలో బుధవారం అవగాహన సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బిఎల్ఓలకు రీసర్వే డిప్యూటీ తాసిల్దార్ కార్తీక్ పలు అంశాలను వివరించారు. ఈ 2024 మే నెలలో జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో 85 సంవత్సరాలు పైబడిన వృద్ధులు, 40 శాతం పైబడి అంగ వైకల్యం ఉన్న విభిన్న ప్రతిభావంతులు తమ ఇంటి వద్ద నుండే వారి అమూల్యమైన ఓటు హక్కును వినియోగించు కోవచ్చని శంఖవరం మండలం రీసర్వే డిప్యూటీ తాసిల్దార్ కార్తీక్ తెలిపారు. బీఎల్వోల ద్వారా 12డీ ఫారాలను నోడల్ అధికారులు నియోజకవర్గం వారీగా స్వీకరిస్తున్నారని తెలిపారు. కేంద్ర ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం అర్హత కలిగిన వయోవృద్ధులు, వికలాంగులు ఇంటి వద్ద నుండే ఓటు హక్కును వినియోగించు కునేందుకు ఓటర్లు ముందుగా ఎన్నికల సంఘానికి దరఖాస్తు చేసుకోవాలనీ, అందుకు అవసరమైన 12 డి ఫారంలను ఓటర్లకు అందించి వాటిని సక్రమంగా పూర్తిచేసి ఆ దరఖాస్తులను అన్నింటినీ తిరిగి ఎన్నికల అధికారులకు అందించే బాధ్యత బిఎల్ఓలదేనని రీసర్వే డిప్యూటీ తాసిల్దార్ కార్తీక్ వివరించారు. అయితే ఇటువంటి సౌకర్యం ఉందని ఓటర్లకు బాగా అవగాహన కల్పించాలని సూచించారు. ఈ అవకాశాన్ని అర్హులైన అందరూ సద్వినియోగం చేసుకుని, పూర్తి స్థాయిలో పోలింగ్ జరిగేలా సహకరించాలని సిబ్బందిని కోరారు. ఇతర వృద్ధులు, వికలాంగులకు ఉచిత రవాణా సౌకర్యాన్ని కల్పించడం తోపాటు పోలింగ్ కేంద్రంలో ప్రత్యేక సదుపాయాలను ఏర్పాటు చేస్తున్నా మన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఓ. మురళి ప్రసాద్, సచివాలయాల కార్యదర్శులు కారుకొండ శ్రీనివాస్, జట్లా శివరామకృష్ణ, సరమర్ల సత్య వెంకట్, ఓగురు దుర్గాదేవి, వీఆర్వోలు ఉండ్రాసపు శ్రీనివాస్, వాడపల్లి ప్రసాద్, లోవరాజు, శ్రీరామ్, నరేష్, వీరలక్ష్మి, మహిళ పోలీసులు రజియా సుల్తానా బేగం, వెల్ఫేర్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

# మోరంపూడి ఫ్లైఓవర్ మరమ్మత్తు పనుల నిమిత్తం ట్రాఫిక్ డైవర్షన్ అమలు

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:**

రాజమహేంద్రవరం పట్టణ మరియు పరిసర ప్రాంత గ్రామ ప్రజలకు తూర్పు గోదావరి జిల్లా పోలీస్ వారి తరుపున విజ్ఞప్తి చేసింది. తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరం మోరంపూడి సెంటర్ లో ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మాణం లో ఉన్న కారణముగా మరియు మోరంపూడి సెంటర్ నుండి నామవరం వెళ్ళే రోడ్ లో ముఖ్యమైన ఫ్లై ఓవర్ పనుల నిమిత్తం రేపటి నుంచి 15 రోజుల పాటు మోరంపూడి సెంటర్ మీదుగా వచ్చే,వెళ్లే వాహనాలకు కొన్ని ట్రాఫిక్ డైవర్షన్ ఆంక్షలు విధించడం జరిగినది.




పై తెలిపిన సమయంలో ఈ క్రింది విధంగా ట్రాఫిక్ డైవర్షన్స్ అమలు జరుగును.

1)నామవరం నుండి మోరంపూడి సెంటర్ మీదుగా రాజమహేంద్రవరం టౌన్ లోనికి వచ్చే ద్విచేక్ర వాహనములు, ఆటోలు మరియు కారులు సాయినగర్ దుర్గమ్మ టెంపుల్ వద్ద కుడి ప్రక్కకు తిరిగి గాదాలమ్మ రోడ్ మీదుగా అప్సర లాడ్జ్ వద్ద నేషనల్ హైవే కి వెళ్ళవలెను.

2)సాయినగర్ దుర్గమ్మ టెంపుల్ కి ఎదురుగా ఉన్న రోడ్ మీదుగా, గంగిరెడ్ల కాలనీ మీదుగా హుకుంపేట సెంటరు కు వెళ్ళవలెను.

3)నామవరం నుండి వచ్చే బారీ వాహనములు సాయినగర్ హెచ్ పీ పెట్రోల్ బంక్ ఎదురుగా వున్న రోడ్ లో, గాదాలమ్మ రోడ్ మీదుగా నేషనల్ హైవే కి వెళ్ళవలెను.

4) అర్ టి సి బస్సు స్టాండ్ నుండి నామవరం వెళ్ళవలసిన వాహనములు, వి.ఎల్ పురం వినాయకుడి గుడి మీదుగా రైతు బజార్ సెంటర్, కవలగోయ్యి సెంటర్, నేషనల్ హైవే మీదుగా, నిమ్మకాయల మార్కెట్ రోడ్ (గాదాలమ్మ గుడి రోడ్) మీదుగా నామవరం వెళ్ళవలెను. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ..ద్విచక్ర వాహనాలు నడిపే వారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని రాంగ్ రూట్లో ప్రయాణించరాదని, రోడ్డు మధ్యలో ఉండే డివైడర్ల సందుల్లోంచి నుంచి రోడ్డు దాటడం చాలా ప్రమాదకరమని, తప్పనిసరిగా అందరూ ట్రాఫిక్ నియమాలు పాటించి తమ గమ్యస్థానాలను సురక్షితంగా చేరాలని సూచించారు. పై ట్రాఫిక్ డైవెర్సన్స్ ని రాజమహేంద్రవరం పట్టణ మరియు పరిసర ప్రాంత గ్రామ ప్రజలు గమనించి, తూర్పుగోదావరి జిల్లా పోలీసు వారికి సహకరించ వలిసినదిగా జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేసినారు.

ముఖ్య తెలిపేది:

నేషనల్ హైవే మీద విశాఖపట్నం నుండి విజయవాడ మరియు విజయవాడ నుంచి విశాఖపట్నం వైపు ప్రయాణించే వాహనాలకు ఎటువంటి ఆంక్షలు లేవు.

# ఎన్నికల నిబంధనలకు ఎవరైనా చట్టవిరుద్ధంగా ప్రవర్తించిన చట్టపరమైన చర్యలు..

## ఎంపీడీవో వెంకటలక్ష్మి..



**రాయవరం, విశ్వం వాయిస్ న్యూస్:**

ఎన్నికల నిబంధనలకు ఎవరైనా చట్టవిరుద్ధంగా ప్రవర్తించిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎంపీడీవో కే వెంకటలక్ష్మి పేర్కొన్నారు. మండల కేంద్రంలో ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు మండల కేంద్రం నుండి వచ్చి పోయే వాహనాలను పోలీసు ప్రత్యేక బృందంతో కలిసి ఎంపీడీవో కె వెంకటలక్ష్మి వాహనాలను తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ఎన్నికల నిబంధనలకు ఎవరైనా చట్టవిరుద్ధంగా ప్రవర్తించిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తనిఖీలు నిర్వహించి పోలీసులు, అధికారులు, ప్రత్యేక బృందాలకు సహకరించాలని అన్నారు. తనిఖీలు చేసే అధికారం మోడల్ అధికారిగా మాకు ఉందని తనిఖీలు చేసే సమయంలో ప్రజలందరూ సహకరించాలని అన్నారు. ఎవరైనా హద్దులు మీరితే ఎన్నికల కోడ్ కింద కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు ఈ తనిఖీలలో నియోజకవర్గము నుండి వచ్చిన స్పెషల్ బృందం మరియు మండల సిబ్బంది పాల్గొన్నారు.

# అధికారులు మా బ్రతుకు తెరువును కాపాడండి

- లాటరీవద్దు...మా దుకాణాలు మాకే కేటాయించాలి...
- లక్ష్మణరావుకు ఈ చేపల మార్కెట్ తో సంబంధం లేదు
- మా దుకాణాలు ఇవ్వకపోతే చావే గతి
- నక్కా నాగమ్మ అవేదన వ్యక్తం
- జాంపేట హెూల్ సేల్, రిటైల్ ఫిష్ మర్చంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు డిమాండ్



**రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ న్యూస్:**

స్థానిక జాంపేట చేపల మార్కెట్ లో లాటరీ ద్వారా దుకాణాలు కేటాయించవద్దని,ఎవరి దుకాణంవద్ద వారే వ్యాపారం చేసుకునే అవకాశం కల్పించాలని ది జాంపేట హెూల్ సేల్ రిటైల్ ఫిష్ మర్చంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు అధికారులకు విజ్ఞప్తి చేశారు. రాజమండ్రి ప్రెస్ క్లబ్ లో బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో అసోసియేషన్ అధ్యక్షుడు కోటేశ్వరరావు,వై.రమేష్,నక్కా నాగమ్మ తదితరులు మాట్లాడారు.జాంపేట చేపల మార్కెట్ గౌరవాధ్యక్షుడుగా చెప్పుకుంటున్న వెలమ లక్ష్మణరావుకు ఈ మార్కెట్ తో సంబంధంలేదని కోటేశ్వరరావు స్పష్టం చేశారు.అతను రాజకీయ పలుకుబడితో కులాలను రెచ్చగొట్టి మార్కెట్ లో నానా రభస చేస్తున్నాడని ఆరోపించారు.44 సంవత్సరాలుగా బెస్తా, శెట్టి బలిజ,ఎస్సీ ఎస్టీ వర్గాలకు చెందిన వారంతా ప్రశాంతంగా వ్యాపారాలు చేసుకుంటున్నామని తెలిపారు. సొసైటీ ద్వారా ఇసుక ర్యాంపు నిర్వహించిన వెలమ లక్ష్మణరావు కరోనా సమయంలో ఈ మార్కెట్ లోకి ప్రవేశించి కొన్ని దుకాణాలు ఆక్రమించాలని చూస్తున్నాడని మండిపడ్డారు.లక్ష్మణరావు, వెలమ లక్ష్మి, నిర్వహిస్తున్న మూడు సంఘాలు ఎక్కడో దూరంగా ఉన్నాయి తప్ప వాటితో జాంపేట చేపల మార్కెట్ కు సంబంధం లేదని కోటేశ్వరరావు,రమేష్ చెప్పారు.వారి కూడా వచ్చిన కొంతమంది చేపలు కోసే వారికి ఈ మార్కెట్ తో సంబంధం లేదన్నారు.కిలో చేపకాని, రొయ్యలు కాని చేయాలంటే కొనే ప్రజలు నుంచి తక్కువ చార్జీ వసూలు చేయాలని తాము సూచించామని కాదని వారు రూ.50 అంతకన్నా ఎక్కువ వసూలు చేస్తున్నారని ఆరోపించారు.వెలమ లక్ష్మణరావు ఇసుక ర్యాంపులో దొంగ ఇసుక విక్రయాలు చేయడంతో అతనిపై గతంలో కేసు నమోదు చేశారని, వికలాంగుల పేరుతో దుకాణాలు తీసుకుని అతనే నడుపుకుంటున్నాడని, ఇప్పుడు జాంపేట చేపల మార్కెట్ లో కొన్ని దుకాణాలు కొట్టేయాలని ఇంత అల్లరి చేస్తున్నాడని కోటేశ్వరరావు, రమేష్ ఆరోపించారు.నక్కా నాగమ్మ మాట్లాడుతూ తమ పెద్దల హయాం నుంచి వచ్చిన ఈ దుకాణాలవద్ద వ్యాపారం చేసుకునే అవకాశం తమకే ఇవ్వాలని కోరింది.వేరే వారికి కేటాయించి తన పొట్ట కొడితే పిల్లలతో సహా అక్కడే పెట్రోల్ పోసుకుని తగలెట్టుకుంటానని విలపించింది.విలేకరుల సమావేశంలో సి.హెచ్.సత్యనారాయణ, నాగు, నక్కా శీనమ్మ, సి.హెచ్.ఎల్లయ్య, కె.అశోక్,చిన్నారి దుర్గ, రమణమ్మ తదితరులు పాల్గొన్నారు.

గురువారం 21 మార్చి 2024
www.viswamvoice.com
విశ్వం వాయిస్



## తెలుగుదేశం పార్టీలో పలువురు చేరిక






**ఏలేశ్వరం మార్చ్ 20 :విశ్వం వాయిస్ న్యూస్...**

ఏలేశ్వరం: నగర పంచాయతీ పరిధిలోని 17వ వార్డుకు చెందిన సుమారు 100 కుటుంబాలు బుధవారం ప్రత్తిపాడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి వరుపుల సత్య ప్రభ రాజా సమక్షంలో పార్టీలో చేరారు. సత్య ప్రభ రాజా కండువా కప్పి పార్టీలో ఆహ్వానించారు.ఈ సందర్భంగా సత్యప్రభ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీకి ఆదరణ పెరుగుతుందని అందుకే వైసిపి పార్టీ వీడి తెలుగుదేశం పార్టీలోకి వలసలు కడుతున్నారని ఆమె అన్నారు. అంతేకాకుండా జగన్ ప్రభుత్వం రాక్షస పాలన కొనసాగిస్తుందని అందుకే ప్రజలు విస్మరించి తెలుగుదేశం పార్టీ గెలుపునకు కృషి చేస్తున్నారని రాబోయేది చంద్రన్న ప్రభుత్వం అని ఆమె అన్నారు. అనంతరం జనసేన,బిజెపి, తెలుగుదేశం పార్టీలు ఉమ్మడి అభ్యర్థినిగా నాకు అవకాశం కల్పించాలని ప్రతి ఒక్కరూ తమ విలువైన ఓటును నాకు వేసి ఎమ్మెల్యేగా గెలిపించాలని ఆమె అన్నారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు బోదిరెడ్డి గోపాలకృష్ణ, మూది నారాయణస్వామి,కోణాల వెంకటరమణ, స్థానిక కార్యకర్తలు షేక్ ఇమ్రాన్ ఖాన్, షేక్ నూరి, షేక్ బషీర్ అమ్మ, నీలం మణికంఠ, షేక్ మదీనా వాలి,రెహమాన్, షేక్ భవాని తదితర కార్యకర్తలు తెలుగుదేశం పార్టీ కండువా కప్పుకున్నారు.

## శ్రీ శ్రీ శ్రీ పాత సోమాలమ్మ అమ్మ వారి జాతర మహొత్సవాలు ఘనంగా ప్రారంభం

### - పంచామృతాలతో అమ్మవారికి అభిషేకం
### - ఆలయ ధర్మకర్త గొర్రెల సురేష్

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:**





రాజమహేంద్రవరం గ్రామ దేవత స్థానిక శ్రీ శ్రీ శ్రీ పాత సోమాలమ్మ అమ్మ వారి జాతర మహొత్సవాలు బుధవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. తెల్లవారుజామున 4 గంటలకు పంచామృతాలతో అమ్మవారికి అభిషేకం నిర్వహించిన అనంతరం ఆలయ ధర్మకర్త గొర్రెల సురేష్ దంపతులు ఉదయం 10 గంటల 8 నిముషాలకు కలశ స్థాపన చేసారు. వేద పండితుల మంత్రోచ్ఛారణలతో ఆలయ పరిసర ప్రాంతాలు ప్రతిధ్వనించాయి. వివిధ రకాల పుష్పాలు, విద్యుద్దీపాలతో ఆలయాన్ని అందంగా అలంకరించారు. బుధవారం నుంచి 5 రోజుల పాటు అమ్మవారు ప్రతీరోజు ఒకోరకమైన అలంకారంలో భక్తులకు బదర్శనమిస్తారు. జాతర మహొత్సవాల సందర్భంగా ఉదయం, సాయంత్రం అమ్మవారికి ప్రత్యేక కుంకుమ పూజలు నిర్వహిస్తున్నారు ఉత్సవాల తొలిరోజు శ్రీలక్ష్మీ గణపతి హొమాన్ని గొర్రెల గణేష్ దంపతుల చేతుల మీదుగా ఆలయ వేద పండితులు నిర్వహించారు. భక్తులు భారీగా తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని తీర్థ, ప్రసాదాలు స్వీకరించారు. లక్ష్మీ గణపతి హొమాన్ని దర్శించుకుని పూజా ద్రవ్యాలు సమర్పించారు. రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ మేడపాటి షర్మిళారెడ్డి, మాజీ డిప్యూటీ మేయర్ వాసిరెడ్డి రాంబాబు, గొర్రిపాటి చినబాబు, పిల్లి నిర్మల, గొర్రెల రమణి, రుత్తల బాలసరస్వతి, తోట సుబ్బారావు, తదితరులు అమ్మవారిని దర్శించుకున్న వారిలో ఉన్నారు. జాతర మహొత్సవాలు ప్రతీ ఏటా ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. ఉత్సవ కమిటీ సభ్యులు వై.ఫణికుమార్, కేలా వెంకట రమణ, కృష్ణమూర్తి, రామరాజు,పూడి ప్రకాష్,తలారి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## కిక్ బాక్సింగ్‌లో నన్నయకు కాంస్య పతకం

**రాజానగరం, విశ్వం వాయిస్ న్యూస్:**



ఆల్ ఇండియా యూనివర్సిటీస్ కిక్ బాక్సింగ్ ఛాంపియన్‌షిప్‌లో ఆదికవి నన్నయ యూనివర్సిటీ విద్యార్థి సిహెచ్ దినేష్ కాంస్య పథకాన్ని సాధించారని విసి ఆచార్య కె పద్మరాజు తెలిపారు. విశ్వవిద్యాలయంలో దినేష్ కు కాంస్య పతకాన్ని ప్రదానం చేసి అభినందించిన వీసీ పద్మరాజు వివరాలు తెలియజేశారు. మీరట్‌లోని స్వామి వివేకానంద సుభార్తి విశ్వవిద్యాలయంలో జరిగిన ఆల్ ఇండియా యూనివర్సిటీస్ జాతీయ కిక్ బాక్సింగ్ ఛాంపియన్‌షిప్‌లో సిహెచ్ దినేష్ కిక్ బాక్సింగ్ అథ్లెట్ 81 కేజీల బరువు విభాగంలో కాంస్య పతకాన్ని కైవసం చేసుకున్నారని చెప్పారు. దినేష్ ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం అనుబంధ కళాశాల అయిన రాజోలు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చదువుతున్నాడని తెలిపారు. ఎంతో కృషి పట్టుదలతో క్రీడల్లో రాణిస్తున్న గ్రామీణ యువతకు దినేష్ స్ఫూర్తిగా నిలవాలని సూచించారు. రిజిస్ట్రార్ ఆచార్య జి సుధాకర్ మాట్లాడుతూ భవిష్యత్తులో మరిన్ని విజయాలను సాధించాలని అభినందించారు. ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ బోర్డు సెక్రటరీ డాక్టర్ బి రామ్ గోపాల్, కర్నల్ సత్యనారాయణ, ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ బి. మధు కుమార్, రాజోలు కళాశాల ఇంగ్లీష్ లెక్చరర్ ఎన్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# పవన్ కల్యాణ్, ఉదయ శ్రీనివాసును గెలిపిద్దాం - జ్యోతుల శ్రీనివాస్

**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్**



ఈ 2024 సార్వత్రిక ఎన్నికల్లో జనసేన పార్టీ తరఫున కాకినాడ పార్లమెంటు నియోజకవర్గ నుంచి టీ టైమ్స్ వ్యాపార సంస్థ అధినేత, పిఠాపురం నియోజకవర్గం పార్టీ ఇంఛార్జి తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్ ను, పిఠాపురం నియోజకవర్గం శాసనస భ్యునిగా కొణెదల పవన్ కళ్యాణ్ ను అఖండ మెజారిటీతో గలిపించు కుందామని పిఠాపురం నియోజకవర్గం జనసేన నాయకుడు జ్యోతుల శ్రీనివాస్ పిలుపు నిచ్చారు. కాకినాడ జిల్లాలో జనసేన పార్టీ చాలా బలంగా ఉన్న కారణంగా పిఠాపురం నియోజవర్గం నుంచి జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ని 1,00,000 ఆధిక్యంతో గెలిపించు కోవడానికి జనసేన నాయకులు, జన సైనికులు, వీర మహిళలు, ప్రజలూ సిద్ధంగా ఉన్నారని శ్రీనివాస్ వెల్లడించారు. ఈ మేరకు ఉదయ్ శ్రీనివాస్ స్థానిక మీడియాకు బుధవారం ఓ పత్రికా ప్రకటన విడుదల చేశారు. పిఠాపురం నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు మంళగిరి జనసేన పార్టీ కార్యాలయంలో జనసేన పార్టీలో మంగళవారం చేరిన సందర్భంగా జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ ... కాకినాడ పార్లమెంటరీ నియోజకవర్గం నుంచి జనసేన, తెలుగుదేశం, భారతీయ జనతా పార్టీల ఉమ్మడి అభ్యర్థిగా తంగెళ్ళ ఉదయ శ్రీనివాస్ పోటీ చేస్తారని ప్రకటించడం శుభసూచకమని జ్యోతుల శ్రీనివాసు అన్నారు. ఎంపీగా తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్ ను, పిఠాపురం నియోజవర్గం శాసన సభ్యునిగా పవన్ కళ్యాణ్ లను అత్యధిక ఆధిక్యంతో గెలిపించు కోవలసిన కర్తవ్యం జనసేన నాయకులు, కార్యకర్తలు, జనసైనికులు, వీరమహిళలు, ప్రజలపై ఉన్నదని జ్యోతుల శ్రీనివాసు తెలిపారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అవినీతి రహిత పరిపాలన కోసం, ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలకుండా, నీతి నిజాయితీ వంతమైన పాలన అందించే రాజకీయ వ్యూహంతో బిజెపి, టిడిపి పార్టీలతో పవన్ కళ్యాణ్ ముందుకు వెళుతున్న ఈ తరుణంలో జనసేన నాయకులు, కార్యకర్తలు, జనసైనికులు, వీర మహిళలు కూడా పవన్ కళ్యాణ్ వ్యూహాన్ని అనుసరించాలని జ్యోతుల శ్రీనివాస్ కోరారు. పవన్ కళ్యాణ్ రాజకీయ వ్యూహం ప్రకారం ఈ పార్లమెంటు, అసెంబ్లీ ఎన్నికల్లో కాకినాడ పార్లమెంటరీ నియోజకవర్గంలో ఎంపీ అభ్యర్థిగా తంగెళ్ళ ఉదయ శ్రీనివాస్ ని అదే విధంగా కాకినాడ-2, పిఠాపురం శాసన సభానియోజకవర్గాల నుండి జనసేన అభ్యర్ధులను అలాగే పెద్దాపురం, జగ్గంపేట, ప్రత్తిపాడు, తుని అసెంబ్లీ నియోజకవర్గాల్లో తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్ధులను గెలిపించుకుని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జనసేన, తెలుగుదేశం, బిజెపి కూటమి ప్రభుత్వం, అదే విధంగా కేంద్రంలో మూడోసారి ఎన్డీయే కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేయడానికి తగిన ప్రోత్సాహం ఇవ్వాలని ఈ సందర్భంగా జ్యోతుల శ్రీనివాసు కోరారు.

# మార్గాని భరత్‌ను, గూడూరు శ్రీనివాస్‌లను గెలిపించండి

### - 29వ వార్డు చేరిక సభలో రౌతు పిలుపు

**రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ న్యూస్:**



రాజమండ్రి నగర అభివృద్ధికి అన్ని విధాలా కృషి చేసిన ఎంపీ మార్గాని భరత్ రామ్ ను ఈ ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గెలిపించాలని, అలాగే రాజమండ్రి పట్ల మంచి అవగాహన ఉన్న డాక్టర్ గూడూరు శ్రీనివాస్ ను ఎంపీ అభ్యర్థిగా గెలిపించాలని రుడా చైర్మన్ రౌతు సూర్యప్రకాశరావు పిలుపు నిచ్చారు.స్థానిక రౌతు తాతాలు కల్యాణ మండపం మొదటి అంతస్తులో బుధవారం మధ్యాహ్నం జరిగిన కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీకి చెందిన పలువురు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా రౌతు మాట్లాడుతూ భరత్ ఎంపీగా ఉండడం వల్ల పేదలకు 25 వేల ఇళ్లు మంజూరు అయ్యాయని తెలిపారు. తూర్పు కాపు సామాజిక వర్గానికి స్వేచ్ఛాయుతంగా ఓబీసీ సర్టిఫికెట్లు మంజూరు చేసేందుకు ఇప్పటికే ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి శాసనసభలో తీర్మానం చేసి, కేంద్ర ప్రభుత్వానికి పంపించారని, త్వరలోనే ఇది సాకారం అవుతుందని తెలిపారు. తూర్పు కాపుల అభివృద్ధికి పేపర్ మిల్లు ఎదురుగా ఆర్ అండ్ బి స్థలంలో తూర్పు కాపు విద్య విజ్ఞాన అభివృద్ధి సంఘం పేరుతో కమ్యూనిటీ హాలుకు ఎంపీ ల్యాడ్స్ నుంచి నిధులు మంజూరు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. భరత్ తాత గారు ఆరేపల్లి సుబ్బారావు మున్సిపల్ కమిషనర్ గా ఉన్నప్పుడు స్థానిక కొత్త పేట లో స్థలం ఇవ్వడం వల్ల రౌతు తాతాలు పేరిట కల్యాణ మండపం సాధ్యమైందని గుర్తు చేశారు. తూర్పు కాపు లు, ఇతర బీసీ సామాజికవర్గానికి వర్గీయుల కోసం పలు కల్యాణ మండపాల నిర్మాణానికి ఇప్పటికే మార్గాని భరత్ కోట్ల రూపాయల నిధులను మంజూరు చేశారని, ఇలాంటి అభివృద్ధి అంశాలను మళ్ళీ కొన సాగాలంటే మళ్ళీ మార్గాని భరత్ రామ్ నే ఎమ్మెల్యే గా గెలిపించాలని రౌతు కోరారు. సభకు యజ్జరపు మరిడయ్య అధ్యక్షత వహించారు.వైఎస్ ఆర్ కాంగ్రెస్ 29 వ వార్డు కో-ఆర్డినేటర్ కురుమిల్లి శాంతి స్వరూప్, అడిషనల్ కో-ఆర్డినేటర్ సేపేని మునీశ్వర రావు, కంది రాఘవ, పిల్లి శ్రీనివాస్,పాలిక శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# ఇదిగో నేను చేసిన అభివృద్ధి..

- ఇక మీరే తీర్పు చెప్పాలి
- నగరంలోని 32వ వార్డు జాంపేటలో ఎంపీ భరత్ పర్యటన

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:**



రాజమండ్రి నగరం అభివృద్ధిలో పరుగులు పెడుతోందని, ఎంపీ హొదాలో అన్ని రకాలుగా అభివృద్ధి చేశానని రాజమండ్రి ఎంపీ, సిటీ నియోజకవర్గ వైసీపీ అభ్యర్థి మార్గాని భరత్ రామ్ తెలిపారు. రేపు జరగబోయే ఎన్నికలలో ఎమ్మెల్యేగా గెలిపిస్తే మరింత అభివృద్ధి చేస్తానని ప్రజలకు చెబుతున్నారు. బుధవారం నగరంలోని 32వ వార్డు జాంపేట ఆజాద్ చౌక్ కనకదుర్గమ్మ ఆలయం నుంచి ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. వార్డు ఇన్చార్జి ముప్పన శ్రీను ఆధ్వర్యంలో ఈ కార్యక్రమంలో ఎంపీ పాల్గొని వార్డు సమస్యలేమైనా ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు సక్రమంగా అందుతున్నదీ లేనిదీ లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీ భరత్ మాట్లాడుతూ కరోనా కారణంగా రెండున్నర సంవత్సరాలు కేవలం ప్రజల ఆరోగ్య పరిరక్షణపైనే దృష్టి సారించాల్సి వచ్చిందన్నారు. మిగిలిన రెండున్నర సంవత్సరాలలో నగర రూపు రేఖలు మార్చామన్నారు. సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దామని చెప్పారు. కేవలం రూ.450 కోట్లతో నగరంలో ఎంత అభివృద్ధి చేశామో చూడండని..వివరాలతో కూడిన బ్రోచర్స్ ను ఎంపీ ప్రజలకు అందజేశారు. ఎంపీగా మీరు నాకిచ్చిన అవకాశంతో ఎంత మేర రాజమండ్రిని అభివృద్ధి చేయాలో చేశానని, ఎమ్మెల్యేగా గెలిపిస్తే మరింత అభివృద్ధి చేసి రాజమండ్రిని విశ్వ నగరంగా తీర్చిదిద్దుతానని చెప్పారు. రాష్ట్రంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అఖండ విజయం సాధించాలంటే జగనన్నకు మీ అందరి మద్దతు ఇవ్వాలని కోరారు. రాజమండ్రిలో నేను చేసిన అభివృద్ధిని చూసి ఎమ్మెల్యేగా గెలిపించాలని, అందుకు మీ అందరూ మద్దతిచ్చి ఆశీర్వదించాలని కోరారు. పలు చోట్ల మహిళలు ఎంపీ భరత్ కు హారతులిచ్చి పూలజల్లు కురిపిస్తూ తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో జాంపేట కోఆపరేటివ్ బ్యాంకు చైర్మన్ బొమ్మన జయకుమార్, నక్కా శ్రీనగేష్, వార్డు ప్రముఖులు, పార్టీ నేతలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# పర్యావరణ ఆరోగ్యానికి పిచ్చుకల ఉనికి ముఖ్యం

### - ఫారెస్ట్ అకాడమీలో ప్రపంచ పిచ్చుకల దినోత్సవం

**రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ న్యూస్:**






రాజమండ్రిలోని ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఫారెస్ట్ అకాడమీలో అటవీ అధికారులు బుధవారం ప్రపంచ పిచ్చుకల దినోత్సవాన్ని నిర్వహించారు. మార్చి 20వ తేదీన ఏటా ప్రపంచవ్యాప్తంగా పిచ్చుకల దినోత్సవం నిర్వహిస్తారు. పిచ్చుకల ప్రాముఖ్యత, వాటి పర్యావరణ సహకారం మరియు వాటి సంఖ్య తగ్గిపోవడానికి గల కారణాలను ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో చర్చించారు. పిచ్చుకల పరిరక్షణ తక్షణ ఆవశ్యకత అని, పర్యావరణ ఆరోగ్యానికి పిచ్చుకల ఉనికి అత్యంత ముఖ్యమని ఈ సందర్భంగా వక్తలు నొక్కి చెప్పారు. ఎపి స్టేట్ ఫారెస్ట్ అకాడమీ డైరెక్టర్ జి.క్రిష్ణ ప్రియ ఈ సందర్భముగా మాట్లాడుతూ పిచ్చుకలను సంరక్షించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని చెప్పారు. ఆవాసాల సంఖ్య తగ్గిపోవడం, కాలుష్యం, పర్యావరణ విధ్వంసం వంటి కారణాలతో పిచ్చుకల సంఖ్య తగ్గిపోతున్నదని ఆమె వివరించారు. పిచ్చుకల ఆవాసాలను సంరక్షించడానికి, వాటి మనుగడకు భరోసా ఇవ్వడానికి సమాజం సమష్టి బాధ్యత స్వీకరించాలని, తగు చర్యలను చేపట్టాలని ఆమె పిలుపునిచ్చారు. ఐ.ఎఫ్ ఎస్ అకాడమీ డైరెక్టర్ జి.క్రిష్ణ ప్రియఈ సందర్భముగా మాట్లాడుతూ పిచ్చుకలను సంరక్షించడం యొక్క ప్రాముఖ్యతను నొక్కిచెప్పారు, వాటి సంఖ్య తగ్గిపోవడానికి ప్రధాన కారకాలుగా ఆవాసాల నష్టం మరియు కాలుష్యాన్ని ఎత్తిచూపారు. ఈ పక్షులను రక్షించడానికి మరియు వాటి ఆవాసాలను సంరక్షించడానికి, వాటి మనుగడను నిర్ధారించడంలో సమిష్టి బాధ్యతను తీసుకొని తగు చర్యలను చేపట్టాలని ఆమె కోరారు. పిచ్చుకల సంరక్షణను ప్రోత్సహించే లక్ష్యంతో అకాడమీ యంత్రాంగం చేపట్టిన వివిధ అవగాహనా కార్యక్రమాలలో ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ (ఎఫ్ బి ఓ) ట్రైనీలు, మరియు రాజమహేంద్రవరంలోని లారెల్ హై గ్లోబల్ స్కూల్ విద్యార్థులు చురుకుగా పాల్గొన్నారు.ఇదే సందర్భంగా తూర్పు కనుమల వైల్డ్‌లైఫ్ సొసైటీ ఆధ్వర్యంలో పాములపై అపోహలను తొలగించే అవగాహన కార్యక్రమాన్ని కూడా నిర్వహించారు. పర్యావరణంలో పాముల ప్రాముఖ్యత పై సొసైటీ ప్రతినిధి మూర్తి పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా ఆలోచనాస్ఫోరకమైన ప్రదర్శన నిర్వహించారు. విద్యార్థులు, ట్రైనీల సందేహాలను ఆయన నివృత్తి చేసారు.

## ఏసుక్రీస్తు మార్గమే మోక్షానికి మార్గం

### - ఘనంగా ప్రారంభమైన బైబిల్ మిషను రాజమండ్రి మహాసభలు





**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:**

రాజమండ్రి సెయింట్ పాల్స్ చర్చ్ గ్రౌండ్ లో బైబిల్ మిషను రాజమండ్రి మహాసభలు మంగళవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. బైబిల్ మిషన్ ప్రెసిడెంట్ బిషప్ డాక్టర్ ఎన్ విజయరాజు ప్రారంభ ప్రార్థన చేసి మహాసభలను ప్రారంభించారు. కేథడ్రల్ సభ్యులు, గోల్డెన్ జూబిలీ మందిర విశ్వాసులు, స్వస్థత శాల సభ్యులు బైబిల్ మిషన్ తెలుగు క్రైస్తవ కీర్తనలు ఆలపించారు. డా. ఎన్. విజయరాజు మాట్లాడుతూ రెవ. సుదర్శనరావు ప్రారంభించిన బైబిల్ మిషను మహాసభలు ప్రతి ఏడాది దేవుని మహిమార్థమే జరుగుతున్నాయని తెలియజేశారు. ఈ ప్రాంగణంలో బైబిల్ మిషన్ పూర్వా ప్రెసిడెంట్లు ఎన్నో దైవ వర్తమానాలు అందించారని గుర్తు చేశారు. ఏసుక్రీస్తు సిలువ శ్రమ కాలములో క్రైస్తవులు అందరూ మహాసభలకు చేరి సిలువ ధ్యానాలలో పాలుపంచుకోవాలని సూచించారు.మానవాళి అందరి పాపము కొరకు ఏసుక్రీస్తు ప్రభువు శిలువపై మరణించారన్నారు. మూడవరోజు సమాధిని జయించి తిరిగి లేచి పరలోకానికి ఆరోహణమయ్యారని తెలిపారు. ఏసుక్రీస్తు మార్గమే మోక్షానికి మార్గమని ఉపదేశించారు. మొదటిరోజు మహాసభలో ప్రాంగణం సరిపడనంతమంది విశ్వాసులు హాజరు కావడం విశేషమని, రేపు ఎల్లుండా జరుగు మహాసభల్లో రాజమండ్రి పరిసర ప్రాంతాల్లోని క్రైస్తవులతో పాటు వివిధ జిల్లాల్లో నుండి క్రైస్తవ విశ్వాసులు హాజరవుతారని తెలియజేశారు. ఈ సందర్భంగా బైబిల్ మిషన్ గవర్నింగ్ బాడీ సభ్యులు రెవ షఖినాబాబు, రెవ సుధాకర్ లు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో రెవ.డి.షాలేము రాజు,రెవ. పీజే సుధాకర్,రెవ. సువర్ణ రాజు, రెవ.డా.ఎన్.సిమ్యోన్ సుదర్శన్, రెవ. ఎన్. విలియం బెంటిక్, ఎన్.ఉషారాణి, స్వర్ణకుమారి, రెవరెండ్లు, పాస్టర్లు, సంఘ పెద్దలు పాల్గొన్నారు.

## విద్యార్థి పరిషత్ మ్యానిఫెస్టో పట్ల 'రౌతు' హర్షం



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:**

కేజీ నుంచి పీజీ వరకు ఉచిత విద్యను అందించాలని కోరుతూ అఖిల భారత విద్యార్థి పరిషత్ ( ఎం.బి.వి.పి) వెలువరించిన మ్యానిఫెస్టో పట్ల రుడా చైర్మన్ రౌతు సూర్యప్రకాశరావు హర్షం వ్యక్తం చేశారు.సోమవారం మధ్యాహ్నం ఆయన ఎంపీ మార్గాని భరత్ అధ్వర్యంలో జరిగిన వికలాంగులకు ట్రై సైకిళ్ల పంపిణీలో పాల్గొని తిరిగి వస్తుండగా విద్యార్థి పరిషత్ ప్రతినిధులు రౌతు ను కలిసి మ్యానిఫెస్టో పత్రాన్ని ఆవిష్కరింపజేశారు.ఈ సందర్భంగా రౌతు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థి పరిషత్ యువకులు ఎంతో ఉత్సాహంతో విద్యా సమస్యల పట్ల ఎజెండా రూపొందిండం అభినందనీయం అన్నారు.తన వంతు విద్యా రంగ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని రౌతు హామీ ఇచ్చారు.

## నగరంలో నటభూషణ్ శోభన్ బాబు వర్ధంతి నివాళులు



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:**

అందాల నటుడు నటభూషణ్ శోభన్ బాబు 16వ వర్ధంతిని పురస్కరించుకుని శోభన్ బాబు సేవా సమితి రాజమహేంద్రవరం ఆధ్వర్యంలో బుధవారం గోదావరి బండ్ రోడ్లో ఉన్న శోభన్ బాబు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిదిగా హాజరైన సేవా సమితి గౌరవ అధ్యక్షులు అల్లు బాబీ మాట్లాడుతూ నేటికీ అభిమానులు ఇంతటి అభిమానం చూపుతున్నారంటే ఆయన తెలుగు సినిమా ఉన్నంతకాలం తెలుగు ప్రజల హృదయాలలో తమ విలక్షణమైన నటనతో సుస్థిరమయిన స్థానం సంపాదించుకున్నందుకేనని అన్నారు,ఆయన మా అభిమాను లందరికీ ఒక క్రమశిక్షణ అలవాటు చేసి మార్గదర్శిగా నిలిచారని అన్నారు.ఈ సందర్భంగా అభిమానులు బారీ అన్నదానం చేసారు. అనంతరం గౌతమి జీవకారుణ్య సంఘం లోని చిన్నారులకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సలహాదారులు బళ్ళా శ్రీనివాసరావు, సేవా సమితి అధ్యక్షుడు కొనకళ్ల శ్రీనివాస్ కుమార్,కార్యదర్శి పూడి శ్రీనివాస్, కే ఆనంద్,ఎస్ఎన్ రావు,,సోగ్గాడు ప్రసాద్,బట్టిప్రోలు శ్రీనివాస్(భీమవరం),ఏ అన్నవరం, ఆర్వీబీఎస్ శర్మ,దేబురుకుల రమేష్, కె ప్రసాద్, వీబీ శంకర కుమార్, పీ శివ కేశవ శర్మ,ఎమ్ ప్రకాష్,డి శేషు,జి సింహాచలం, కేవీస్ ప్రకాశరావు,వి న్యూటన్ బాబు,టి వెంకటేష్,ఎమ్ సూర్యనారాయణ, శీలం అప్పారావు, మొతికి సత్యనారాయణ, స్వాతి ప్రకాష్,ఏలూరు,తణుకు, కాకినాడ, భీమవరం,అమలాపురం, వైజాగ్ శోభన్ బాబు సేవా సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# దుంపా శ్రీదేవి బీజేపీలో చేరిక



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:**
స్థానిక 17వ డివిజన్ కు చెందిన దుంపా శ్రీదేవి మరియు మహిళలు బీజేపీ జిల్లా అధ్యక్షుడు బొమ్ముల దత్తు సమక్షంలో బీజేపీ లో చేరారు. రాజమండ్రి బీజేపీ జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు బొమ్ముల దత్తు ,రాష్ట్ర ఉపాధ్యక్షురాలు రేలంగి శ్రీదేవి నూతనంగా పార్టీ లో చేరిన వారికి కండువాలు వేసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా బొమ్ముల దత్తు మాట్లాడుతూ నూతనంగా పార్టీ లో చేరిన దుంపా శ్రీదేవి తదితర మహిళలకు శుభాకాంక్షలు తెలియజేస్తూ బీజేపీ పార్టీ మహిళలకు అండగా ఉంటుందని , ప్రధాని నరేంద్రమోడీ మహిళా బిల్లు ప్రవేశపెట్టి మహిళలకు చట్ట సభల్లో 33 శాతం మహిళా రిజర్వేషన్లు కల్పించడం మరియు కేంద్ర మంత్రి వర్గం లో మహిళలకు సముచితమైన స్థానం కల్పించడం వంటి నిర్ణయాలు దేశ వ్యాప్తంగా మహిళలు నరేంద్రమోడీ కి మద్దతు తెలియజేస్తున్నారని , నూతనంగా పార్టీ లో చేరిన మహిళలు పార్టీ పట్ల నిబద్ధతతో పనిచేయాలని అన్నారు. ఈ సందర్భంగా నూతనంగా బీజేపీ లో చేరిన దుంపా శ్రీదేవి మాట్లాడుతూ బీజేపీ లో చేరడం లో చాలా సంతోషం వ్యక్తం చేస్తున్నానని ,రానున్న ఎన్నికల్లో పూర్తి సమయం ఇచ్చి నిబద్ధతతో పనిచేస్తూ పార్టీ అభివృద్ధి కి కృషి చేస్తామని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు నర్సిపల్లి హారిక ,జిల్లా ప్రధాన కార్యదర్శి పన్నాల వెంకటలక్ష్మి , రాజమండ్రి రూరల్ అసెంబ్లీ కన్వీనర్ ఆకుల శ్రీధర్ , కో కన్వీనర్ యానపు ఏసు , రూరల్ మండల అధ్యక్షుడు పోతురాజు సుబ్రహ్మణ్యం , ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు కాలెపు సత్యసాయి రామ్ , ముప్పల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# సిటీ ఎమ్మెల్యే స్వతంత్ర అభ్యర్థి బేతాళను గెలిపించండి అని అభ్యర్థన

## - సామాన్యుడు పరిపాలన అందిస్తే ఉంటుందో ఎలా నిరూపించి చూపిస్తాను

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:**



రాజమహేంద్రవరం సిటీ అసెంబ్లీ ఎమ్మెల్యే స్వతంత్ర అభ్యర్థి బేతాళ వెంకటేశ్వరరావు ఒక ప్రకటనలో అయన మాట్లాడుతూ రాజమండ్రి సిటీ అసెంబ్లీ ఎమ్మెల్యే స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేయుచున్నాను మీరు ఒక్కసారి ఆలోచించి సామాన్యుడైన నన్ను మీ విలువైన పవిత్రమైన ఓటును నా ఎన్నికలు గుర్తుపై (ఎన్నికల గుర్తు త్వరలో వస్తుంది) వేసి నన్ను అత్యధిక మెజార్టీతో గెలిపిస్తారని శిరస్సు వంచి మీకు విజ్ఞప్తి చేస్తున్నాను.రాజమండ్రి సిటీలో ఇద్దరు ధనవంతులు కోటీశ్వరులైన ప్రధాన రాజకీయ పార్టీల అభ్యర్థుల పోటీ చేస్తున్నారు వారి మధ్యలో వారిని ఎదుర్కొంటూ సామాన్యుడైన నేను పేదవాడినైన నేను స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేయుచున్నాను రాజమండ్రి సిటీలో బాగా చదువుకున్న వారు మేధావులు, కార్మికులు,కర్షకులు, మహిళలు ఈ ఎన్నికల్లో మొదటిసారిగా ఓటు వేస్తున్న విద్యార్థిని, విద్యార్థులు ఆలోచించి నోటుకు బదులుగా నాకు ఓటు వేయాలని సామాన్యుడైన నన్ను రాజమండ్రి సిటీ అసెంబ్లీ ఎమ్మెల్యే స్వతంత్ర అభ్యర్థిగా గెలిపించాలని మిమ్మల్ని కోరుతున్నాను రాజమండ్రి సిటీలో సామాన్యుడైన నాకు ఒక్కసారి అవకాశం కల్పించండి సామాన్యుడు పరిపాలన అందిస్తే ఎలా ఉంటుందో నేను నిరూపించి చూపిస్తాను దయచేసి నన్ను ఒక్కసారి మీరందరూ గుర్తుంచుకోవాలని నేను పోటీలో ఉన్నప్పుడు నాకు రాజమండ్రి సిటీ ప్రజలు మద్దతు ఇవ్వాలని నన్ను గెలిపించాలని మీ అందర్నీ రెండు చేతులు జోడించి శిరస్సు వంచి నమస్కారాలు తెలియజేస్తున్నాను అని అభ్యర్థించారు.

# జనసేన పార్టీలో నెల్లి రాజు జాయిన్



**రామచంద్రపురం విశ్వం వాయిస్ న్యూస్**
రామచంద్రపురం నియోజకవర్గం జనసేన పార్టీ నాయకులు చిక్కాల దొరబాబు ఆధ్వర్యంలో ఓదూరు శివారు జువ్విపాడు గ్రామానికి చెందిన దళిత నాయకులు నెల్లి రాజు జనసేన పార్టీలో జాయిన్ అవ్వడం జరిగింది. ఈసందర్భంగా నెల్లి రాజు మర్యాద పూర్వకంగా దొరబాబుని పుష్పగుచ్చం అందించి దుశ్శాలువాతో చిరు సత్కారం చేసారు. తదనంతరం నెల్లి రాజుకి చిక్కాల దొరబాబు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈకార్యక్రమంలో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా కార్యదర్శులు,జనసేన పార్టీ నాయకులు,జన సైనికులు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు



**పి గన్నవరం విశ్వం వాయిస్ న్యూస్**
పి. గన్నవరం మండలంలోని మొండేపు లంక గ్రామం బొంతు వారి పేట వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని పి.గన్నవరం ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిట్టిబాబు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో దళిత జేఏసీ రాష్ట్ర కోకన్వీనర్ కోట రామ్మోహనరావు, స్థానిక నాయకులు చిల్లే మోహన్ రావు, యల్లమిల్లి నాగేశ్వరరావు, బొంతు బాలరాజు, యల్లమిల్లి నాగేంద్ర, మానుకొండ నాగేంద్ర, మానుకొండ సుబ్బారావు, గుర్రం జయకుమార్, తోలేటి నరసింహారావు, కొల్లాటి వెంకట్రావు, ఇంజె వెంకట్రావు, మానుకొండ జయానంధ్, తదితరులు పాల్గొన్నారు.

# వాలంటీర్లతో చీకటి ఒప్పందాలు

- అధికారులకు తెలిసినా ఉదాసీనంగా ఉన్నారా..?
- అరచేతిలో వైకుంఠం చూపి... ఏజెంట్లుగా రమ్మంటున్నాడు
- ఆధారాలతో ఫిర్యాదు చేసాం... చర్యలే ఆలస్యం
- వాలంటీర్లకు మెరుగైన వేతనంతో ఉద్యోగ భద్రత కల్పిస్తాం
- మా కూటమి అధికారంలోకి వస్తే సంక్షేమ పాలన ఎలా ఉంటుందో చూపిస్తాం
- త్వరలో నియోజకవర్గ మ్యానిఫెస్టో విడుదల చేస్తాం
- దానిలో చెప్పిందే చేస్తాం... చేసి చూపిస్తాం
- మీడియా ఆదిరెడ్డి శ్రీనివాస్ ఆరోపణ



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:**
తనపై ఎలాగైనా విజయం సాధించాలని పగటి కలలు కంటున్న మాజీ ఎంపీ మార్గాని భరత్ రామ్ వాలంటీర్లతో చీకటి ఒప్పందాలు చేసుకుంటున్నాడని రాజమహేంద్రవరం సిటీ నియోజకవర్గ టీడీపీ,బీజేపీ, జనసేన పార్టీల ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి ఆదిరెడ్డి శ్రీనివాస్ ఆరోపించారు. వాలంటీర్లతో సమావేశాలు నిర్వహించి వారిని ప్రలోభాలకు గురి చేస్తున్న చిత్రాలను ఆధారాలతో పాటు సిటీ నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారికి లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశామని వివరించారు. ఈ మేరకు ఆయన టీడీపీ నాయకులతో కలిసి దేవీచౌక్ సెంటర్లో మీడియాతో మాట్లాడారు. అసలు రాజమండ్రిలో గత 2 రోజులుగా ఏం జరుగుతోందని ప్రశ్నించారు.అధికారులకు విషయం తెలియదా..?లేదా తెలిసి కూడా, ఎన్నికల నోటిఫికేషన్ వచ్చాక కూడా అధికార పార్టీ నాయకుల ఒత్తిళ్లకు తలొగ్గుతున్నారా..? అని ప్రశ్నించారు. భరత్ రామ్ రాజమండ్రి నగరంలోని వార్డు వలంటీర్లతో ఒక్కొక్కరితో సమావేశం నిర్వహిస్తూ వాళ్లకు లేనిపోని ఆశలు కల్పించి.. వలంటీర్ పదవికి రాజీనామా చేసి, వచ్చే ఎన్నికల్లో తన తరఫున బూత్ ఏజెంట్లుగా పని చేయాలని, అధికారంలోకి వచ్చిన తరువాత ఇళ్ల పట్టాలు ఇప్పిస్తా, ఎకనామికల్ గా ఆదుకుంటానంటూ... అరచేతిలో స్వర్గం చూపిస్తూ హామీ ఇస్తున్నాడని ఆరోపించారు. మాట్లాడితే... నా అక్క చెల్లెమ్మలు అని చెప్పే ఎంపీ... వలంటీర్ల జీవితాలతో ఆటలాడుకోవడం,రాజీనామా చేయాలనడం ఎంతవరకు సమంజసమో ఆలోచించుకోవా లన్నారు.వచ్చే 50 రోజులో వైసీపీ ప్రభుత్వం కుప్పకూలుతుందని, మరి ఏ విధంగా వారిని ఆదుకుంటావ్ భరత్ రామ్ అని నిలదీశారు ఆదిరెడ్డి శ్రీనివాస్. తన స్వార్థం కోసం వారి జీవితాలతో ఆటలాడుకోవడం సరైన విధానం కాదన్నారు. వాలంటీర్ వ్యవస్థకు తాము వ్యతిరేకం కాదని తాము ముందే చెప్పామన్నారు. అధికారంలోకి వస్తే.. వలంటీర్ వ్యవస్థను కొనసాగిస్తామన్నారు. వారందరికీ మెరుగైన వేతనం ఇవ్వడంతో పాటు ఉద్యోగ భద్రత కల్పిస్తామన్నారు. వాలంటీర్లను రాజీనామా చేయమంటే వారి జీవితాలతో రాజకీయాలు చేయడమే భరత్ రామ్ అంటూ మండిపడ్డారు. ఈ విషయాలను వలంటీర్ మిత్రులంతా ఆలోచించాలన్నారు. వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం,జనసేన, బీజేపీ ఉమ్మడి అభ్యర్థిగా రాజమండ్రి అర్బన్ నియోజవకర్గం నుంచి పోటీ చెయ్యబోతున్న ఆదిరెడ్డి వాసు అనే వ్యక్తిపై... అంటే స్వయానా తనాపై ప్రజల్లో, ఇంటింటికి వెళ్లి, వలంటీర్లంతా అబద్ధపు ప్రచారాలు చేయాలంటూ భరత్ రామ్ హుకుం జారీ చేస్తున్నాడని ఆరోపించారు. నేరుగా తనాపై నెగ్గలేరనే ఇన్ని అడ్డదారులు, తప్పుడు ప్రచారాలకు భరత్ రామ్ సిద్ధమవుతున్నాడని అన్నారు. తనాపై నెగ్గలేరనే వలంటీర్లకు ఇలా మోస పూరితంగా హామీలిచ్చి భరత్ రామ్ 'బ్రతిమలాడుకుంటున్నాడని పేర్కొన్నారు. రాజమండ్రిలో తెలుగుదేశం మరోసారి ఘన విజయం సాధించబోతున్నదన్న విషయంలో భరత్ రామ్ చర్యలను బట్టే స్పష్టంగా తెలుస్తోందన్నారు. భరత్ చేస్తున్న చీకటి రాజకీయాలు, వాలంటీర్లతో పెట్టిన సమావేశాలను ఆధారాలతో రిటర్నింగ్ అధికారికి ఫిర్యాదు చేశామని, ఇదంతా చూస్తుంటే.. రాజమండ్రి నగరంలో ఇంత జరుగుతున్నా... ఎలక్షన్ కమిషన్ సభ్యులు గానీ, అధికారులు గానీ దీనిపై ఎటువంటి చర్యలు తీసుకోలేదనే సందేహం కలుగుతోందన్నారు. వారికి సమాచారం ఉన్నా చర్యలు తీసుకోకుంటా ఎందుకు మౌనం వహిస్తున్నారో అర్థం కావడం లేదన్నారు. అధికార పార్టీ చేస్తున్న ఒత్తిడికి తలొగ్గారా! లేక ఇంకేమైనా ఒత్తిళ్లు ఉన్నాయా అని ప్రశ్నించారు. వలంటీర్ల తో రహస్య మీటింగ్ వ్యవహారంపై అధికారులు చర్యలు తీసుకోక పోవడంపై ఎలక్షన్ కమీషన్కు వ్యక్తిగతంగా ఫిర్యాదు చేస్తామన్నారు. ఈ వైసీపీ ప్రభుత్వానికి హైకోర్టు, ఎలక్షన్ కమిషన్ ఉత్తర్వులు పట్టవా..? వాళ్లు ఇంకా అధికార పార్టీతోనే, ఆ ప్రభుత్వం తోనే ఉన్నామని భ్రమ పడుతున్నారా..? అని ఆదిరెడ్డి శ్రీనివాస్ ప్రశ్నించారు. రాబోయేది తెలుగుదేశం-బీజేపీ%--%జనసేన కూటమి ప్రభుత్వమన్నారు. అధికారులు ఎవరి ఒత్తిళ్లకు భయపడాల్సిన అవసరం లేదన్నారు. భరత్ రామ్ గ్రహించాల్సింది ఏంటంటే గత ఎంపీ ఎన్నికల్లో భరత్ రామ్కు రాజమహేంద్రవరం సిటీలో 30వేల ఓట్లు మైనస్ పడ్డాయన్న సంగతి గ్రహించాలన్నారు. ఎంపీ భరత్ రామ్ నిజస్వరూపం ఏంటో ప్రజలందరికీ తెలుసన్నారు.

**కల్చర్ హబ్ ను- క్రైమ్ హబ్ గా మార్చాడు భరత్ రామ్ :**
దక్షిణ కాశీగా పిలువబడే రాజమహేంద్రవరం నగరం ఎన్నో ప్రాచీన చరిత్రలకు నిలయమన్నారు. ఎందరో మహానుభావులు జన్మించిన పుణ్య స్థలమన్నారు. అటువంటి కల్చర్ హబ్ను మార్గాని భరత్ రామ్ క్రైమ్ హబ్గా మార్చేశాడని ఆరోపించారు. గంజాయి డాన్గా వ్యవహరిస్తూ, గూండాలు, గంజాయి... బ్లేడ్ బ్యాచ్లను వెంట తిప్పుకుంటూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నాడని ఆరోపించారు. ఇటీవల హైదరాబాద్లో జరిగిన గంజాయి ఘటనలో పోలీసులకు దొరికిన చోటు అనే యాంకర్... అతని స్నేహితుడ్కైన టీడీపీకే చెందిన జాకీ షరీఫ్ విషయాన్ని ప్రస్తావిస్తూ విషయం తెలిసిన వెంటనే నగర తెలుగు యువత కమిటీలో ఉన్న జాకీని వెంటనే సస్పెండ్ చేయాలని తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నక్కా దేవీవరప్రసాద్కు సూచన చేయగా వెంటనే తొలగించారన్నారు. యాంకర్ చోటు తన ప్రేయసి అన్నయ్యను గంజాయి కేసులో ఇరికించేందుకు చోటు ప్రయత్నించాడని, అది కూడా కేవలం 3 వేల రూపాయలదని తెలంగాణ పోలీసులు చెప్పారని తెలిపారు. ఈ విషయంపై పెద్ద రాద్ధాంతం చేస్తున్న భరత్ రామ్ అతని స్నేహితుడ్కైన విక్రమ్ రెడ్డి 300 కిలోల గంజాయితో దొరకాడని, విక్రమ్ రెడ్డికి వైకాపాలోని చాలా మంది పెద్దలతో సంబంధాలు ఉన్నట్లు ఫొటోల ద్వారా తెలుస్తోందని ఆ విషయంపై ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. అలాగే నిత్యం తన వెంటనే ఉండే యువజన నాయకుడు ఒకరు ఇటీవల వారి పార్టీకే చెందిన మహిళా నాయకురాలిని "నాజోలికికొస్తే పొడిసేత్తానండి" అంటూ బెదిరించిన విషయం తెలిసినా ఎందుకు ఇంకా సస్పెండ్ చేయలేదని ప్రశ్నించారు. గంజాయి, డగ్స్ కబ్జాలు, బెదిరింపులు, తప్పుడు హామీలతో రాజమండ్రిని ఎలా దోచుకోవాలో.. అంతకు వెయ్యి రెట్లు భరత్ రామ్ దోచుకున్నాడని ఆరోపించారు. దీనంతటికీ ప్రజాక్షేత్రంలోనే తగిన సమాధానం చెబుతామని ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. మీడియా సమావేశంలో నగర కమిటీ ఉపాధ్యక్షులు ఉప్పులూరి జానకి రామయ్య, కార్యనిర్వాహక కార్యదర్శి ద్వారా పార్వతి సుందరి, కార్యదర్శి లాల్ ఖాన్, తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దేవీవరప్రసాద్, యువ నాయకులు యిన్నమూరి ప్రదీప్, బీసీ సాధికార సమితి శెట్టిబలిజ విభాగం రాష్ట్ర కన్వీనర్ కుడుపూడి సత్తిబాబు, మైనారిటీ సెల్ రాష్ట్ర కార్యదర్శి ఛాన్ భాషా, రాజమండ్రి పార్లమెంట్ మహిళ కమిటీ అధ్యక్షురాలు మాలే విజయలక్ష్మి, మహిళ కమిటీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి తురకల నిర్మల, మాజీ కార్పొరేటర్ తంగెళ్ళ బాబీ, తెలుగు యువత నగర కమిటీ అధ్యక్షులు ఉర్లంకల లోకేష్, రాజమండ్రి పార్లమెంట్ కమిటీ అధికార ప్రతినిధి దాస్యం ప్రసాద్, మైనారిటీ సెల్ నగర అధ్యక్షులు అహ్మద్, ప్రధాన కార్యదర్శి బషీర్, నాయకులు కరగాని వేణు, సాల్మన్ రాజు, మీసాల నాగమణి, బేసరి చిన్ని, సలాది ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# రాజమండ్రి కీర్తిప్రతిష్టలు ఇనుమడింపజేస్తా


- సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్ళుగా అహరహం శ్రమిస్తా
- రాజమండ్రి ఎమ్మెల్యేగా గెలిపించండి
- నగరంలోని 29వ వార్డులో భారీగా వైసీపీలో చేరిక సభలో ఎంపీ భరత్



**రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ న్యూస్:**
ఎంతో వైభవం గల రాజమండ్రికి పూర్వపు కీర్తిప్రతిష్టలు తీసుకు రావాలనేదే తన లక్ష్యమని, అందు కోసం అహరహం శ్రమిస్తానని రాజమండ్రి ఎంపీ, సిటీ నియోజకవర్గ వైసీపీ అభ్యర్థి మార్గాని భరత్ రామ్ అన్నారు. బుధవారం నగరంలోని రౌతు తాతాలు కల్యాణ మండపంలో నిర్వహించిన సభలో ఎంపీ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. యజ్జరపు మరిడయ్య అధ్యక్షతన జరిగిన ఈ సభలో ఎంపీ భరత్, రుడా ఛైర్మన్ రౌతు సూర్యప్రకాశరావు సమక్షంలో తెలుగుదేశం పార్టీకి చెందిన పలువురు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరందరికీ ఎంపీ భరత్, రుడా ఛైర్మన్ రౌతు పార్టీ కండువాలు కప్పి సాదరంగా వైసీపీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ రాజమండ్రి నగరం అభివృద్ధి దిశగా పరుగులు పెడుతోందని, ఆ పరుగు ఆపకుండా చూడాల్సిన బాధ్యత నగర ప్రజలపైనే ఉందన్నారు. 2019కు ముందు రాజమండ్రి ఎలా ఉండేదో, 2019 నుంచి 2024 వరకూ ఏ స్థాయిలో నగరం అభివృద్ధి చెందిందో ప్రజలంతా గమనించాలన్నారు. దక్షిణ కాశీగా వినుతికెక్కిన రాజమండ్రి పవిత్రతను మరింత ఇనుమడింపజేసే విధంగా, సాంస్కృతిక రాజధాని పేరు నిలబెట్టే విధంగా, ఆధ్యాత్మిక కేంద్రంగా భాసిల్లేలా, పర్యాటక నగరంగా గుర్తింపు పొందేలా అద్భుతమైన 'విశ్వ నగరం'గా గుర్తింపు తీసుకు రావాలన్నదే తన ఏకైక లక్ష్యమని ఎంపీ భరత్ తెలిపారు. అందుకు మీ అందరి మద్దతు, ఆశీస్సులు అర్థిస్తున్నానని ఎంపీ కోరారు. విశిష్ట అతిథిగా విచ్చేసిన రుడా ఛైర్మన్ రౌతు సూర్యప్రకాశరావు మాట్లాడుతూ రేపు జరగబోయే ఎన్నికలలో సిటీ ఎమ్మెల్యేగా మార్గాని భరత్ రామ్ ను, రాజమండ్రి ఎంపీగా డాక్టర్ గూడూరి శ్రీనివాస్ ను గెలిపించాల్సిందిగా కోరారు. నగరాభివృద్ధి భరత్ వల్లే సాధ్యమన్నారు. కార్యక్రమంలో 29వ వార్డు కోఆర్డినేటర్ కురుమిల్లి శాంతి స్వరూప్, అడిషనల్ కోఆర్డినేటర్ సేపేని మునీశ్వరరావు పాల్గొనగా, గూడూరి వెంకట్రావు, కిలారి శ్రీను, రాగాలు కృష్ణ, జీ వీరబాబు, పీ కామేశ్వరరావు తదితర టీడీపీ నేతలు వైసీపీలో చేరారు.

# బ్రహ్మోత్సవాల సందర్భంగా గోవింద మాలధారణ చేసిన వందలాది మంది భక్తులు కల్ప వృక్ష వాహనం పై ఊరేగిన శ్రీనివాసుడు

**కొత్తపేట రావులపాలెం మార్చి 20. విశ్వం వాయిస్ న్యూస్.**
రావులపాలెంలో వేంచేసియున్న శ్రీ అలివేలు మంగ పద్మావతి ఆండాళ్ సహిత శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో 15వ వార్షిక నవాహ్నిక కళ్యాణ బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. నాల్గవ రోజు మంగళవారం దేవాలయ పాలకమండలి ఛైర్మన్ పడాల పెద వెంకటరెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, వాహన సేవలు నిర్వహించారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా గోవింద మాలధారణ చేసిన వందలాది మంది భక్తులు వేద పండితులు ఖండవల్లి రాజేశ్వర వరప్రసాదాచార్యులు, ఆలయ అర్చకులు వాడపల్లి కమలనాథాచార్యులు,పెరవలి విజయలక్ష్మి ప్రసాద్ బ్రహ్మత్వంలో స్వామి వారికి అర్చన, నివేదన, నిత్యోపాసన హెరీమం,దిగ్దేవత ఆలయ బలిహరణ,స్వస్తి వాచనం, విష్వక్సేన పూజ, పుణ్యాహవాచనం,అఖల్మష హెరీమం,నీరాజన మంత్రపుష్పం తదితర పూజలు నిర్వహించారు.గోవింద మాలధారుల గోవింద నామస్మరణతో,బాజా భజంత్రీలు,మంగళ వాయిద్యాలు,కోలాట,భజన బృందాలతో స్వామి,అమ్మ వార్ల ఉత్సవ మూర్తులను కల్ప వృక్ష వాహనంపై పురవీధుల్లో ఊరేగించారు.అలాగే ముత్యాలపందిరి వాహనోత్సవం పురవీధుల్లో కన్నుల పండువగా ఆలయ కమిటీ వారు నిర్వహించారు.





# కూటమి అభ్యర్థులను గెలిపించుకోవాలి

## - సమావేశంలో టీడీపీ, బీజేపీ, జనసేన నేతలు పిలుపు..



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:**
జరగనున్న ఎన్నికల్లో టీడీపీ - బీజేపీ - జనసేన పార్టీల ఉమ్మడి అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలుపించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ఆయా పార్టీల నేతలు పిలుపునిచ్చారు. స్థానిక మెయిన్ రోడ్డులోని హెూటల్ జగదీశ్వరిలో టీడీపీ,బీజేపీ,జనసేన పార్టీల కూటమి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా రాజమహేంద్రవరం సిటీ నియోజకవర్గ టీడీపీ,బీజేపీ, జనసేన పార్టీల కూటమి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి ఆదిరెడ్డి శ్రీనివాస్, మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు, టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గన్ని కృష్ణ, రాష్ట్ర కార్యదర్శులు కాశి నవీన్ కుమార్, వాసిరెడ్డి రాంబాబు, టిఎన్టియూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వర్రే శ్రీనివాసరావు, తాడేపల్లిగూడెం పరిశీలకులు నక్కా చిట్టిబాబు, జనసేన పార్టీ రాజమండ్రి సిటీ ఇన్ఛార్జ్ అత్తి సత్యనారాయణ, బీజేపీ నాయకులు బొమ్ముల దత్తు తదితరులు పలు అంశాలపై చర్చించారు. మూడు పార్టీల నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా పని చేయాలని పిలుపునిచ్చారు. తెలుగుదేశం పార్టీ తరపున ఇక్కడ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఆదిరెడ్డి శ్రీనివాస్ను, బీజేపీ తరపున రాజమండ్రి ఎంపీగా ఎవరు పోటీ చేసినా వారు విజయం సాధించే విధంగా కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో నగర టీడీపీ అధ్యక్షులు రెడ్డి మణేశ్వరరావు,ప్రధాన కార్యదర్శి బుడ్డిగ రాధా, ఉపాధ్యక్షులు ఉప్పులూరి జానకీ రామయ్య, జనసేన పార్టీ నాయకులు విజయ్, బీజేపీ నాయకులు కురగంటి సతీష్, రేలంగి శ్రీదేవి,కొల్లివెలసి హారిక అధిక సంఖ్యలో ఆయా పార్టీల నాయకులు పాల్గొన్నారు.



# టీడీపీ తీర్థం పుచ్చుకున్న పలువురు

**రాయవరం, విశ్వం వాయిస్ న్యూస్**
మండలంలో నదురుబాద గ్రామ టీడీపీ నాయకులు రొంగల బంగారయ్య, కసిరెడ్డి సత్యన్నారాయణ, బండారు జోగారావు ఆధ్వర్యంలో బండారు కృష్ణ, కొత్తల సింహాద్రి, చుక్కా లక్ష్మయ్య, గాడా గంగరాజు, బోకం అన్నవరం, జంగం యువరాజులు మండపేట తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో శాసన సభ్యులు వేగుళ్ళ జోగేశ్వరరావు సమక్షంలో టీడీపీ లో చేరారు. వీరందరికీ ఎమ్మెల్యే, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ చుండ్రు శ్రీవర ప్రకాష్ పార్టీ కండువాను కప్పి టిడిపి లోకి సాధరంగా ఆహ్వానించారు. చంద్రబాబు తోనే అభివృద్ధి సాధ్యమని వారంతా టీడీపీలో చేరినట్లు తెలిపారు. టీడీపీలోకి వచ్చే ప్రతీ ఒక్కరికీ అండగా ఉంటానని ఈ సంధర్భంగా ఎమ్మెల్యే తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షులు ఉప్పలపాటి చంద్రరావు, ఎంపిటిసి ఉండవిల్లి సుబ్బారాయుడు, పోతుల గంగాధర ప్రసాద్, కెల్ల అప్పారావు, తిర్రు శోభన్ బాబు, రొంగల శ్రీను, బండారు అప్పారావు, బండారు సత్తిబాబు, తదితర్లు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా కోరుకొండ నరసన్న రథోత్సవం

## - ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు

## - రథోత్సవానికి పోటెత్తిన భక్తజనం



**కోరుకొండ విశ్వం వాయిస్ న్యూస్:**
కోరుకొండ స్వయంభు శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి కళ్యాణ మహెూత్సవంలో భాగంగా బుధవారం కోరుకొండ నరసన్న రథోత్సవం అశేష భక్తుల నరసన్న నామస్మరణలతో మార్మోగుతూ అంగరంగ వైభవంగా నిర్వహించారు. బుధవారం మధ్యాహ్నం రెండు గంటలకు స్వామివారిని రథంపై అలరింపజేసి, ఆలయ వంశపారంపర్య ధర్మకర్త ఎస్పి రంగరాజ బట్టర్, అన్నవరం దేవస్థానం అధికారుల ఆధ్వర్యంలో స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి వైయస్సార్ సిపి జిల్లా అధ్యక్షులు రాజనగరం శాసనసభ్యులు జక్కంపూడి రాజా తదితరులు రథోత్సవాన్ని ప్రారంభించారు. రథోత్సవం సందర్భంగా డోలు సన్నాయి, బ్యాండ్ మేళాలు, గరగ నృత్యాలు, శక్తి వేషాలు వంటి కార్యక్రమాలు పెద్ద ఎత్తున ఏర్పాటు చేసి ఆధ్యాత్మిక వాతావరణం ఏర్పడింది. వివిధ జిల్లాలతో పాటు రెండు తెలుగు రాష్ట్రాల నుండి భక్తులు పెద్ద ఎత్తున విచ్చేసి స్వామిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. బుధవారం తెల్లవారుజాము నుండి నరసన్న కళ్యాణ మహెూత్సవాలు పురస్కరించుకొని పాపనాసినీలో భక్తులు పెద్ద ఎత్తున స్థానమాచరించి, మహిళలు పెద్ద ఎత్తున పొన్నచెట్టు వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామిని దర్శించుకున్నారు. నరసన్న కళ్యాణ మహెూత్సవం సందర్భంగా పలువురు వ్యాపారులు, స్వచ్ఛంద సంస్థలు నరసన్న కళ్యాణ మహెూత్సవం తిలకించడానికి విచ్చేసిన భక్తులకు పులిహెూర, చక్ర పొంగలి, మజ్జిగ,పానకం పెద్ద ఎత్తున అందించారు. రాజానగరం శాసనసభ్యులు జక్కంపూడి రాజా రాజశ్రీ దంపతులు కొండపైన మూలవిరాట్ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాజానగరం నియోజకవర్గం బిజెపి కన్వీనర్ నీరుకొండ వీరన్న చౌదరి స్వామిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. సిపిఐ (ఎంఎల్) రాష్ట్ర కమిటీ సభ్యులు పలివెల వీరబాబు దంపతులు స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. బడుగు బలహీన వర్గాల నాయకుడు బర్ల బాబురావు స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అన్నవరం దేవస్థానం అధికారులు, వివిధ పార్టీల నాయకులు, పెద్ద ఎత్తున భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## ముమ్మరంగా పంతం నానాజీ ఎన్నికల ప్రచారం



**కరప, విశ్వంవాయిస్ న్యూస్:**
మండల పరిధిలోని గురజనాపల్లి పంచాయతీలో గల అడింపూడి గ్రామంలో బుధవారం టీడీపీ రాష్ట్ర కార్యదర్శి, కాకినాడ రూరల్ నియోజకవర్గ కోఆర్డినేటర్ పిల్లి సత్తిబాబు, మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మీ, పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి కాకినాడ రూరల్ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి పంతం నానాజీ ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరంగా ఓరు వానలో చేపట్టారు. ఈసందర్భంగా ఇంటింటికీ వెళ్లి సూపర్ సిక్స్ పథకాల గురించి ప్రజలకు వివరిస్తూ కరపత్రాలు పంచారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మీ సత్తిబాబు దంపతులు మాట్లాడుతూ చంద్రబాబును ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. గ్రామాల్లో అందరూ సమష్టిగా ఉండి పార్టీ గెలుపునకు కృషి చేయాలని కోరారు. గ్రామంలో ప్రజలు తాగునీటి సమస్యలు, పక్కాగృహాలు, పింఛన్లు తదితర వాటిని వారి దృష్టికి తెచ్చారు. ఉమ్మడి ప్రభుత్వం అధికారం చేపట్టిన వెంటనే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. రానున్న ఎన్నికల్లో టీడీపీ, జనసేన, బీజేపీ ఉమ్మడి అభ్యర్థి అయిన పంతం నానాజీని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వికలాంగురాలి కుటుంబానికి రక్షణ కల్పించాలి

### - నిందితున్ని కఠినంగా శిక్షించాలి
### - వికలాంగుల హక్కుల చట్టం 2016
### జిల్లా కమిటీ సభ్యుడు భరత్ కుమార్ డిమాండ్

**రాయవరం, విశ్వం వాయిస్ న్యూస్:**
భర్త చేతిలో తీవ్రంగా గాయపడిన వికలాంగురాలు మేడపాటి ధనమ్మకు వారి కుటుంబ సభ్యులకు చంద్రశేఖర్ నుండి రక్షణ కల్పించాలని వికలాంగుల హక్కుల చట్టం జిల్లా కమిటీ సభ్యుడు ఖండవిల్లి భరత్ కుమార్ పోలీసు ఉన్నత అధికారులకు విజ్ఞప్తి చేశారు. బుధవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ధనమ్మపై దాడి చేసిన మేడపాటి చంద్రశేఖర్ ను



అరెస్టు చేసి అతనిపై వికలాంగుల హక్కుల చట్టం 2016 , 92 (ఏ) కింద కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రామచంద్రపురం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ధనమ్మకు వైద్య ఖర్చులు నిమిత్తం ప్రభుత్వం ఆర్థిక సాయం చేయాలని కోరారు. నిందితుడి పై కఠిన చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.ం

## క్రైస్తవుల హక్కులు కోసం పోరాడండి


### ఎఫ్ ఎఫ్ సి ఐ నూతన కార్యవర్గ సమావేశం



**అమలాపురం ( విశ్వం వాయిస్ న్యూస్ )**
క్రైస్తవులు హక్కులు కోసం పోరాడాలని ఎఫ్ ఎఫ్ సి ఐ జాతీయ అధ్యక్షులు పీటర్ పుట్ట పేర్కొన్నారు . కొంకాపల్లి ఎత్తు రోడ్డులో పాస్టర్ జె సువర్ణ రాజు మందిరంలో రాష్ట్ర అధ్యక్షులు టి స్టీఫెన్ బాబు, రాష్ట్ర సెక్రటరీ ఆర్ క్రాంతి కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ఎఫ్ ఎఫ్ సి ఐ అధ్యక్షులు పీటర్ పుట్ట పాల్గొన్నారు. ఈసందర్భంగా పీటర్ పుట్ట మాట్లాడుతూ క్రైస్తవ పరిరక్షణ ధ్యేయంగా క్రైస్తవులపై జరుగుతున్న దాడులు , ఆకృత్యలకు వ్యతిరేకంగా ఏర్పాటు చేయబడిన ఆర్గనైజేషన్ అన్ని జిల్లాలలో కమిటీలను ఏర్పాటు ఐక్యత చేకూరుస్తూ తద్వారా క్రైస్తవులకు క్షేమము న్యాయము కలగాలని పనిచేస్తున్న సంస్థ ఎఫ్ ఎఫ్ సి ఐ అని అన్నారు. డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా కార్యవర్గ సమావేశం నూతన కార్యవర్గం ఏర్పాటు చేయబడింది. ప్రాథమికంగా ఆర్గనైజేషన్ లో ఉన్న అన్ని విభాగాల అధ్యక్షులును నియమించడం జరిగింది రెవరెండ్ జె సువర్ణ రాజు గారు జిల్లా అధ్యక్షులుగా నియమితులయ్యారు. కమిటీ నియామకం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా జరిగాయి . నియమితులైన అధ్యక్షులకు వ్యవస్థ ఎడల క్రమశిక్షణతో నిబద్ధతతో క్రైస్తవుల హక్కులు మరియు పరిరక్షణ క్రైస్తవుల స్వేచ్ఛ సమగ్రతల కొరకు అహర్నిశలు కృషి చేయాలని అలాగే జరుగుతున్న దాడులు విషయమై అవగాహన తెలియచేసి నూతన కమిటీని అభినందించారు.ం

## ఇంటి పన్ను నూరు శాతం వసూలు చేయండి: డి ఎల్ పి ఓ

**అల్లవరం విశ్వం వాయిస్ న్యూస్ :**
అల్లవరం ఎంపిడిఓ కార్యాలయంలో బుధవారం ఎంపిడిఓ బి కృష్ణ మోహన్ అధ్యక్షతన పంచాయతీ కార్యదర్శులు, సిబ్బందికి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పాల్గొన్న అమలాపురం డివిజనల్ పంచాయతీల అధికారి బొజ్జి బాబు మాట్లాడుతూ అల్లవరం మండలం లో అన్ని గ్రామ పంచాయతీల



లో మార్చ్ 31 నాటికి నూరు శాతం ఇంటిపన్ను వసూలు చేయాలని కార్యదర్శులను ఆదేశించారు. ఎంపిడిఓ బి కృష్ణ మోహన్ మాట్లాడుతూ త్రాగు నీటి సరఫరా, ఎన్నికల కోడ్ అమలు పై శ్రద్ధ చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఎంపిడిఓ బి కృష్ణ మోహన్, ఈఓ ఆర్డీ సత్యనారయణ మూర్తి, కార్యదర్శులు రాజ్ మోహన్ శ్రీనివాస్ వీరబాబు మృదుల తదితరులు పాల్గొన్నారు.

## ముద్రగడ గౌరవాన్ని తనే తగ్గించుకుంటున్నారంటున్న సలాది రమణ, ముద్రగడ పద్మనాభంకు ఘాటు లేఖ

**అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్**
మీరు జీవిత చర్మాంకంలో మీ కుటుంబ గౌరవాన్ని మీ చేతులతో సర్వనాశనం చేసుకుంటుంటే చూసి చాలా బాధ కలుగుతుంది. ఎం వెంకయ్య నాయుడు, వైయస్ రాజశేఖర్ రెడ్డి, చంద్రబాబు నాయుడు, కే చంద్రశేఖర రావు(కె సి ఆర్). లాంటి స్థాయి గల మీరు ఈ రోజున ఒక అరాచక శక్తి దగ్గరికి వెళ్లి. మీరు మీ కొడుకు చేతులు ఎత్తి నమస్కరిస్తుంటే కనీసం మీ వయసుకైనా గౌరవించి. మీకు ప్రతి నమస్కారం చేయలేదు సరికాదా, మీతో ఒక రెండు మాటలు కూడా మాట్లాడలేదు. మీకు మీ అబ్బాయికి మీ కూడా వచ్చిన ముగ్గురికి వేప రొబ్బలు మెడలో వేసి వెంటనే లోపలికి వెళ్లిపోయాడు. మళ్ళీ మీకు ఒక సంవత్సరంలోపు దర్శనం అవుతుంది అని నమ్మకం కూడా లేదు. ఆ స్థితిని చూసి ఇంత దిగజారి పోయాడా ఇతను అని బాధ కలుగుతుంది. పైగా మీరు ముందు రోజున మీ వెంట జనం ఎవరూ రాక శాంతి భద్రతల సమస్య తొక్క తోలు అని మీరు ప్రెస్ మీట్ లో చెప్పినారు. ఇక పిఠాపురంలో పవన్ కళ్యాణ్ పోటీ చేస్తున్నందుకు మీరు వ్యతిరేకంగా వస్తున్నారు గనుక. మీ గురించి ఇప్పటి ప్రజానీకానికి తెలియని కొన్ని నగ్న సత్యాలు తెలియపరచాలి. 1992 సంవత్సరంలో మీరు కాపు ఉద్యమాన్ని ప్రారంభించి, అప్పటి ప్రభుత్వం ద్వారా సంవత్సరానికి 2 కోట్లు, స్కాలర్ షిప్ లు, బి సి లో ఆ చేర్చడానికి పుట్టు స్వామి కమిషన్ సాధించి ఉన్నారు. 1994 సంవత్సరంలో మీరు పత్తిపాడులో ఘోరంగా ఓడిపోయారు. ఇంట్లో కూర్చున్నారు. అప్పటికి అధికారం లోకి వచ్చిన టిడిపి ప్రభుత్వంలో చంద్రబాబు నాయుడు పుట్టు స్వామి కమిషన్ ను, 2 కోట్లు జీవో ని. అర్.కృష్ణయ్య చేత హైకోర్టులో కేసు వేసి ఆ కార్యక్రమాన్ని నిలుపుదల చేసినాడు. కానీ మీరు 1999 సంవత్సరంలో అదే టిడిపి పార్టీలో చేరి కాకినాడ ఎంపీగా పోటీ చేసి గెలిచారు. 2004 సంవత్సరంలో ఆ పార్టీ (టిడిపి)ని వదిలి వేశారు. 2004 సంవత్సరంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి, పెంట మీద ఉన్న ప్రతి గుడ్డ ముక్కని తాను అధికారంలోకి రావడానికి ఉపయోగించుకున్నాడు. కానీ మిమ్మల్ని మాత్రం దరిచేరనివ్వలేదు. మీరు పిల్లి సుభాష్ చంద్రబోస్, ద్వారా మరికొందరి ద్వారా కాంగ్రెస్ పార్టీలో చేరడానికి విశ్వ ప్రయత్నం చేసినారు. వైఎస్ఆర్ మాత్రం అతను ఒక న్యూసెన్స్, మనకెందుకు అబ్బా అని ఆయన మిమ్మల్ని దరి చేరనివ్వలేదు. అప్పుడు మీరు పత్తిపాడు లో ఇండిపెండెంట్గా ఆటో గుర్తుపై పోటీ చేసినారు. మీకు 6000 ఓట్లు మాత్రమే వచ్చాయి. డిపాజిట్లు రాలేదు. వై ఎస్ ఆర్ కాపులను బీసీ లో చేరుస్తాను అని మేనిఫెస్టోలో పెట్టి. మన కాపులకు తప్ప అందరికీ రిజర్వేషన్లు కల్పించాడు.

2009 సంవత్సరంలో ప్రజారాజ్యం పార్టీ మంచివేవ్ లో ఉండగా, ప్రజారాజ్యం పార్టీలోనీ కొందరు పెద్దలు మీ వద్దకు వచ్చి 'ప్రజారాజ్యం ' పార్టీలోకి రమ్మని ఆహ్వానించగా, ముఖానికి రంగులు వేసుకునే వారి పార్టీలోకి నేను రానని తిరస్కరించారు. మిమ్మల్ని చెత్త అన్న వాడి దగ్గరికి వెళ్లి కాంగ్రెస్ టికెట్ పుచ్చుకొని పిఠాపురంలో ప్రజారాజ్యం అభ్యర్థిపై పోటీ చేశారు. తెలుగుదేశం పార్టీ అభ్యర్థి 2వ స్థానంలోను.మీరు వైయస్సార్ కలిపి పోటీ చేస్తే పిఠాపురంలో మూడో స్థానానికి వచ్చారు. అప్పుడు ఎవరు మీకు నిరసన తెలుపలేదు. కానీ ఇప్పుడు పరిస్థితులు అవి కావు పవన్ కళ్యాణ్ గారే డైరెక్ట్ గా పోటీలో ఉన్నారు. మిమ్మల్ని వారు (చెంచాలు) ఆహ్వానించగా, మీరు బిల్డప్ ఇద్దామనుకున్నా మీ వెనుక ఎవరూ లేరని నిఘా వర్గాల ద్వారా వారు తెలుసుకుని మిమ్మల్ని ఒకరు లేదా ఇద్దరు లేక ముగ్గురిని రమ్మని తెలుపగా మీరు వెళ్లారు. కనీసం ప్రతి నమస్కారం చేయలేని పిల్ల బచ్చా మీ మెడలో ముళ్ళ దండ ఒకటి పడవేశాడు. మూడు నిమిషాల్లో మిమ్మల్ని బయటకి పంపించి వేసినాడు అది మీ స్థాయి. మర్నాడు ప్రెస్ మీట్ పెట్టి మీ స్థాయిని మరిచి ప్రెస్మీట్లో ప్రగల్బాలు పలికారు. విలేకరుల పైన కూడా చిరాకు పడ్డారు. మీరు చిత్ర పరిశ్రమలో 1962 సంవత్సరం నుండి ఉన్నానని చెప్పారు, అప్పటికి మీ వయసు పది సంవత్సరాలు లోపు ఉంటుంది. అప్పుడు మీ తండ్రిగారు థియేటర్లు నిర్మిస్తున్నారు థియేటర్లకు చిత్ర పరిశ్రమకు ఉండే సంబంధం కేవలం సినిమాలు ప్రదర్శించడం మాత్రమే. మీరు రాజకీయ రంగంలో హీరో అంటున్నారు. మీరు , 'జీరో' అని నేను అంటున్నాను. ఎందుకంటే నేను పైన ఉదహరించిన నాయకులు స్థాయి ఏ విధంగా ఉంది. మీ స్థాయి పిల్ల బచ్చాగాడి దగ్గరికి వెళ్లి కండువా వేయించుకునే స్థాయి మీది. 1994 నుండి నేటి 2020 - 24 వరకు ఒక్క తెలుగుదేశం పార్టీ నుండి మాత్రమే ఎంపీగా గెలిచారు. మిగిలిన అన్ని ఎన్నికల్లోను డిపాజిట్లు రాక కొన్నిచోట్ల, ఆకరీస్థానంలోనూ ఓడిపోయారు. అందుకు మీరు రాజకీయ హీరో. ఇప్పుడు మీ నోటి నుండి కొన్ని వాక్యాలు విన్నాను. మీ ఉద్యమాలు వెనుక కాపులు 20 శాతం లోపు మాత్రమే ఉన్నారని అన్నారు. 80 శాతం ఎస్సీ బీసీలు మీ వెనుక ఉంటే, మీరు ఎందుకు ఓడిపోతున్నారు. ఇప్పుడు కాపులు చీ అంటుంటే ఎస్ సి, బి సి, వారి ప్రాపకం కోసం మీరు వారిని పొగుడుతున్నారు. ఇన్ని జిల్లాల నుండి ఇంత మంది కాపులు మీ ఉద్యమాలు వెనుక పని చేస్తే, మీరు కాపు కులాన్ని ఈ విధంగా అవమానించడం భావ్యం కాదు. కాపులకి రిజర్వేషన్ల కోసం ఉద్యమం చేస్తే కాపులు రాకుండా మీ వెనుక ఎస్సీ బీసీలు వచ్చారు అనడం! ఎందుచేతనంటే. మీ ఇంటి చుట్టుపక్కల కి ఏ వర్గం వారు రావడం లేదు. మీ ప్రెస్ మీట్ లో మీ అబ్బాయి ఒకపక్క, మా మిత్రుడు మీకు అత్యంత విశ్వాసపాత్రుడు అయిన గౌతు స్వామిని ఇన్నాళ్లకు మీ పక్కన కూర్చోపెట్టుకున్నందుకు చాలా సంతోషిస్తున్నాను. ఇప్పుడు మీ వెనుక ఉన్న పార్టీ ,కుట్రలు, కుతంత్రాలు, కుయుక్తులు. ద్వారా మిమ్మల్ని బలిపశువు చేసి. కాపు కులంలో చిచ్చు పెట్టడానికి తెరవెనుక ఎన్నో ప్రయత్నాలు చేస్తున్నారు.మీరు విజ్ఞతతో ఆలోచించి మంచి నిర్ణయాలు తీసుకుంటే బాగుంటుంది. ఈ వై. యస్. ఆర్. సి. పి. పార్టీ ద్వారా మీకు ఇప్పుడు గాని భవిష్యత్తులో గాని ఏ విధమైనటువంటి ఉపకారం జరగదు. ఎన్నికలు అయిపోయిన వెంటనే ముద్రగడ పద్మనాభం కూరలో కరివేపాకు లాగా అయిపోతారు. పవన్ కళ్యాణ్ విజయాన్ని ఎవరు ఆపలేరు. పై విషయాలు మీరు క్షుణ్ణంగా పరిశీలించి తగు నిర్ణయాలు తీసుకుంటారని ఆశిస్తున్నాం. అంటున్న సలాది వెంకటరమణరావు.

## 38 ఏళ్ల నాటి కల...
## నేడు సీతారాముల విగ్రహ స్థాపనతో నెరవేరిన వేళ

- పగడాల పేటలో హరీష్, అన్నపూర్ణ దంపతులచే సీతారామ లక్ష్మణ విగ్రహ ప్రతిష్టాపన
- మహా అన్నసంతర్పణ...

**కాకినాడ రూరల్, విశ్వంవాయిస్ న్యూస్:**
38సంవత్సరాల కిందటే శ్రీ సీతారామ ఆంజనేయ స్వామి ఆలయం నిర్మించినప్పటికీ విగ్రహ ప్రతిష్ట చేయలేదని, వైభవంగా విగ్రహ ప్రతిష్ట చేయడం జరిగిందని హరీష్ చారిటబుల్ ఆర్గనైజేషన్ చైర్మన్ తలాటం హరీష్, అన్నపూర్ణ దంపతులు పేర్కొన్నారు. బుధవారం మండల పరిధిలోని తూరంగి పగడాల పేటలో సీతా, రామ, లక్ష్మణ, ఆంజనేయ స్వామి దేవతామూర్తుల విగ్రహాలు ప్రతిష్టాపన అంగరంగ వైభవంగా జరిగింది. పెద్దలు, చిన్నలు అందరూ తెల్లవారుజామునే భక్తి శ్రద్ధలతో ఉపవాస దీక్షలతో ఆలయం వద్దకు విగ్రహాల ప్రతిష్ట కార్యక్రమానికి విచ్చేశారు. ఈ సందర్భంగా వేద పండితులు ఆధ్వర్యంలో సీతారామ లక్ష్మణ ఆంజనేయ స్వామి దేవతామూర్తుల ప్రతిబింబాలు, ప్రాణ ప్రతిష్ట, జీవ కళాన్యాస, నేత్రోన్మీలన, నిరీక్షణ, కుష్మాండ నారి కేళచ్ఛేదనములు, గోదర్శన, దర్పణ దర్శనములు, మహా బలి హరణ, పూర్ణాహుతి, దేవతామూర్తులకు పంచామృత అభిషేక అలంకరణ, అష్టోత్తర, అష్టావధాన సేవలతో విగ్రహాలు ప్రతిష్టించారు. ఈ సందర్భంగా హరీష్,



అన్నపూర్ణ దంపతులు మాట్లాడుతూ కాకినాడ రూరల్ తూరంగి పగడాల పేట లో శ్రీ సీతారామ లక్ష్మణ ఆంజనేయ స్వామి వారి ఆలయంలో విగ్రహ ప్రతిష్ట వైభవంగా నిర్వహించమన్నారు. సాన సతీష్ బాబు ఫౌండేషన్, హరీష్ చారిటబుల్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో విగ్రహ ప్రతిష్ఠలు చేపట్టడం జరిగిందన్నారు. నెల రోజుల్లోనే ఆలయాన్ని అభివృద్ధి చేయడంతో పాటు విగ్రహ ప్రతిష్ట చేయడం జరిగింది అన్నారు. అనంతరం భక్తులకు మహా అన్నసంతర్పణ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ రామాంజనేయ ఆలయ అభివృద్ధి సంఘం సభ్యులు గెదెల అబ్బులు, ప్రెసిడెంట్ వెంకటరమణ, చెక్కా సత్తిబాబు , దసరా దశరథరావు, చెక్క సత్తిబాబు, గేదెల శ్రీను, తిరుమణి కుమార్ స్వామి, నాగిడి శివ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల ప్రచారంలో ఊరికి ఉద్యోగాలు ఇమ్మన్న సర్పంచ్ ...!

- రాత్రి 10.30 గంటల వరకూ ప్రచారం
- జన నేతలకు అడుగడుక్కీ జన నీరాజనం
- వెను వెంటనే రాత్రి భోజన సదుపాయం
- యువతకు ఉద్యోగాలు ఇమ్మన్న సర్పంచ్
- సర్పంచ్ సౌజన్యంతో విజయవంతం



**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టి, విజయవంతంగా నిర్వహిస్తున్న ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాల లబ్ది ప్రచారం కార్యక్రమమైన గడప గడపకూ మన ప్రభుత్వం ప్రచారం కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరం మండలం వజ్రకూటం గ్రామంలో చాలా చక్కగా జరిగింది. పూర్వపు ఉభయ గోదావరి జిల్లాల ఎమ్మెల్సీ అనంత ఉదయ్ భాస్కర్ బాబు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కాకినాడ ఎంపీ అభ్యర్థి చలమలశెట్టి సునీల్, ప్రత్తిపాడు ఎమ్మెల్యే అభ్యర్థి వరుపుల సుబ్బారావు, శంఖవరం మండలం ప్రజా పరిషత్తు అధ్యక్షుడు పర్వత రాజబాబు, సర్పంచ్ సకురు గుర్రాజు, కాకినాడ జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు నరాల శ్రీనివాసరావు, జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి డాక్టర్ యడ్ల సత్యనారాయణ, అన్నవరం ఎంపీటీసీ సభ్యులు దడాల సతీష్ తదితర నాయక గణం ఈ గడప గడపకూ ప్రచారాన్ని నిర్వహించారు. గ్రామం ముఖద్వారం వద్ద నుంచి 200 మందికి పైగా ప్రజానీకం జనప్రదర్శనగా ప్రచార బృందం వెంకన్నబాబు గుడి దారి గుడా సర్పంచ్ సకురు గుర్రాజు ఇంటి వద్దకు చేరుకొని అల్పాహార విందు స్వీకరించింది. అనంతరం ఈ బృందం నేతలకు సర్పంచ్ గుర్రాజు సతీమణి వీరమల్లిక మంగళ హారతులు ఇచ్చి, విజయ తిలకం దిద్దారు. సర్పంచ్ గుర్రాజుకున్న సెంటిమెంట్ ప్రకారం ఈ ప్రచారం తూర్పు దిశగా మొదలైంది. తొలుత తూర్పు కాపు సామాజికవర్గం బీసీ కాలనీ, అరుందతీయ కాలనీ, మాల సామాజిక వర్గ కాలనీ, కాపు సామాజికవర్గ కాలనీల్లో ఇంటింటికీ వెళ్లి ప్రతీ కుటుంబానికి ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులుగా వారిని స్వీయ పరిచయం చేసుకుని ఈ ఎన్నికల్లో తమను ఇశీర్వదించి గెలిపించాలని కరుతూ ప్రభుత్వ పథకాల ప్రచార కరపత్రాలను పంచారు. సాయంత్రం 6 నుంచి 9.30 గంటల వరకూ కొనసాగిన ఈ పాదయాత్ర పొడవునా అడుగ డుగునా నేలపై చీరలను పరచి పూల రేకులు పరచి నాయకులకు ఘనస్వాగతం పలికారు. మహిళలు మంగళ హారతులు ఇచ్చి విజయ తిలకం దిద్దారు. సర్పంచ్ సకురు గుర్రాజు తన స్వీయ సౌజన్యంతో నిర్వహించిన ఈ కార్యక్రమం చివరిలో తన సంప్రదాయం ప్రకారం 9.30 గంటల నుంచి 10.30 గంటల వరకూ అతిథి నాయకగణం, గ్రామస్తులకు ఆత్మీయ విందును ఏర్పాటు చేసారు. అప్పటి వరకూ చివరి పౌరుడు కూడా భోంచేసే వరకూ ఆగి దగ్గరుండి చూసుకుని ఎమ్మెల్యే అభ్యర్థి వరుపుల సుబ్బారావు అక్కడ నుంచి నిష్క్రమించి తన స్వగ్రామం లింగంపర్తికి బయలు దేరారు.

**యువతకు ఉద్యోగాలు ఇమ్మన్న సర్పంచ్ ...**

ఈ కార్యక్రమం ఇంత చక్కగా జరిగి విజయవంతం కావడంతో ముగ్ధుడైన ఎంపీ అభ్యర్థి సునీల్ ... మీ గ్రామానికి ఎంపీ అభ్యర్థిగా నా తరఫున ఏ అభివృద్ధి పనులను చేయమంటారు సర్పంచ్ గారూ... అని ప్రశ్నించగా సర్పంచ్ గా గ్రామంలో అభివృద్ధి పరంగా బాగానే చేసానని బదులిస్తూ గ్రామ యువతకు ఉద్యోగావకాశాలు కల్పించాలని సర్పంచ్ కోరారు. గ్రామంలో సెల్ టవర్ నిర్మాణానికి తన సొంత స్థలాన్ని ప్రభుత్వానికి విరాళంగా ఇచ్చానని, రూ. 55,000 లతో గ్రామంలో నాలుగో ఫేజ్ ల విద్యుత్తు సౌకర్యం ఏర్పాటు చేసామని, మొత్తం అభివృద్ధిని వివరించి ఉద్యోగాలు కావాలని సర్పంచ్ అడిగారు. సర్పంచ్ తెలిసి అడిగారో ... తెలియక అడిగారో కానీ... ఎంపీ అభ్యర్థిగా సునీల్ తన ఎన్నికల మేనిఫెస్టోలోని మూడు ప్రధాన అంశాల్లో ఒకటిగా ప్రకటించిన ఉద్యోగాల కల్పననే సర్పంచ్ అడగడం విశేషం. దీంతో సునీల్ తన సుముఖతను వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ కర్రి వీరపుష్ప, మాజీ సర్పంచ్ పిల్లా నాగేశ్వరరావు, మాజీ మాజీ ఎంపీటీసీ మోర్త ప్రకాశరావు, వార్డు సభ్యులు పిల్లా ప్రకాశరావు, మోర్త అప్పారావు, సకురు సోమరాజు, సకురు ధర్మరాజు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, అభిమానులు, ఔత్సాహిక గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## రెచ్చిపోతున్న యువత విద్యార్థులు నడిరోడ్లపైనే గుంపు గుంపులుగా ఒకరిపై ఒకరు దాడి చేసుకునే పరిస్థితి



**కొత్తపేట మార్చి 20. విశ్వం వాయిస్ న్యూస్.**
పోలీస్ స్టేషన్ లో సిబ్బంది కొరత తో ఉన్న కొద్దిమంది స్టేషన్ కే పరిమితం కావడంతో పోలీసు అనే వ్యవస్థ ఒకటి ఉందని గ్రహించని కొత్తపేట యువత14 నుండి16 సంవత్సరాల వయస్సులోపు 8,10 వ తరగతి విద్యార్థులు నడిరోడ్లపైనే గుంపు గుంపులుగా ఒకరిపై ఒకరు దాడి చేసుకునే పరిస్థితి ముందు ముందు ఇలాంటి సంఘటనలు ఎలాంటి పరిస్థితులకు దారితీస్తాయో ప్రశ్నార్థకం అసలు ఏం జరుగుతుందో కూడా అర్థంకాక ప్రేక్షక పాత్రలో స్థానిక ప్రజలు రాయల్ ఇన్ ఫీల్డ్, కేటీమ్ బైక్ లతో త్రిబుల్ రైడింగ్,బైక్ రైడ్స్ ఈవిటిజింగ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేటలో యువత రెచ్చిపోతున్నారు.సాయంత్రం స్కూల్ కాలేజ్ విడిచిపెట్టే సమయంలో నంబర్ ప్లేట్ లేని బైక్ లతో త్రిబుల్ రైడింగ్ బైక్ లతో స్టంట్స్ చేయడం రకరకాల సౌండ్స్ చేస్తూ సామాన్య ప్రజలను తీవ్ర భయభ్రాంతులకు గురి చేస్తున్నారు ఈ విషయంపై ఎన్నోసార్లు పోలీస్ స్టేషన్ కి ఫిర్యాదు చేసిన స్టేషన్ లో వున్న అర కొర సిబ్బందిని కూడా ఈ కుర్ర కారు దొంగ పోలీస్ ఆట ఆడిస్తూ తప్పించుకుంటున్నారు ముఖ్యంగా కొత్తపేట మార్కెట్ రోడ్, కమ్మిరెడ్డిపాలెం సెంటర్, కౌశిక్ రోడ్ లో గర్ల్స్ హై స్కూల్, డిగ్రీ కాలేజీ స్ట్రీట్ లలో ఈ కుర్ర కారు ప్రభావం ఎక్కువగా ఉందని ఇప్పటికైనా ఈ సమస్యను జిల్లా ఎస్పీ పరిశీలించి సమస్యకు పరిష్కారం చేయాలనీ స్థానిక ప్రజలు కోరుతున్నారు.

## సాంప్రదాయంగా శ్యామలాంబ ఉత్సవాలకు రాటముహుర్తం ఘనంగా



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:**
రాజమహేంద్రవరం గ్రామ దేవత శ్రీశ్రీశ్రీ శ్యామలాంబ(సోమాలమ్మ) అమ్మవారి ఉగాది మహోత్సవాలకు బుధవారం ఉదయం రాట ముహూర్తం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఉభయ తెలుగు రాష్ట్రాల శెట్టిబలిజ సంక్షేమ సంఘం అధ్యక్షులు పిల్లి సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో ఆలయ పర్యవేక్షణాధికారి జివిస్ రమేష్ పర్యవేక్షణలో సాంప్రదాయబద్ధంగా రాట ముహూర్తం చేశారు. ముందుగా అమ్మవారికి ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పిల్లి సుబ్రహ్మణ్యం, ఇవో రమేష్‌లు మాట్లాడుతూ అమ్మవారి ఉగాది మహోత్సవాలను అత్యంత ఘనంగా నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఈనెల 24వ తేదీ సాయంత్రం 4 గంటలకు అమ్మవారిని సుగంధ పరిమళ ద్రవ్యాలతో, హరిద్ర కుంకుమ, గంధ సహిత పంచామృతాలతో అభ్యంగన స్నానము చేయించి, నృత్యాలు, మంగళ వాయిద్యాలతో భక్తుల కోలాహలం, నాట్యములతో ఊరేగింపుగా అమ్మవారు చిన్నతనంలో ఆడుకున్న ప్రాంతానికి తీసుకువెళ్ళడం జరుగుతుందన్నారు. అలాగే 25వ తేదీ ఉదయం 5 గంటలకు తిరిగి తీసుకురావడం జరుగుతుందని తెలిపారు.ప్రతి నిత్యం అమ్మవారికి ప్రత్యేక పూజలు, ఊయల సేవ నిర్వహిస్తామని తెలిపారు. 8న కొత్త అమావాస్య సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు, ప్రత్యేక దర్శన భాగ్యం కల్పిస్తామని, 9న మంగళవారం క్రోధి నామ సంవత్సరం, నూతన తెలుగు సంవత్సరం 'ఉగాది' మహా పర్వదినం సందర్భంగా ఉదయం 5 గంటల నుండి అమ్మవారికి ప్రత్యేక పుష్పాలంకరణ, దివ్య దర్శన భాగ్యం కల్పిస్తామని తెలిపారు. 13న మధ్యాహ్నం 3 గంటల నుండి అమ్మవారి రథోత్సవం(గ్రామోత్సవం) వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు, కోయ నృత్యం, గరగ నృత్యం, శక్తి వేషాలు, తీన్‌మార్, కోలాటం, పగటి వేషాలు, విద్యుత్ అలంకరణ, విశేష అలంకరణతో అతి వైభవంగా జరుగుతుందని తెలిపారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నామని వెల్లడిరచారు. ఉత్సవాలు అనంతరం భారీ ఎత్తున అన్న ప్రసాద సమర్పణ జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిల్లి శ్రీను, పిల్లి గంగాధర్, పిల్లి శ్యామ్, కడియాల వీరభద్రరావు, కట్టా వీరవెంకటరమణ, కట్టా శంకర్, పిల్లి చిన్నిశ్రీను, పిల్లి ఏడుకొండలు, కట్టా రామకృష్ణ, గుత్తుల పసయ్య, రాయుడు శ్రీను, వల్లు సుబ్రహ్మణ్యం, పిల్లి పర్లోకం, రాజా, గొర్లె రమణ, గుబ్బల రమణ, గణేష్, పెద్దఎత్తున భక్తులు పాల్గొన్నారు.

## 27న జగన్ బస్సుయాత్ర జయప్రదం చేయండి - మేడా

### - వైయస్ జగన్ రాజాలకు కృతజ్ఞతలు



**కోరుకొండ విశ్వం వాయిస్ న్యూస్:**
రానున్న సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా ఈనెల 27వ తేదీ నుండి ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి చేపట్టనున్న బస్సు యాత్ర జయప్రదం చేయాలని రాష్ట్ర విపత్తుల నిర్వహణ ప్రభుత్వ సలహాదారు మేడా గురుదత్త ప్రసాద్ అన్నారు. వైసీపీ పార్టీలోకి విచ్చేసిన అనతి కాలంలోనే రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ ప్రభుత్వ సలహాదారులుగా నియమించడం చాలా ఆనందదాయకమని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షులు రాజానగరం శాసనసభ్యులు జక్కంపూడి రాజాకు ఐక్యరాజ్యసమితి అవార్డు గ్రహీత మేడా గురుదత్త ప్రసాద్ పత్రిక ముఖంగా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. బుధవారం ఆయన కోరుకొండలో పాత్రికేయులతో మాట్లాడుతూ తనకు రాష్ట్ర పదవితో వైయస్ జగన్మోహన్ రెడ్డి, జక్కంపూడి రాజా పార్టీలో మరింత బాధ్యతను పెంచాలన్నారు. వారి నమ్మకాన్ని ఒమ్ము చేయకుండా వైసిపి నాయకులు కార్యకర్తలతో వచ్చే ఎన్నికల్లో పార్టీ విజయానికి అంకితభావంతో పనిచేస్తానన్నారు. జనసేన పార్టీలో క్షేత్రస్థాయిలో సరైన నాయకత్వం లేదని, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అభివృద్ధి సంక్షేమతో రాష్ట్రాన్ని పరుగులు పెట్టిస్తూ, పార్టీని క్షేత్రస్థాయిలో చక్కటి నాయకత్వాన్ని ఏర్పాటు చేసి బలోపేతం చేశారన్నారు.ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు మండపాక శ్రీనివాస్, జి మోహన్, పండు, మండపాక మురళి, పెద్దకాపు తదితరుల పాల్గొన్నారు.

సినీ వాయిస్ CINEMA

# మరోసారి విజయ్ సినిమాలో...



%విజయ్ తాజా చిత్రం 'ది గ్రేటెస్ట్ ఆఫ్ ఆల్ టైమ్' (గోట్) చిత్రంలో త్రిష హీరోయిన్‌గా నటిస్తున్నారు. ఈ చిత్రంలో విజరు తండ్రీకొడుకులుగా ద్విపాత్రాభినయం చేస్తున్నారు. యంగ్ విజయ్ కి జోడీగా మీనాక్షి చౌదరి నటిస్తున్నారు. తండ్రి పాత్రకు జోడీగా త్రిష చేస్తున్నారు. ప్రస్తుతం ఈ సినిమా షఉటింగ్ శరవేగంగా జరుగుతున్నది.



# క్రేజీ క్రేజీ ఈ మిల్కీ బ్యూటీ

టాలీవుడ్ స్టార్ హీరోయిన్ తమన్నా భాటియా గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. తెలుగు ప్రేక్షకులకు ఈ ముద్దుగుమ్మ ఎంతగానో పరిచయం. కోలీవుడ్ లోనూ నటిగా మంచి గుర్తింపు తెచ్చుకుంది. ఇక ప్రస్తుతం బాలీవుడ్ లో వరుస పెట్టి సినిమాలు చేస్తోంది. మరోవైపు సౌత్ లోనూ తనకు వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకుంటోంది. విభిన్న పాత్రలు పోషిస్తూ అలరిస్తోంది. సినిమాలు, సిరీస్ లతో తమన్నా భాటియా ఆడియెన్స్ ను ఫుల్ గా ఎంటర్ టైన్ చేస్తోంది. ఊహించని విధంగా ప్రాజెక్ట్స్ ను దక్కించుకుంటోంది. తనదైన మార్క్ లో సినిమాలు చేస్తూ అదరగొడుతోంది. మరోవైపు తమన్నా సోషల్ మీడియాలో సంచలనంగా మారుతోంది. లేటెస్ట్ అవుట్ ఫిట్లను పరిచయం చేస్తూ మిల్క్ బ్యూటీ చేస్తున్న ఫొటోషఉట్లు నెట్టింట వైరల్ గా మారుతున్నాయి. తాజాగా తమన్నా లుక్ కు అంతా ఫిదా అవుతున్నారు. తమన్నాకు ఇండస్ట్రీలో సీనియార్టి పెరుగుతున్నా.. ఇంకా యంగ్ బ్యూటీలానే దర్శనమిస్తోంది. క్రేజీగా ఫొటోషఉట్లు చేయడంతో పాటు రోటీన్ కు భిన్నంగా సినిమాలు చేస్తోంది. సినిమాల ఎంపికల విషయంలో తమన్నా మాత్రం సూపర్ స్మార్ట్ అనిపిస్తోంది. విభిన్నపాత్రల్లో అలరించేందుకు తన వంతు ప్రయత్నం చేస్తోంది. ఈ క్రమంలోనే సోషల్ మీడియాలో ఇలా స్టన్నింగ్ లుక్ తో ఆకట్టుకుంటోంది. ప్రస్తుతం తెలుగులో 'ఓదెల 2' చిత్రంలో నటిస్తోంది.



# వంగపండు డ్రస్ లో జాంపండు

%సోషల్ మీడియాల్లో స్పీడ్ గా ఉండే భామల్లో పూజా హెగ్డే పేరు టాప్ స్టాల్ లో చేరింది. జాన్వీ, సారా, అనన్య లాంటి స్టార్లతో పోటీపడుతూ పూజా వరుస ఫోటోషఉట్లతో విరుచుకుపడుతోంది. ఆరంభం సోషల్ మీడియాల్లో స్లోగా ఉన్న పూజా ఇటీవల స్పీడ్ మరింతగా పెంచింది. పూజాను లక్షలాదిగా అభిమానులు ఇన్ స్టా వేదికగా ఫాలో అవుతున్నది.

ఇటీవల ఫోటోషఉట్ల పరంగా పూజా హెగ్డే ప్రయోగాత్మకంగాను కనిపిస్తోంది. ఇప్పుడు పర్పుల్ కలర్ ఫ్రాక్ లో కనిపించిన పూజా కొత్త లుక్ ని అభిమానులు ప్రశంసిస్తున్నారు. పొడుగు కాళ్ల సుందరి అందం అంతా తన ఎంపికల్లోనే ఉంది అంటూ అభిమానులు కితాబిచ్చేస్తున్నారు. పూజా తాజాగా పర్పుల్ కలర్ డిజైనర్ డ్రెస్ లో కనిపించింది. బ్యాక్ స్టేజ్ టు సెంటర్ స్టేజ్! అంటూ ఈ ఫోటోలను షేర్ చేసింది పూజా. ఈ కొత్త లుక్ లో ఎంతో స్పెషల్ గా కనిపిస్తోంది. వంగపువ్వు రంగు డిజైనర్ ఫ్రాక్ లో పూజా అందం మతులు చెడగొడుతోంది.

క్రీడా వాయిస్

# ఢిల్లీ క్యాపిటల్స్ కెప్టెన్‌గా రిషబ్ పంత్




న్యూఢిల్లీ: ఢిల్లీ క్యాపిటల్స్ కెప్టెన్‌గా రిషబ్ పంత్ ఎంపికయ్యాడు. కారు యాక్సిడెంట్‌లో తీవ్ర గాయాలపాలై రెండేళ్లుగా క్రికెట్‌కు దూరంగా ఉన్న రిషబ్ పంత్ తిరిగి ఢిల్లీ క్యాపిటల్స్ పగ్గాలు చేపట్టాడు. ఈ విషయాన్ని ఫ్రాంచైజీ మంగళవారం వెల్లడించింది. 'రిషబ్‌ను మళ్లీ మా కెప్టెన్‌గా స్వాగతిస్తున్నాం. నూతన అభిరుచి, శక్తి, ఉత్సాహంతో అతను మరోసారి మా జట్టును నడిపించడాన్ని చూడటానికి ఎదురుచూస్తున్నాను' అని ఫ్రాంచైజీ చైర్మన్ పార్థ్ జిందాల్ తెలిపారు. ఫ్రాంచైజీ ఎక్స్ హ్యాండిల్ 'వెల్‌కమ్ బ్యాక్ కెప్టెన్ రిషబ్ పంత్' అంటూ పోస్ట్ చేసింది. అలాగే, ర్యాబిక్స్ క్యూబ్‌లతో పంత్ ముఖాన్ని తయారు చేసిన వీడియోను పోస్ట్ చేసింది. 2021లో తొలిసారిగా ఢిల్లీ పగ్గాలు చేపట్టిన పంత్.. 2022 డిసెంబర్‌లో రోడ్డు ప్రమాదంలో గాయపడటంతో గతేడాది సీజన్‌కు దూరమైన విషయం తెలిసిందే. గత సీజన్‌లో డేవిడ్ వార్నర్ ఢిల్లీ జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరించాడు.

# మియామీ టోర్నీకి అర్హత సాధించని సుమిత్




న్యూయార్క్: మియామీ టోర్నమెంట్ ప్రధాన టోర్నీకి అర్హత సాధించడంలో భారత స్టార్ టెన్నిస్ ఆటగాడు సుమిత్ నాగల్ విఫలమయ్యాడు. మంగళవారం అర్ధరాత్రి జరిగిన అర్హత టోర్నీ చివరి మ్యాచ్ సుమిత్ 6-3, 1-6, 5-7తో 19ఏళ్ల హాంకాంగ్‌కు చెందిన కోలెమన్ వాంగ్ చేతిలో పోరాడి ఓడాడు. తొలి సెట్‌ను చేజిక్కించుకున్న సుమిత్.. రెండో సెట్‌లో చిత్తుగా ఓడాడు. నిర్ణయాత్మక మూడో సెట్‌లో పోరాడినా 5-7తో ఓటమిపాలై నిరాశపరిచాడు. అంతకుముందు తొలిరౌండ్ మ్యాచ్‌లో సుమిత్ కెనడాకు చెందిన గాబ్రియేల్ డియల్లోపై వరుససెట్లలో నెగ్గి రెండోరౌండ్‌లోకి దూసుకొచ్చాడు. సోమవారం జరిగిన ఈ మ్యాచ్‌లో సుమిత్ 7-6(7-3), 6-2తో 6.8అడుగుల పొడగరి అయిన కెనడాకు చెందిన డియల్లోను చిత్తుచేశాడు. గత నెలలో చెన్నై ఓపెన్ గెలిచిన తర్వాత సుమిత్ ఏటిపి ర్యాంకింగ్స్‌లో టాప్-100లోకి ప్రవేశించిన సంగతి తెలిసిందే.

# సెపక్ తక్ర విజేతగా పంజాబ్ యూనివర్సిటీ పాటియాలా


కర్నూలు జిల్లా : ఆదోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో నిర్వహించిన ఆల్ ఇండియా అంతర్ విశ్వవిద్యాలయాల సెపక్ తక్ర పోటీల్లో విజేతగా పంజాబ్ యూనివర్సిటీ పాటియాలా నిలిచింది. అంతకుముందు నాలుగు రోజులుగా జరుగుతున్న పోటీలను ముఖ్య అతిథిగా రాయలసీమ విశ్వవిద్యాలయం డైరెక్టర్ ప్రొఫెసర్ ఎన్‌టికె నాయక్, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ అంకన్న క్రీడాకారులను పరిచయం చేసుకొని అభినందించారు. క్వాడ్రెంట్ ఈవెంట్‌లో రెండవ స్థానం యూనివర్సిటీ ఆఫ్ కాలికట్, మూడవ స్థానం అన్నా యూనివర్సిటీ చెన్నై, మణిపూర్ విశ్వ విద్యాలయాలు నిలిచాయి. కర్నూలు సెయిట్ జోసెఫ్ కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ శౌరిల్‌రెడ్డి, డాక్టర్ జ్యోతిర్మయి కళాశాల కరస్పాండెంట్ మురళిబాబు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ విట్టా సతీష్, వైస్ చైర్మన్ డాక్టర్ విజయ లక్ష్మి, కరస్పాండెంట్ దైవాదినం రెడ్డి, ప్రిన్సిపల్ మురళీమోహన్, మాజీ కరస్పాండెంట్ విశ్వనాథ రెడ్డి, రాయలసీమ విశ్వవిద్యాలయం ఫిజికల్ డైరెక్టర్లు శివకిషోర్, మత్తయ్య, కళ్యాణ్ కుమార్, చంద్రశేఖర్ పాల్గొన్నారు.




# ఆరంభ వేడుకలకుచెపాక్ స్టేడియం ముస్తాబు

**శుక్రవారం నుంచి ఐపిఎల్ సీజన్-17 టోర్నమెంట్**

చెన్నై: గత ఏడాది మాదిరిగానే ఈ ఏడాది ఇండియన్ ప్రిమియర్ లీగ్(ఐపిఎల్) ఆరంభ వేడుకలను అట్టహాసంగా నిర్వహించేందుకు బిసిసిఐ ఏర్పాట్లు పూర్తి చేసింది. చెన్నైలోని ఎంఎ చిదంబరం స్టేడియం (చెపాక్)ను మిరుమిట్లు గొలిపే దీపకాంతులతో సర్వాంగ సుందరంగా ముస్తాబు చేశారు. ఈ వేడుకల్లో బాలీవుడ్ స్టార్స్ అక్షయ్ కుమార్, టైగర్ ష్రాఫ్‌తోపాటు ప్రముఖ సంగీత దర్శఖుడు ఏఆర్ రెహమాన్, సింగర్ సోనూ నిగమ్ ఆటపాటలతో సందడి చేయనున్నారు. 22న (శుక్రవారం) సాయంత్రం 6:30 గంటలకు ప్రారంభోత్సవ వేడుకలు మొదలవుతాయి. డిఫెండింగ్ ఛాంపియన్ చెన్నై సూపర్ కింగ్స్‌రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్ల మధ్య జరగనున్న తొలి మ్యాచ్‌కు ముందు ఈ వేడుకలు జరగనున్నాయి. ఆరంభ వేడుకలు ముగిసిన అనంతరం 7:30 గంటలకు మ్యాచ్ టాస్ వేస్తారు. రాత్రి 8 గంటలకు మ్యాచ్ మొదలవుతుంది.బెంగళూర్చుచెన్నై మ్యాచ్‌పైనే అందరి దృష్టి మార్చి 22న బెంగళూరు-చెన్నై జట్ల మధ్య జరిగే తొలి మ్యాచ్‌తో ఈ ఏడాది సీజన్ ప్రారంభం కానుండగా.. శనివారం(23న) పంజాబ్ కింగ్స్‌ఢిల్లీ క్యాపిటల్స్ జట్ల మధ్య మొహాలీ స్టేడియంలో, కోల్‌కత్తా నైట్‌రైడర్స్-సన్‌రైజర్స్ జట్ల మధ్య కోల్‌కతా వేదికగా మ్యాచ్‌లు జరగనున్నాయి. ఇక ఆదివారం(24న) రాజస్తాన్ రాయల్స్‌లక్నో జెయింట్స్, గుజరాత్ టైటాన్స్-ముంబయి ఇండియన్స్ జట్ల మధ్య మరో మ్యాచ్ జరగనుంది.




శుక్ర, శని, ఆదివారం కలిపి కేవలం మూడు రోజుల్లో ఐపిఎల్‌లో ఆడే 10జట్లు తమ తొలి లీగ్ మ్యాచ్‌లను ఆడనున్నాయి. లోక్‌సభ ఎన్నికలు ఈ కాలంలోనే జరగనుండడంతో బిసిసిఐ కేవలం 21 మ్యాచ్‌ల షెడ్యూల్‌ను మాత్రమే ఇప్పటివరకు విడుదల చేసింది. ఈసారి కూడా ఎన్నికలు ఏడు దశల్లో జరగనుండడంతో ఎన్నికలు పూర్తియిన రాష్ట్రాల్లో మిగిలిన మ్యాచ్‌లను నిర్వహించేందుకు బిసిసిఐ కసరత్తు చేస్తోంది.

**సన్‌రైజర్స్ రాత మారేనా..!**

**స్టార్ ఆటగాళ్లతో సీజన్-17కు సిద్ధం**

గత రెండు సీజన్‌లలో సన్‌రైజర్స్ హైదరాబాద్ పేలవ ప్రదర్శనతో పాయింట్ల పట్టికలో అట్టడుగున నిలిచింది. ఈసారి ఎలాగైనా మంచి ప్రదర్శన చేయాలనే లక్ష్యంతో జట్టులో భారీ మార్పులు చేసింది. ఈ క్రమంలోనే ఆస్ట్రేలియాను వన్డే ప్రపంచకప్, డబ్ల్యూటీసీ ఛాంపియన్‌గా నిలిపిన పాట్ కమిన్స్‌ను వేలంలో రూ.20.50 కోట్ల భారీ ధరకు దక్కించుకుంది. అంతేకాదు మార్‌క్రమ్ స్థానంలో కమిన్స్‌ను కెప్టెన్‌గా నియమించింది. సౌతాఫ్రికా టి20లీగ్‌లో సన్‌రైజర్స్‌కు వరుసగా రెండు టైటిళ్లు అందించిన మార్‌క్రమ్‌ను ఐపిఎల్‌లో కెప్టెన్సీ బాధ్యతల నుంచి తప్పించింది. ఇక జట్టు కూర్పు పరంగా ట్రావిస్ హెడ్ బ ా ్య క ్ ఎ ్ గ ా ఉవయెాగించుకున్నా %ా % మార్‌క్రమ్, హెన్రిచ్ క్లాసెన్, వానిందు హసరంగలను తుది జట్టులోకి తీసుకోవాల్సి ఉంటుంది. హసరంగ అవసరం లేదని భావిస్తే కొన్ని మ్యాచ్‌ల్లో అతనికి బదులుగా ఫజల్‌హాక్ ఫారూకీ లేదా మార్కో జాన్సెన్‌ను ఆడించే ఛాన్స్ ఉంది. ఏది ఏమైనా విదేశీ ఆటగాళ్లను ఆడించడంలో సన్‌రైజర్స్‌కు ఇబ్బందులు తప్పక పోవచ్చు. ఈ సీజన్‌లో ఆరెంజ్ ఆర్మీ తొలి మ్యాచ్‌లో కోల్‌కతా నైట్ రైడర్స్‌ను ఢకొట్టనుంది. మార్చి 23న ఈడెన్ గార్డెన్స్‌లో ఈ మ్యాచ్ జరగనుంది.

జట్టు: కమిన్స్(కెప్టెన్), అబ్దుల్ సమద్, అభిషేక్ శర్మ, మార్‌క్రమ్, జాన్సెన్, త్రిపాఠి, సుందర్, ఫిలిప్స్, సన్వీర్ సింగ్, క్లాసెన్, భువనేశ్వర్, మయాంక్, నటరాజన్, అన్మోల్‌ప్రీత్ సింగ్, మయాంక్ మార్కండే, ఉపేంద్ర, ఉపేంద్ర సింగ్ యాదవ్, ఉమ్రాన్ మాలిక్, నితీష్ కుమార్ రెడ్డి, ఫరూకీ, షాబాజ్ అహ్మద్, హెడ్, హసరంగా, ఉనాద్కట్, ఆకాష్ సింగ్, సుబ్రమణ్యన్.

విశ్వం వాయిస్ తెలుగు దినపత్రికలో వెలువడుతున్న ప్రత్యేక శీర్షికలు...
భక్తి వాయిస్
బిజినెస్ వాయిస్
సినీ వాయిస్ CINEMA
క్రైం వాయిస్
హెల్త్ వాయిస్
కిసాన్ వాయిస్
విద్యా వాయిస్
సక్సెస్ వాయిస్
వనిత వాయిస్
కిడ్స్ వాయిస్
తీర్పు వాయిస్

VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by KHANDAVELLI SUNIL KUMAR, H.No:3-168, Pedda Brahmamgariveedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph:092460 33999, 9238823333, 8099966647, Printed at Kumar Publication, H.No.9-125, Indiramma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: KHANDAVELLI SUNIL KUMAR. RNI No: APTEL 2017/73603, viswamvoice@gmail.com